Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 52 Issue No : 52 | ఆదివారం Sunday | జనవరి 25, 2026 25 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



# అనితమ్మా.. ఏమిటమ్మా ఇది

- మీరేమో జయశాంతిని విజయ శాంతితో పోల్చితిరి..
- పసుపు కుంకుమ ఇచ్చి పొగిడితిరి
- చంటి బిడ్డతో ట్రాఫిక్ లో అంటే అందరూ చప్పట్లు కొట్టారు
- శభాష్ జయశాంతి అన్నారు
- ఇప్పుడేమో మీకు అశాంతి ని కలిగించే ఈ జయశాంతి
- డీఎస్సీలో తప్పుడు సర్టిఫికెట్ తో ఉద్యోగం పొందారని అంటున్నారు
- ఈడబ్ల్యూఎస్ తప్పుడు సర్టిఫికెట్ తో ఉద్యోగం పొందినట్లు
- విద్యాశాఖ అధికారుల నిర్ధారణ నిజమేనా.?
- ప్రభుత్వాన్ని మోసం చేసిందంటున్నారు
- చర్యలు తీసుకోవాలని డీఈవో కాకినాడ ఎస్పీకి ఫిర్యాదు చేసింది వాస్తవమేనా?
- ఏది నిజం..ఏది అబద్ధం..
- నిజమైతే చర్యలేమిటీ..అబద్ధమైతే అన్నిటికీ అడ్డుపడతాయా..
- అనితమ్మా...ఓ అనితమ్మా విచారణ చేయమ్మా

2 లో..

( రామమోహన్ రెడ్డి )

కొన్ని సంఘటనలు కొన్ని రకాల గుర్తింపు ను తెస్తే కొన్ని సంఘటనలు అనుకోని మచ్చ తెచ్చిపెడతాయి.ఇందులో ఏమాత్రం సందేహం వ్యక్తం చేయాల్సిన అవసరం లేదు. అయితే సామాజిక మాధ్యమాలు, సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ప్రస్తుత ప్రపంచంలో ఏది నిజం ఏది అబద్ధం అనేది నిర్ధారించుకునే లోపే జరగాల్సిన నష్టం కావచ్చు మేలు కావచ్చు అది జరిగిపోతుంది.ఈ సామాజిక మాధ్యమాలు ,పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం కొందరికి కొన్ని విషయాల్లో ఎంతో అండగా ఉంటున్నాయి...మరికొందరికి మంటగా తయారు అవుతున్నాయి.ముఖ్యంగా దున్న ఈనింది అంటే గాటికి కట్టేయ్ అన్న ఆలోచన చాలా త్వరగా ప్రచారంలో కి వస్తుంది. అది ఎంతవరకు నిజమో కాదో అని నిజ నిర్ధారణ చేసే ఓపిక లేక వాట్సప్ గ్రూప్ లలో విస్తృతంగా ప్రచారం చేయడం పరిపాటిగా మారిపోతుంది. అలాంటిదే నేడు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు ఎదురైన చేదు అనుభవం అని చెప్పాలా లేక ఆమె చేసింది మంచి నా అన్నది చూడాలి.





## చైనా వారిని తినేస్తుంది

### కెనడాపై ట్రంప్ ఆగ్రహం



వాషింగ్టన్ : గ్రీన్‌ల్యాండ్‌పై తాను ప్రతిపాదించిన 'గోల్డెన్ డోమ్' క్షిపణి రక్షణ ప్రాజెక్టును తిరస్కరించినందుకు కెనడాపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా మద్దతుగల భద్రత కంటే.. చైనాతో సన్నిహిత సంబంధాలను పెట్టుకుంటున్నందుకు కెనడాపై ట్రంప్ బెదిరింపులకు దిగారు.

'బీజింగ్ సంవత్సరం లోపు వారిని తినేస్తుంది' అని హెచ్చరించారు. కాగా, గోల్డెన డోమ్ కెనడాను రక్షిస్తుంది. అయినప్పటికీ గ్రీన్‌ల్యాండ్‌పై గోల్డెన్ డోమ్ నిర్మించడాన్ని కెనడా వ్యతిరేకిస్తుంది.

2 పేజీలో..

## స్పందనకు వందనం...

- సమస్యను పరిష్కరించిన అన్నవరం దేవస్థానం


ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
అన్నవరం ప్రసాదామా..
ఎలుకలు తినే
పదార్థమా!..

ప్రజాభూమి ప్రతినిధి, కాకినాడ : బైపాస్ నమూనా ఆలయం వద్ద ప్రసాదం కౌంటర్ లో ప్రసాదం పై ఎలుకలు సంచరిస్తున్నాయని వచ్చిన వార్తలపై స్పందించి తక్షణమే చర్యలు చేపట్టిన ఆలయా అధికారులు.. ఆలయ ఈఓ ఆదేశాల మేరకు, దేవస్థానకు సంబంధించిన అన్ని శాఖల వారు, బైపాస్ ప్రసాదం కౌంటర్ వద్దకు వెళ్లి పరిశీలించి, ఎటువంటి ఎలుకలు, జీవరాసులు సంచరించకుండా, రాకుండా నివారణ చేసి, కౌంటర్ మొత్తం శు భ్రపరిచి, నూతన ప్రసాదం స్టీల్ కౌంటర్ను ఏర్పాటు చేయడం జరిగింది..మళ్లీ ఇటువంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా చూసుకుంటామని, ఆలయ అధికారులు తెలిపారు.. ఈ విషయంలో ఇద్దరు వ్యక్తుల పై చర్యలు తీసుకున్నట్లు ఎంతో ప్రాముఖ్యత ప్రీతికరమైన స్వామివారి ప్రసాదం పై ఎటువంటి తప్పులు, పొరపాట్లు జరిగిన, వెంటనే ఆలయ అధికారి వారికి ఫిర్యాదు చేయచ్చని తెలిపారు.

## ఆ వ్యక్తి మళ్లీ వస్తే నాశనమే

### ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేసి ప్రజల ఆస్తుల్ని కాపాడాం

- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి అభివృద్ధి ఆగదు
- స్వచ్ఛాంధ్రలో భాగంగా రూ. 573 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- వచ్చే ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలు
- చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి,నగరి: నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో గత ఐదేళ్లు చూశామని, మంచి-చెడుకి వ్యత్యాసం ఏంటో ప్రజలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చెడ్డ వ్యక్తులను ప్రోత్సహిస్తే సమాజానికి హాని జరుగుతుందని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం ఉద్దేశించిన స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పలువురు పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ సన్మానించారు.

2 పేజీలో..

## బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది

- కందుల దుర్గేశ్
- బాలికల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్న కందుల దుర్గేశ్
- వారు ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాలని వ్యాఖ్య
- వారి భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరిక



సూర్య ప్రతినిధి, అమరావతి : సమాజంలో బాలికల భద్రత, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవం' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆడపిల్లలను కేవలం కాపాడుకోవడమే కాదు, వారిని ఉన్నత విద్యావంతులుగా, ఆత్మవిశ్వాసంతో ఎదిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువులు, సమాజం అందరిపైనా ఉందన్నారు.

- మిగతా 2లో..



## ఇండోనేషియాలో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతి

### 80 మందికిపైగా గల్లంతు

జకార్తా : ఇండోనేషియాలోని పశ్చిమ జావా ప్రావిన్స్‌లో కురిసిన భారీ వర్షానికి కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతి చెందారు. 82 మంది గల్లం తయ్యారు. ఈ విషయాన్ని ఇండోనేషియా విపత్తు సంస్థ శనివారం వెల్లడించింది. జావా ప్రావిన్స్‌లో పశ్చిమ బాండుంగ్ ప్రాంతంలోని ఒక గ్రామంలో కొండచరియలు విరిగిపడి నట్లు స్థానిక అధికారి తెలిపారు.

2 పేజీలో..

## మాకెవ్వరూ దేశభక్తి గురించి ఉపన్యాసాలివ్వాల్సిన అవసరం లేదు

### తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్



చెన్నై : రాష్ట్ర ప్రభుత్వానికి గవర్నర్ ఆర్.ఎన్ రవి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకెవ్వరూ దేశభక్తి గురించి ఉపన్యాసాలివ్వాల్సిన అవసరం లేదని గవర్నర్‌ని ఉద్దేశించి స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'తమిళనాడు ఇతర రాష్ట్రాల కంటే బాగా అభివృద్ధి చెందింది. దీనికి కారణం మేము చేపట్టిన పథకాలే. ఈ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు ఒక విజయం సాధించిన తర్వాత, అంతకంటే గొప్పది మరొకటి వస్తుంది. విజయం తర్వాత విజయాన్ని సృష్టించడం ద్రవిడ నమూనా ప్రభుత్వ ముఖ్య లక్షణం' అని అన్నారు. కాగా, ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. అతను పదే పదే అదే కారణం చెప్పి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. నేను దేశం పట్ల జాతీయ గీతం పట్ల ఎంతో గౌరవం ఉన్న వ్యక్తిని.

2 లో

ప్రజాభూమి
ఆదివారం, జనవరి 25, 2026


## సంపాదకీయం

# తల్లిదండ్రులూ... తస్మాత్ జాగ్రత్త !

భారతీయ విద్యావిధానం మనిషి మేధావిని భాషించేలా..ప్రపంచాన్ని శాసించేలా ఉండేది. అన్నిరంగాల్లో విద్యార్థులను ఆరి తేరేలా చేసే మన విద్యావిధానం పాతపడి పోయింది. ఎందుకంటే దానిని పాతరేశారు. బ్రిటిషర్ల హయాంలో మెకాలే విద్యావిధానం తో మన విద్యావ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అందుకే సమాజం లో నైపుణ్యత, నాణ్యత లేని విద్యను గడిస్తున్న విద్యార్థులు కోకొల్లలుగా పుట్టుకు వస్తున్నారు. వారికి నైపుణ్యాలు లేక ఎక్కడా రాణించడం లేదు. ఒళ్లు వంచి పనిచేసేం దుకు ముందుకు రావడం లేదు. దీంతో మనదేశంలో కోటళల్లో నిరుద్యోగులు పెరిగి పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో అవకాశాలు దండిగా ఉన్నా.. బిటెక్, ఎంటెక్‌లు చదివిన వారంతా ఇలాంటి పనులకు రాలేకపోతున్నారు. చదువు వేరు వృత్తి వేరు అన్న విధంగా ఆలోచించే ధోరణి కానరావడం లేదు. భారతీయుల మేధస్సు అమోఘం, అద్భుత మని ప్రపంచం ఎప్పడో గుర్తించింది. ఇప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నది కూడా మనవారే. ముఖ్యంగా ఇంగ్లీష్, మ్యాథ్, సైన్స్ తదితర రంగాల్లో అద్భుత ప్రదర్శనను కనబరుస్తున్నాం. అయితే ఈ దిశగా మానవనరులను అభివృద్ధి చేసుకునేలా విద్యావిధానం రావడం లేదు. సమాజంలో విలువలు పడిపోవడానికి, యువతలో నైపుణ్యాలు లేకపోవడం కూడా విద్యావిధాన లోపంగానే గుర్తించాలి. అత్యాధునిక ఫోన్లు, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రభావంతో విద్యార్థుల్లో నైపుణ్యత కొరవడింది. ప్రతిదానికి గూగుల్‌లో వెతికేస్తున్నారు. అలాగే గంటలతరబడి సెల్ ఫోన్లకు అతుక్కుపోతున్నారు. అలవాట్లో భాగంగా యువత పోర్న్ వీడియోలు తిలకి స్తున్నారు. జూదాలకు బానిసలు అవుతున్నారు. అర్థాంతరంగా తనువులు చాలిస్తున్నారు. నిజానికి ఇదో సామాజిక రుగ్మత. దీనిని మార్చాలంటే అక్షరాభ్యాసం నుంచే క్రమశిక్షణ అలవర్చాలి. విద్యారంగాన్ని బలోపేతం చేయాలి. విలువలతో కూడిన విద్యను నేర్పాలి. లేకుంటే మరింతగా సమాజం దెబ్బతినగలదు. ఎందుకంటే ప్రస్తుతం పిల్లలంతా సెల్ ఫోన్లకు అలవాటు పడ్డారు. చిన్న పిల్లవాడిని బుజ్జగించడానికి, అన్నం పెట్టడానికి కూడా సెల్ ఫోన్ వాడేస్తున్నాం. దీంతో పిల్లల్లో మానసిక పరిపక్వత లోపించి, తరగతి గదిలో పరధ్యానంగా వుండిపోతు న్నారు. ఆటస్థలంలోనూ నిశ్శబ్దంగా వుంటు న్నారు. చురుకుగా, రాటులేదలే కపోతు న్నారు. పాఠాలు ఇప్పడు చాలా చోట్ల స్క్రీన్ల మీద చెబుతు న్నారు. పిల్లలు వీటిని చూస్తూ టీచర్ల వైపు చూడ్డమే మానేశారు. వారితో సంభాషించడం లేదు. పరస్పర అవగాహన లోపిస్తోంది. దీంతో పిల్లలు టీచర్లు ఒకరికి ఒకరు దూరమైపోతున్నారు. తీరిక సమయాల్లో పిల్లలు వాళ్లలో వాళ్లు కూడా మాట్లాడు కోవడం మానేస్తున్నారు. ఇప్పటి పిల్లలది ఏదో ఒక కొత్త లోకమనిపిస్తోంది. మన కుర్రకారు యవ్వనమంతా అశాంతి, చిరాకు, ఆందోళన, ఒంటరి తనాలతో నిండిపోతోంది. తరగతి గది, బడి వాతా వరణమంతా యాంత్రికంగా మారింది. పుస్తకాలూ చదవకుండా, గ్రంధపఠనం లేకుండా, పరిసరాల పై అవగాహన లకుం డా, చుట్టూ ఏం జరుగుతుందో తెలియ కుండా చదివేసి పట్టాలు పుచ్చుకుం టున్నారు. మన తినే అన్నం ఏ ధాన్యం ద్వారా వస్తుందో కూడా తెలియడం లేదు. పాలు ఎలా వస్తాయో తెలియడం లేదు. సెల్‌ఫోన్ పిచ్చిలో పడి మనిషికి మనిషికీ మధ్య అనుబంధాన్ని కోల్పోతున్నారు. నిజానికీ దేశంలోని పిల్లలందరికీ విజ్ఞానం దక్కాలి. వాళ్ల సామర్థ్యాలన్నీ వెలికి రావాలి. వారి మేధస్సుకు పదును పెట్టాలి. ఇవన్నీ కూడా పాఠశాలలో బోధనా తీరుతో..అదికూడా మన ప్రాచీన పద్ధతుల ద్వారానే సాధ్యం అవుతుంది. దీనికి ప్రభుత్వాలదే ప్రధాన బాధ్యత. పాలకుల ఓటు బ్యాంక్ రాజకీయాలకు విద్యావ్యవస్థ బలయి పోతోంది. చిన్ననాటి నుంచే కులాల కుంపట్లను రాజేస్తున్నాం. ఇక కులరహిత సమాజం ఎక్కడ పోతుందన్న ఆలోచన చేయడం లేదు. మనం మన పిల్లలకు కావలసిందంతా ఇస్తున్నామనుకుంటున్నాం. విస్తృత ప్రపంచాన్ని వారి ముందు తెరిచి పెడుతున్నామనుకుంటున్నాం.కానీ అది ఎలాంటి విపరిణామాలకు దారితీస్తున్నదో గ్రహిచడం లేదు. నగరాల్లో ఉన్న సెంట్రల్ సిలబస్, కేంబ్రిడ్జ్ వంటి స్కూళ్లతో పోల్చుకుంటే ఇప్పటికీ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే కొంత జనరలం నాలెడ్జ్ అబ్బుతోంది. సెల్‌ఫోన్ కారణంగా మన పిల్లలు మానసిక రుగ్మతకు లోనవుతున్నారు. దీనికితోడు పిజ్జాలు, బర్గర్లు, చిప్స్, కూల్ డ్రింక్స్ లాంటి చెత్త తిండి వల్ల ఊబకాయం పెరిగి అనేక రకాల రోగాలు చేరుతున్నాయి. టీనేజర్లలో ఆత్మహత్యా ప్రయత్నాలు పెరిగాయి. ఒక అధ్యయనం ప్రకారం ప్రతి ముగ్గురు బిడ్డల్లో ఒకరికి కంటి సమస్య తలెత్తు తోంది. ఒకరకంగా ఇదంతా మనం తెచ్చిపెట్టుకున్న సమస్య. ఎక్కువ కాలం ఫోన్లపై గడపడం, బ్లూ లైట్లు, నిద్ర లేమి, ఆటల కొరత ఇవన్నీ మనం కోరి తెచ్చుకొన్న ఉపద్రవాలు. కంటి జబ్బులతో ఇది ఆగడం లేదు. ఈ ఫోన్ల పుణ్యమా అని మన పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారు. హింసాత్మకంగా మారుతు న్నారు. పోర్న్ వీడియోలకు బానిసలవుతు న్నారు. వారి ప్రవర్తనలో తీవ్రమైన మార్పులొస్తున్నాయి. బస్సుల్లో, రైళ్లలో ప్రయాణించే మన చంటిపిల్లలు కూడా ఫోన్లకు అతుక్కుపోతున్నారు. కిటికీ లోంచి బయటికి చూడ్డం లేదు. అక్కడ వారికే కొత్త లోకమూ కనపడ్డం లేదు. విచిత్రంగా పసిబిడ్డలకు కూడా ప్రపంచం మూసుకుపోతోంది. ఇంతకంటే విషాదం మరోటి ఉండదు. కోవిడ్ రోజుల్లో మనం చెప్పిన ఆన్‌లైన్ పాఠాలు కూడా వారిని మరింతగా ఫోన్లకు బానిసల్ని చేశాయి. మనకు తెలియకుండానే మన పిల్లలు మానసికంగా బలహీనులై పోయారు. టెక్నాలజీ ఏదో గొప్పదనీ, దీన్ని చిన్నప్పటి నుంచే పిల్లలకందించాలనీ మనమనుకుంటే అది పిల్లల్ని బడికి, కుటుంబానికి, చివరకు స్వతంత్ర ఆలోచనలకు కూడా దూరం చేసింది. ఇప్పడు కోవిడ్ లేదు. అయినా సెల్ ఫోన్ల జాడ్యం మాత్రం కొనసాగుతోంది. దీనికి దూరం చేయడం కోసం పిల్లల్లో మానసిక పరివర్తనకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. సమతు ఆహారం ఇవ్వాలి. వ్యాయామం, నడకను ప్రోత్సహించాలి. ఇలా మనమంతా మన ప్రాచీన అలవాట్లను ముందుకు తెచ్చుకుంటే తప్ప మనుగడ సాగించడం కష్టం. తల్లిదండ్రులు ఈ బిజీ లైఫ్‌లో పిల్లల మనుగడ గురించి ఆలోచించడం లేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పాఠశాలల్లో వ్యాపారధోరణి పెరిగింది. అందుకే మనమే మారాలి. పిల్లల కోసం సమయం కేటాయించాలి. ఇంటినుంచే మార్పు రావాలి.

# ఆ వ్యక్తి మళ్లీ వస్తే నాశనమే

**కృష్ణా**
అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ" నగరిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఏడాది క్రితం ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ప్రారంభించాం. స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు...ఇది మన జీవన విధానం కావాలి. అందుకే ప్రతి నెలా 3వ శనివారం నాతో సహా నేతలు, అధికార యంత్రాంగం హాజరవుతున్నాము. సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రిగా జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాను. స్వచ్ఛాంధ్రలో కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మొత్తం రూ.573 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నాం. స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0లో భాగంగా సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కింద 101 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్ ప్రాజెక్టులను రూ.510 కోట్లతో చేపడుతున్నాం. రూ.2.21 కోట్ల విలువైన 9,048 హోం కంపోస్టింగ్ బిన్స్ హౌస్ హోల్డ్ వేస్ట్ ప్రాసెసింగ్ కోసం మెప్మా ఆర్పీలకు సమకూర్చడం జరిగింది. గ్రామాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ 2.0 కింద రూ.6.7 కోట్లతో 200 వ-ఆటోలు, 12,000 ట్రైసైకిళ్లు, 5,000 పుష్?కార్ట్స్ సిద్ధం చేశాం. గతేడాది నుంచి స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద విస్తృతంగా పరిశుభ్రతా డ్రైవ్?లు చేపట్టాం. లెగసీ వేస్ట్ తొలగింపులో రికార్డులు సృష్టించాం. పట్టణాల్లో ఇప్పటి వరకు 105 లక్షల మెట్రిక్ టన్నుల పాత చెత్త తొలగించాం. గ్రామీణ ప్రాంతాల్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నాం. మార్చి 2026 నాటికి లెగసీ వేస్ట్ తొలగింపులో 100 శాతం లక్ష్యం చేరుకుంటాం. పట్టణాలో 97.26 శాతం ఇళ్ల నుంచి డోర్ టు డోర్ వేస్ట్ కలెక్షన్ చేస్తుండగా, అన్ని పంచాయతీల్లో వ్యర్థాల సేకరణ జరుగుతోంది. 62 శాతం ఇళ్లకు వెళ్లి చెత్తను సేకరిస్తున్నారు. ఈ మార్చి నాటికి పంచాయతీలు, పట్టణాల్లో 100 ఇళ్ల నుంచి డోర్ టు డోర్ కలెక్షన్ ఉంటుంది. వచ్చే నెలలో కర్నూలు, రాజమండ్రి, కడప, నెల్లూరులో 4 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను పీపీపీ మోడల్?లో చేపడుతున్నాం. రెండేళ్లలో ఇవి ఉత్పత్తి మొదలు పెడతాయి. విజయవాడ, తిరుపతికి కూడా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి కార్యరూపం దాల్చితే ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్య ఉండదు. కాలుష్యం కూడా తగ్గుతుంది. సంపద తయారీ కేంద్రాలను 10,790 వరకు ఏర్పాటు చేశాం. స్వయం సహాయ సంఘాల భాగస్వామ్యంతో కంపోస్ట్ తయారవుతోంది. దాన్ని రైతులకు సరఫరా చేస్తాం. స్వచ్ఛ రథాలతో మీ ఇళ్లలోని డ్రై వేస్ట్, ప్లాస్టిక్, కాగితాలు వంటివి తీసుకుని నిత్యావసరాలు ఇస్తున్నాం. ఇప్పటివరకు 30 స్వచ్ఛరథాలు ఉన్నాయి. మరో 70 మార్చి నాటికి ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ**
ప్రజలందరి సహకారంతో ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తయారుచేయాలని సంకల్పించాం. 2018లోనే ఓడీఎఫ్ రాష్ట్రంగా ఏపీని నిలిపాం. ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్? రాష్ట్రంగా ఈ మార్చికి తీర్చిదిద్దుతాం. రాష్ట్ర సచివాలయంతో సహా 17 పట్టణ, నగరపాలక సంస్థల కార్యాలయాలు ఇప్పుడు పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపేశాయి. ఈ ఘనత సాధించిన విశాఖ, విజయవాడ, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి, పాలకొండ, రాజాం, బొబ్బిలి, సత్తెన్నపల్లి, కుప్పం, చిత్తూరు, మార్కాపురం, సాలూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, పుంగనూరు, పలమనేరు మున్సిపల్ కార్యాలయాలను అభినందిస్తున్నాను. ఐటీసీ సంస్థ భాగస్వామ్యంతో వెల్ బీయింగ్ అవుట్ అఫ్ వేస్ట్ అనే కార్యక్రమం కింద పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా ముస్తాబు కార్యక్రమం అమలు చేస్తున్నాం. ఈ-వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటుచేసి 47 పట్టణ ప్రాంతాల నుంచి 30 టన్నుల ఈ-వేస్ట్ ఇప్పటి వరకు సేకరించాం. 13 నగరాల్లో రోడ్లు శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా 71 భారీ సర్వీసింగ్ మిషిన్లు వినియోగిస్తున్నాం. రోజుకు 108 మిలియన్ లీటర్ల మురుగు నీటి శుద్ధి కోసం 20 పట్టణ ప్రాంతాల్లో 33 ప్లాంట్లు చేపడుతున్నాం. త్వరలో మరో 82 ప్లాంట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తాం. పుత్తూరు, నగరిలో నూటికి నూరు శాతం డ్రైన్స్ పూర్తి చేస్తాం. 111 గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం జరుగుతోంది. 4 ఏళ్లలో 26 వేల కి.మీ. మ్యాజిక్ డ్రెయిన్లను గ్రామాల్లో నిర్మించి మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తాం. రాష్ట్రంలో హోమ్ కంపోస్టింగ్, కిచెన్ గార్డెన్లు, టెర్రస్ గార్డెన్ల సంఖ్య పెరిగింది. వీటిని 2026 మార్చి నాటికి 10 లక్షల కుటుంబాలు ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆచరించేలా ప్రోత్సహిస్తాం. సర్క్యులర్ ఎకానమీలో దేశానికి ఏపీ చూపుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.

**రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి**
గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. స్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. రాజధానిపై విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజల భూమికి భద్రత కల్పించాం**
భూమి అంటే ప్రజలు సెంటిమెంట్. అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో, 22 ఏ అక్రమాలతో ప్రజలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూ సమస్యలు పరిష్కరించాం. రాజ ముద్రతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేలా పట్టా దారు పాసు పుస్తకాలు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపారు. రూ.1.20 లక్షల కోట్లు అప్పులు పెట్టారు. రూ.4,600 కోట్ల ట్రూప్ అఫ్ ఛార్జీలు వేస్తే వాటిని ప్రభుత్వమే భరిస్తోంది. భవిష్యత్ లో కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇస్తున్నాను. యూనిట్ కి 39 పైసలు ఖర్చు తగ్గించాం. మూడేళ్లలో కరెంటు కొనుగోలు ధరను కూడా గణనీయంగా తగ్గిస్తాం. గత ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను సర్వ నాశనం చేసింది. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. సీమను రాళ్ల సీమగా మార్చారు. గత ప్రభుత్వంలో కేంద్ర నిధులను పక్కదారి పట్టించారు. కేంద్ర పథకాలను నిర్వీర్యం చేశారు. జల జీవన్ మిషన్ లో రూ. లక్ష కోట్లు వాడుకునే అవకాశం ఉన్నా అసమర్థతతో వదిలేశారు. రాష్ట్రమంతా గంజాయిని ప్రోత్సహించి యువత భవిష్యత్ ను నాశనం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈగల్ వ్యవస్థతో గంజాయిపై ఉక్కుపాదం మోపాము. గత పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన బకాయిలను కూటమి అధికారంలోకి రాగానే విడతల వారీగా చెల్లించాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసిన వారిని ఏం చేయాలి? పోలవరం డయాఫ్రమ్ వాల్ ను గోదావరిలో కలిపేశారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. గోదావరి జలాలు సీమకు వస్తే నీటి సమస్య ఉండదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం చెడు వ్యక్తులను ప్రోత్సహిస్తే సమాజానికి హాని జరుగుతుంది. నేను రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి త్వరలో 50 ఏళ్లు పూర్తవుతోంది. క్రమశిక్షణతో, విలువలతో కూడిన రాజకీయమే చేస్తున్నా అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**కుప్పం తరహాలో నగరి అభివృద్ధి**
నగరి నియోజకవర్గం తెలుగుదేశానికి కంచుకోట. నా మిత్రుడు గాలి ముద్దుకృష్ణమ నాయుడు అనునిత్యం నగరి ప్రజల కోసం తపించేవారు. నగరిలో ఆ ఐదేళ్లూ అభివృద్ధి అంటే తెలియదు. ఇప్పుడు మంచి రోజులు మొదలయ్యాయి. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకొచ్చే బాధ్యత నాది. అలాగే ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లకుండా పరిశ్రమలు తీసుకొస్తాం. కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు వచ్చిన మార్గదర్శులను సీఎం సన్మానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు హాజరయ్యారు.

## చైనా వారిని తినేస్తుంది

దీనికిబదులుగా వారు చైనాతో వ్యాపారం చేయడానికి సిద్ధపడ్డారు. ఏడాదిలోపే చైనా వారిని తినేస్తుంది అని ట్రంప్ ట్రూత్ సోషల్ పోస్టులో కెనడాను హెచ్చరించారు. జనవరి 17న కెనడా ప్రధాని మార్క్ కార్నీ చైనాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదు ర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందం కెనడియన్‌వ్యాపారాలు, కార్మికులకు మార్కెట్లను తెరుస్తుందని కార్నీ అన్నారు. అమెరికాతో కాకుండా.. చైనాతో వాణిజ్య ఒప్పందాలకు సిద్ధమవడం వల్ల కెనడాపై ట్రంప్‌తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఇండోనేషియాలో కొండచరియలు విరిగిపడి ఏడుగురు మృతి

ఈ ఘటనలో పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. వీరిని గుర్తించడానికి మేము రెస్యూ ఆపరేషన్స్ ప్రారంభించినట్లు విపత్తు సంస్థ అధికారి అబ్దుల్ ముహారీ మీడియాకు వెల్లడించారు. మరోవైపు శుక్రవారం నుంచి వారంరోజులపాటు జావా ప్రావిన్స్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## మాకెవ్వరూ దేశభక్తి గురించి ఉపన్యాసాలివ్వాల్సిన అవసరం లేదు : స్టాలిన్

దేశభక్తి గురించి ఎవరూ మాకు ఉపన్యాసాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. గవర్నర్ చర్యలు నన్ను బాధపెడుతున్నాయి. శాసనసభ ప్రారంభంలో రాష్ట్ర గీతం (తమిళ థారు వార్తు), చివరిలో జాతీయగీతం పాడటం సంప్రదాయం అని అసెంబ్లీలో స్టాలిన్ నొక్కి చెప్పారు.
అసెంబ్లీలో మహిళలకు 'విడియల్ పయనం' పథకం కింద ఉచిత బస్సు సౌకర్యం, నెలవారీ పెన్షన్ పథకం, పొంగల్?కి అదనంగా మూడువేలు, పది లక్షల మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ, లైబ్రరీ, రోడ్లు, తాగునీటి పథకాలు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులను చేపట్టినట్లు ఆయన అసెంబ్లీలో ప్రస్తావించారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు 1.34 క్షల కోట్లకు రుణాలను మంజూరుచేసినట్లు స్టాలిన్ చెప్పారు. తన ప్రభుత్వం ప్రజల జీవితాలోల కొత్త ఉదయాన్ని తెచ్చిందని స్టాలిన్ అన్నారు.



# అనితమ్మా.. ఏమిటమ్మా ఇది

ఒక మహిళా కానిస్టేబుల్ అర్ధరాత్రి చంకలో చంటి బిడ్డను ఎత్తుకుని ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న తీరును సామాజిక మాధ్యమాలు హోరెత్తించాయి.అది చూసిన హోంమంత్రి అనితమ్మ ఆప్యాయంగా ఆ మహిళా కానిస్టేబుల్ ను తన క్యాంప్ ఆఫీస్ కు పిలిచి ఆప్యాయంగా పలకరించి సాటీ మహిళా గా పసుపు కుంకుమ పెట్టి సత్కరించి సంతోసిస్తూ ఆ కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆశీర్వదించి పంపారు.ఆమరుసటిరోజే ఆ కానిస్టేబుల్ కుటుంబం పై అనేక సామాజిక మాధ్యమాల్లో అనేక రకాల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మరి అవి ఎంతవరకు నిజమో కాదో అన్న సందిగ్ధత చాలామంది లో కలుగుతుంది.ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే రంగంపేట పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జయశాంతి చంటి బిడ్డను ఎత్తుకుని.. ట్రాఫిక్? క్లియర్? చేసిన ఓ వీడియో బయటకు రావడంతో...ఆమె వైరల్?గా మారిపోయింది.. ఆమెకు మద్దతుగా ఎంతోమంది సామజిక మాధ్యమాల ద్వారా ప్రశంసలు కురిపించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా ఆమెను అభినందించారు. హోం మంత్రి అనిత. అయితే . ఆమెను ఇంటికి పిలిచి భోజనం పెట్టి మరి సన్మానించారు..అయితే అవ్యవహారం ముగిసిన తర్వాత అయితే, గత ఏడాది జరిగినజయశాంతి విజయశాంతి కాదు ఆమె చేసిందంతా కేవలము ఒక పథకం ప్రకారం అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత డీఎస్సీలో తప్పుడు సర్టిఫికెట్ తో ఉద్యోగం పొందేందుకు కానిస్టేబుల్ జయశాంతి భర్త తాతారావు సంపాదన దాచి తండ్రిని సంరక్షకుడిగా ప్రస్తావిస్తూ ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ పొందినట్లు అది తప్పుడు ధ్రువీకరణ పత్రం కాగా డీఎస్సీ ఉద్యోగం రద్దు చేసిన విద్యాశాఖ ప్రభుత్వాన్ని మోసం చేసిందని చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి ఎస్పీకి రిఫర్ కాకినాడ డీఈవో సిఫార్సు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నకిలీ ఐడీ కార్డుతో ఎస్సై గా చలామణి అవుతున్న కామేశ్వరరావు అనే హెడ్ కానిస్టేబుల్ కి ఈ మహిళా కానిస్టేబుల్ జయశాంతి సహకారం అందించారనే అపవాదు లేక పోలేదు. చంటి బిడ్డతో ట్రాఫిక్ క్లియర్ చేయడం అదికూడా ను అమే పనిచేసే స్టేషన్ పరిధి కాకుండా వేరే ప్రాంతంలో అన్నది కూడా ఇక్కడ కొన్ని అనుమానాలకు దారితీస్తుంది. అంటే బాధ్యత గల వ్యక్తులు ఏదయినా మంచి చేసేందుకు హద్దులు ఉండాల్సిన అవసరం లేదని ఉన్నా ఆ పని నిజంగా చిత్తశుద్ధితో చేసారా లేదా అన్న దాని బట్టి పలితాలు కూడా రావడం సహజం అయితే ఇక్కడ జయశాంతి అదంతా ప్లాన్ ప్రకారం చేసిందని సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి.. అయితే జయశాంతి భర్తను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా రాజమండ్రి ఎయిర్?పోర్ట్ నుంచి పల్నాడు ఎస్పీఎఫ్ కి గతంలో బదిలీ అవ్వగా రైల్వే నుంచి లా అండ్ ఆర్డర్ కు జయశాంతిని బదిలీ చేశారని పోలీసు అధికారులు చెప్పుకొస్తున్నారు. భార్యాభర్తలపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా చర్యలు తీసుకోవడం, డీఎస్సీలో తప్పుడు ధృవీకరణ పత్రంతో ఉద్యోగం సంపాదించడంతో విమర్శలు రావడంతోనే చంటి బిడ్డతో ట్రాఫిక్ క్లియర్ చేసినట్లు హడావిడి చేసిందనేది ఇక్కడ ప్రదానంగా చర్చనీయాంశంగా మారింది. అయితే ఆమె అక్కడ చేసిన తీరుకు అభినందించడం అనేది బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న హోమ్ మంత్రి అనితమ్మను అభినందించాలా లేక అనితమ్మను కూడా పోలీసు అధికార వ్యవస్థ అభాశుపాలు అయ్యేలా చేసిందని అనాలా అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. అయితే ఉన్నతాధికారులు ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి నిజా నిజాలేమిటో బాహ్యప్రపంచానికి తెలియజేయకపోతే నిజమైన సేవా పరులకు అన్యాయం జరగడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా మంచి కార్యక్రమాలు చేసేందుకు సుముఖత చూపరని చెప్పాలి.

# బాలికల విషయంలో ఇప్పటికీ సమాజ దృక్పథంలో మార్పు రావాల్సి ఉంది

బాలికల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు వంటి వాటికి గురికాకుండా కాపాడటం అత్యంత కీలకమని చెప్పారు. బాలికల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు మాత్రమే కాదు... అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు కూడా భాగస్వాములేనని మంత్రి గుర్తు చేశారు. బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని హెచ్చరించారు.



# విశాఖలో వింత చోరీ.. మద్యం కోసం ఆర్టీసీ బస్సునే ఎత్తుకెళ్లాడు!

- విశాఖలో కలకలం రేపిన ఆర్టీసీ బస్సు చోరీ
- మద్యం డబ్బుల కోసం బస్సును ఎత్తుకెళ్లిన నిందితుడు
- బస్సులో డీజిల్ అమ్మేసిన డ్రైవర్ పైడిరాజు
- సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు
- గతంలోనూ ఇదే తరహా నేరానికి పాల్పడినట్లు గుర్తింపు

**ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం :** విశాఖపట్నంలో ఓ వింత దొంగతనం వెలుగులోకి వచ్చింది. కేవలం మద్యం తాగేందుకు డబ్బులు లేవని ఓ వ్యక్తి ఏకంగా ఆర్టీసీ బస్సునే దొంగిలించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడిని బస్సుతో సహా అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు చెప్పిన కారణం విని పోలీసులు ఆశ్చర్యపోయారు.
పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. టీవీ నాయుడు అనే వ్యక్తి తన ఆరు బస్సులను ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన నడుపుతున్నారు. ఈ నెల 16న రాత్రి శ్రీకాకుళం నుంచి వచ్చిన ఏపీ 39యూఎక్స్ 2888 నంబర్ గల బస్సు డ్రైవర్ అప్పారావు, బస్సుకు 197 లీటర్ల డీజిల్ ఫుల్ ట్యాంక్ చేయించారు. రాత్రి 9:45 గంటల సమయంలో మద్దిలపాలెం డిపోలోని పార్శిల్ కౌంటర్ పక్కన బస్సును పార్క్ చేసి విశ్రాంతి తీసుకోవడానికి వెళ్లారు. మరుసటి రోజు (17వ తేదీ) ఉదయం 5 గంటలకు వచ్చి చూడగా బస్సు కనిపించలేదు. దీంతో బస్సు యజమాని టీవీ నాయుడు, డ్రైవర్ అప్పారావు ఒక రోజంతా చుట్టుపక్కల వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మద్దిలపాలెం డిపోతో పాటు కమాండ్ కంట్రోల్ రూమ్?లోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్సు లంకిలపాలెం జంక్షన్ వైపు వెళ్లినట్లు గుర్తించారు. యజమాని టీవీ నాయుడు దగ్గర పనిచేసే అనకాపల్లి జిల్లాకు చెందిన ఈగల పైడిరాజు అనే మరో డ్రైవర్ ఆ ప్రాంతంలోనే ఉన్నట్లు తెలియడంతో ఆ దిశగా దర్యాప్తు ముమ్మరం చేశారు.
ఈ నెల 19న మధ్యాహ్నం రామా టాకీస్ సమీపంలోని ప్రభుత్వ కంటి ఆసుపత్రి దగ్గర పైడిరాజు సదరు బస్సును నడుపుకుంటూ వస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. తాను మద్యానికి బానిసనని, బస్సులోని డీజిల్ అమ్ముకుని ఆ డబ్బుతో మద్యం తాగాలనే ఉద్దేశంతోనే బస్సును దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. పైడిరాజు ఇలాంటి నేరం చేయడం ఇది మొదటిసారి కాదని పోలీసులు తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో కూడా ద్వారకానగర్ బస్టాండ్?లో ఇదే యజమానికి చెందిన బస్సును దొంగిలించి, డీజిల్ అమ్ముకుని రూ.4 వేలు సంపాదించాడని, ఆ తర్వాత బస్సును బయ్యవరం హైవేపై వదిలేసి వెళ్లాడని పోలీసులు వెల్లడించారు. ఆ ఘటనపై అప్పట్లోనే టూ టౌన్ పోలీస్ స్టేషన్?లో కేసు నమోదైంది.

# స్వచ్ఛ జిల్లా లక్ష్య సాధనకు కృషి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వచ్ఛ జిల్లా లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆయన నగరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిస రాల పరిశుభ్రత చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యాలయ ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యసాధ నలో భాగంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పది సూత్రాలు రూపొందించిందని, అందులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఒకటని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో



మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆ విధంగా ప్రతి నెలలో ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంచుకుని, ఇతర ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి శుభ్రం చేస్తూ ముందుకెళ్తున్నామని, నేడు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశామ న్నారు. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో ఆ నెలకు నిర్దేశించిన ఇతివృత్తం ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెబుతూ, ఈ నెలకు జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర అనే ఇతివృత్తం అని తెలిపారు.గత నెలలో స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించామన్నారు. నగరంలో కాలుష్య రహిత వాయువు లక్ష్యంగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పెట్రోల్, డీజిల్ వంటి చమురు ఆధారిత వాహనాలకు బదులుగా సైకిల్ వినియోగంతో వాయు కాలుష్యం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుందన్నారు. కలెక్టరేట్లో విధులకు హాజరయ్యే జిల్లా కేంద్రం పరిధిలోని ఉద్యోగి సైకిల్ లేదా కాలినడకన విధులకు హాజరు కావాలని సూచించామని, చాలామంది ఉద్యోగులు స్వచ్ఛందంగా అలా రావడం అభినందనీయమన్నారు. సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం పెంపొందడమే కాకుండా శబ్ద, వాయు కాలుష్యం తగ్గి ప్రకృతికి మేలు జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సైకిల్ తొక్కడాన్ని ప్రోత్సహించేందుకు జిల్లాలోని ప్రజలకు అందుబాటు ధరలో ఈ–సైకిల్ ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నామని, సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.కార్యక్రమంలో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, మచిలీపట్నం మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ ఎంఎస్ గోపాలకృష్ణ మూర్తి, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కలెక్టరేట్ ఏవో రాధిక, డీఈవో యు వి సుబ్బారావు, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 20 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం: శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గూడూరు గ్రామం పర్యటనలో భాగంగా మచిలీపట్నం నుంచి గూడూరుకు, అదేవిధంగా తిరిగి గూడూరు నుంచి మచిలీపట్నంకు దాదాపు 20 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. జిల్లా కలెక్టర్ సైకిల్ తొక్కుతూ వెళ్లడాన్ని




మార్గం వెంబడి పలువురు ఆసక్తిగా గమనించారు. గతంలో సైతం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం నుంచి మంగినపూడి బీచ్కు దాదాపు 25 కిలోమీటర్లు సైకిల్ పై ప్రయాణించి అందరి దృష్టిని ఆకర్షించారు. సైకిల్ తొక్కడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన ఆచరణా త్మకంగా చూపుతూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.

## ఘనంగా సుబ్రమణ్యేశ్వర స్వామి షష్ఠి పూజలు

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని గాండ్ల వీధిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం లో భక్తుల సహకారంతో స్వామివారికి షష్ఠి ఉత్సవాలు మరియు ఆలయ 36వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ అర్చకులు శేషగిరిరావు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు శేషగిరి రావు నేతృత్వంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం,



మంత్రాపుష్పం, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెండి కవచం మరియు ప్రత్యేకంగా తెప్పించిన పూలమాలలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే ఆలయంలో వెలసిన సరస్వతీ పూజ, గణపతి పూజ, నవగ్రహ పూజ, నాగులుకు తదితర విశేష పూజలు నిర్వహిమన్నారు. షష్ఠి పురస్కరించుకుని ఉత్సవమూర్తిలైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అమ్మవార్లను నెమలి వాహనంపై కొలువుతీర్చి స్థానిక పట్టణ పురవీధుల్లో విహరింపచేస్తూ భక్తులను కటాంక్షించారు. మంగళ వాయిద్యాలు, కోలాటం తదితర కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవంగా గ్రామో త్సవం



నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామ న్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు, వేంపల్లె మాజీ ఇంచార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, తుమ్మల వెంకట రమణ, లోమడ తిరుమల రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించండి

**భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి**

ప్రజాభూమి, పుట్లూరు

భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం,శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఒక సమావేశం నిర్వహించి ఈ సమావేశంలో కేంద్ర పశు సంవర్ద క,పాడి పరిశ్రమ శాఖ మంత్రి గారికి,మరియు దేశములో ఉన్న 543 లోక్ సభ సభ్యులకు,245 రాజ్య సభ సభ్యులకు పత్రిక ముఖంగా ఆవు ను జాతీయ జంతువుగా నియమించాలని కోరడం జరుగుతున్నది. ఆవును ఎందుకు జాతీయ జంతువుగా చేయాలంటే ,భారతదేశ సాంస్కృతిక,ఆర్థిక,సామాజిక, మరియు, ఆధ్యాత్మిక చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత గల స్థానము ఉన్నది.ఆవు విషాన్ని తిన్న కూడా ఆ బోల శంకరుడి విషాన్ని కంఠములో నిల్పుకొన్న మాదిరిగా ,ఆవు కూడా పాలు శ్రేష్టముగా ఇస్తుంది. ఆవును ఇంట్లో పెంచుకోవడము ద్వారా సకల రోగాల్ని నయము చేస్తుంది. అష్టైశ్వర్యాలు సమ కూ రుతాయి. ఆవు నుండి వచ్చే పాలు,పెరుగు, నెయ్యి, మూత్రము, పెడ పవిత్రమైనదిగా మరియు జీవనో పాధికి ఉపయోగిస్తారు. ఆవును మనదేశంలో గోమాత అని తల్లిగా పూజిస్తారు. భగవద్గీతలో శ్రీకృ ష్ణుడు ఆవును కామధేనువుగా పేర్కొన్నాడు.అలాగే ఆవు పేడను వ్యవసాయంలో ఎరువుగా వాడతారు. ఇన్ని సకల గుణాలు కలిగిన గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని కేంద్ర మంత్రి గారికి,లోక్ సభ సభ్యులకు,రాజ్య సభ సభ్యులకు పత్రిక ముఖంగా కోరడం జరుగుతున్నది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామ్మోహన్,శ్రీనాథ్,ఉత్తమ రెడ్డి,మధుసూదన్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరటి కూలీల ఉపాధికి భరోసా

**హిందీ హమాలీల సమస్యను పరిష్కరించిన అజ్జుగుట్టు రఘునాథరెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల నియోజకవర్గంలోని అరటి తోటల లోడింగ్ పనుల విషయంలో స్థానిక కూలీలకు ఎదుర వుతున్న ఇబ్బందులను వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కరించారు. పులివెందుల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక అరటి కూలీలు రఘునాథరెడ్డి ని కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు.

ఈ సందర్భంగా బయట ప్రాంతాల నుండి వచ్చిన హిందీ హమాలీల వల్ల తమకు ఉపాధి కరువైందని, స్థానికంగా ఉన్న తమ పొట్ట కొడుతున్నారని, దీనివల్ల తమ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వారు ఆయన దృష్టికి తీసుకె ళ్లారు. కూలీల విన్నపాన్ని సావధానంగా విన్న రఘునాథరెడ్డి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా అక్కడికక్కడే హిందీ కూలీల మేనేజర్ను కార్యాలయానికి పిలిపించి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమన ప్రాంతంలో పుట్టి పెరిగిన కూలీలకు ఎటువంటి నష్టం కలగ కుండా చూడాలని, వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ పనులు నిర్వహించాలని మేనేజర్కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.స్థానిక కూలీల కు కీలక సూచనలు చేశారు. కూలీలందరూ ఐక మత్యంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు ఐక్యంగా పోరాడేందుకు ఒక బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. భవిష్యత్తులో ఉపాధి పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే సంఘం యొక్క ప్రాముఖ్యత ఎంతో ఉందని, అందరూ కలిసికట్టుగా ఉండి సంఘం చెప్పినట్లు వినాలని ఆయన తెలిపారు. సంఘం ఏర్పాటు చేసుకున్న తర్వాత, సంఘం రూపొందించుకున్న నిబంధనల ప్రకారం అందరూ క్రమశిక్షణతో పని చేసుకోవాలని, అప్పుడే స్థానిక కార్మికుల హక్కులు కాపాడబడ తాయని దిశానిర్దేశం చేశారు. రఘునాథరెడ్డి చొరవ తో తమ ఉపాధికి భరోసా లభించిందని, సమస్య ను అర్థం చేసుకుని తక్షణ పరిష్కారం చూపినందు కు అరటి కూలీలు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పేదల కష్టాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటామని, నియోజకవర్గం లో ని ప్రతి



కార్మికు ని సంక్షేమానికి కట్టుబడి ఉంటామని రఘునాథరెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఇంటిని పునరుద్ధించాలి

**శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నివసించిన ఇంటిని వెంటనే పునరుద్ధించాలని**



**మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి**

ప్రజాభూమి పోరుమామిళ్ల :

బ్రహ్మంగారిమఠం నందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నివసించిన గృహము గత సంవత్సరం. అధిక వర్షాలతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడం జరిగిందని. గతంలో ప్రభుత్వ అధికారులు వచ్చి చూసి పుననిర్మాణం చేస్తామని చెప్పి పోయా రని . కానీ ఇంతవరకు ప్రారంభించడం లేదని. ప్రతిరోజు వేలాది మంది భక్తులు వచ్చి స్వామి జీవ సమాధిని దర్శనం చేసుకున్న తర్వాత. బ్రహ్మం గారు నివసించిన గృహాన్ని బయటి నుంచే చూడడం జరుగుతుందని .లోపలికి అనుమతి లేదని గేటుకు బీగాలు వేయడం జరిగిందని ఇంతకుముందు భక్తులు వచ్చి బ్రహ్మంగారు స్వయంగా నిర్మించిన గృహాన్ని సందర్శించే వారిని .ఇప్పుడు బయటి నుంచే చూడడం జరుగుతున్నదని. భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం. కాలజ్ఞాన సృష్టికర్త. ప్రపంచ వ్యాప్తంగా.జరిగేవి . జరగబోయేవి. వందల సంవత్సరాలకు ముందే కాలజ్ఞానం రాసిన మహావ్యక్తి అని .ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆయన చెప్పినవన్నీ. జరుగుతున్నాయని. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు స్వామి వారికి ఉన్నారని. స్వామి వారి మహిమలు గురించి ఇంకా బాగా ప్రచారంలోకి . తీసుకురావాలని. ప్రభుత్వం టూరిజం హబ్ గా. ఏర్పాటు చేయాలని. అప్పుడే భక్తులు. పర్యాటకులు ఎక్కువమంది వచ్చే అవకాశం ఉంటుందని నాగార్జున రెడ్డి అన్నారు.

## అంజన్న ఆలయంలో విశేష పూజలు

**ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి**

ప్రజాభూమి, పులివెందుల



సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాఘమాసాన్ని పురస్క రించుకుని వేకువజామునే స్వామివారికి పంచామృ త అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనా మావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రానున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన వేకువ జామున నుండి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక వెంకటేశ్వర జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ N SS యూనిట్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేంపల్లి రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి




ఒక్కరూ నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు ఓటు నమోదు పై గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ర్యాలీతోపాటు, మానవహారంగా ఏర్పడి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోండి:యువర్ ఫౌండేషన్

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శిలా నాగేంద్ర తెలిపారు. పట్టణంలోని స్వాతి క్లినిక్ లో ఉచిత కంటి శిబిరముల యొక్క కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. ఈ శిబిరమునకు దాతలుగా శీలం సావిత్రమ్మ శీలం శీలం శ్రీరాములు కుమారుడు శీలం జయప్రకాష్, కోడలు శీలం రమ్య నాగిని వారి కుటుంబ సభ్యులు వ్యవహరిస్తున్నారని తెలిపారు. కంటి పరీక్షలు చేయించుకునేవారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తో పాటు ఫోన్ నెంబర్ తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య శికిత్సలు, ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి, ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేయబడును తెలిపారు. కంటి శుక్లములు ఉన్నవారికి ఉచితంగా లెన్స్ అమర్చబడునని తెలిపారు. కావున పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా వారు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలను యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర, సెక్రటరీ జయరాం, ట్రెజరర్ రేణిగుంట నాగార్జున, జాయింట్ సెక్రెటరీ గర్రే రమేష్ బాబు, క్యాంపు చైర్మన్ సి రాధాకృష్ణ, డాక్టర్ బి వి సుబ్బారావు, పోలా ప్రభాకర్, చాంద్ భాషా, బాబు, సత్రశాల మల్లికార్జున, బండి నాగేంద్ర, వై కే శ్రీనివాసులు, సుంకు సుకుమార్, కేతా లోకేష్, బాలం ఆదిశేషులు, బి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర వర్ధంతి అనాధ ఆశ్రమం లో అన్నదానం!

ప్రజాభూమి, ధర్మవరం

మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 21 వ వర్ధంతి సందర్భంగా శనివారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో టీడీపీ నాయకులు బీమనేని మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీ నివాసులు సంయుక్తంగా అన్నదానం చేశారు. ఈ సంద



ర్భంగా మహేష్ చౌదరి మాట్లాడుతూ.. పరిటాల రవీంద్ర ఆశయాలు నిజం చేయాలని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమం ఫౌండర్ ఎల్. పి. చంద్ర, మేకల శ్రీ నివాసులు, గ్రామ కమిటీ అధ్యక్షులు నారాయణ స్వామి, ఆంజనేయులు వంశీ, చిరంజీవి, నాగరాజు, మల్లికార్జున, అమర, సందులో శ్రీను, వీరప్ప మనోహర్, మల్లి, అంజి, పోతలయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. జోహారు జోహారు రవన్న అంటూ నినాదాలు చేసారు.

## తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి

**ధర్మవరం పట్టణంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహించిన తెదేపా శ్రేణులు చరిత్ర మరువని**




**మహనీయుడు పరిటాల రవీంద్ర**

**పరిటాల రవీంద్ర స్ఫూర్తితోనే ఆయన ఆశయాలను పరిటాల శ్రీరామ్ ముందుకు తీసుకు వెళ్తున్నాడు**

ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి కార్యక్రమం ధర్మవరం పట్టణంలో తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా తెలుగుదేశంపార్టీకి పరిటాల రవీంద్ర చేసిన సేవలను తెదేపా నాయకులు కొనియాడారు. మొదటగా ఉదయం గాంధీ నగర్ సర్కిల్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పేదలకు ఉచిత అల్పాహార విందు అందజేశారు. అనంతరం తెలుగుదేశం



పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలతో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు తెదేపా శ్రేణులు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కదిరి గేటు వద్ద, కొత్తపేట సర్కిల్ వద్ద ,గాంధీనగర్ తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల అన్న క్యాంటీన్లో, ఎల్పీ సర్కిల్లో గల అన్నా క్యాంటీన్లో, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, ఎర్రగుంట సర్కిల్లో పెద్ద ఎత్తున అన్న ప్రసాదం పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర బడుగు బలహీన వర్గాల హృదయాలలో చిరస్థా యిగా నిలిచిపోయారని, 1991 ప్రాంతంలో ధర్మవరం పట్టణంలో భయానకమైన వాతా వరణ ఉండేదని, అటువంటి అరాచక శక్తులను పీచమనచి నియోజకవర్గంలో ప్రశాంత వాతా వరణం కలిగించిన మహనీయుడు పరిటాల రవీంద్రని, అటువంటి నాయకుడి వర్ధంతి సంద ర్భంగా ఆయన స్మృతులను గుర్తు చేసుకోవడం,ఆయన ఆశయాలను కొనసాగించడం తెలుగుదేశంపార్టీ కార్యకర్తలుగా మా అందరి బాధ్యతని తెదేపా నాయకులు తెలియజేశారు.



పరిటాల రవీంద్ర గారి స్ఫూర్తి ఆశయాలతో ఆయన కుమారుడు పరిటాల శ్రీరామ్ మమ్మల్ని ముందుకు తీసుకు వెళుతున్నారని ఈ సందర్భంగా తెదేపా శ్రేణులు పేర్కొన్నారు ఈ సంద ర్భంగా ధర్మవరం నియోజకవర్గము నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, మహిళలు,ప్రజలు వెంకటాపురంలో గల పరిటాల ఘాట్ ను సందర్శించడానికి తరలి వెళ్లారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 25, జనవరి 2026

## మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలు తూటికుంట, కొరుటూరు పంచాయతీల పరిధిలో మండల కూటమి అధ్యక్షుల సహకారంతో నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ ను పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మైదానంలోకి దిగిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా క్రికెట్ ఆడి యువతను ఉత్సాహ పరిచారు. ఆయన ఆటను చూసిన క్రీడాకారులు, ప్రేక్షకులు ఉత్సాహంతో చప్పట్లతో అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల వైపు దృష్టి సారించడం ఆనందకరమని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో క్రీడలకు పూర్తి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, బీజేపీ మండల ప్రెసిడెంట్ గుడ్ల రాంబాబు, చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, పోసి రెడ్డి, నాలి శ్రీనివాస్, తోట బాలు, గూడెల్లి లక్ష్మీనారాయణ, సిరిబత్తుల మధు, సంబంధిత సర్పంచ్?లు, కూటమి నాయకులు, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్ క్రికెట్ పోటీలకు ఎన్ ఆర్ ఐ విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

కాకినాడ జేఎన్టీయూ-కే నిర్వహించిన క్రికెట్ జట్టు ఎంపికల్లో ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల సీఈవో ఎం. తేజ్ సాయి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్ విభాగం మూడవ సంవత్సరం విద్యార్థులు కే. సాయి ఆర్యన్, టి సాయి ప్రకాష్, అలాగే ఐటీ విభాగం రెండవ సంవత్సరం విద్యార్థి బి. గీత్ ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 25 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు మైసూరులో జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ నిర్వహించనున్న అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీల్లో వీరు జేఎన్టీయూ-కే జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు, ప్రిన్సిపాల్ సి. నాగభాస్కర్, ఎల్. మాధవరావు, సురేంద్రబాబు, పి. గౌతు తదితరులు అభినందించారు.

## ఉపాధి హామీ చట్ట మార్పులపై వ్యవసాయ కార్మిక సంఘం ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులు గ్రామీణ కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ తెలిపారు. శనివారం ఆగిరిపల్లి హైస్కూల్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త చట్టంతో ఉపాధి అవకాశాలు కుదించబడుతున్నాయని, నిధుల భారాన్ని రాష్ట్రాలపై మళ్లించడం వల్ల పనుల అమలు ప్రభావితమవుతుందని అన్నారు. ఆధార్, బయోమెట్రిక్ వంటి నిబంధనలతో పేదలు ఉపాధి నుంచి తప్పిపోతున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ రవి, జిల్లా కమిటీ సభ్యులు సత్తు కోటేశ్వరరావు, అర్జున్ రావు, అనిల్, రంగారావు, కవిత, అరుణ, మరియమ్మ, తదితరులు అధిక పాల్గొన్నారు.

## నివాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నివాసాల మధ్య చేపట్టిన సెల్ టవర్ నిర్మాణ పనులను ప్రజల ఆరోగ్య దృష్ట్యా వెంటనే నిలుపుదల చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రాజు డిమాండ్ చేశారు. ఈ తరహా నిర్మాణాలను సీపీఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రం ఆగిరిపల్లి గ్రామంలోని షాదీ ఖానా సమీపంలో సెల్ టవర్ నిర్మాణం చేపట్టిన ప్రాంతాన్ని సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా స్థానిక మహిళలు గతంలో ఇక్కడ ఉన్న సెల్ టవర్ కారణంగా పిల్లలు, పెద్దలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నామని, ఆ టవర్ తొలగించిన తరువాత ఇప్పుడు మళ్లీ నిర్మాణం చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి షేక్ జహంగీర్ భాష, నాయకులు సత్తు కోటేశ్వరరావు, భాష, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తా

### ఏఎంసీ మాజీ చైర్మన్ గాంధీ భగవాన్ రాజు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అన్ని విధాల ఆ గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్, గాంధీ మెగా ఫౌండేషన్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. పూలపల్లి గ్రామంలోని స్మశాన వాటికను గాంధీ మెగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గాంధీ భగవాన్ రాజు, పూలపల్లి గ్రామస్తులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొని శ్రమ మాధానం చేసి స్వయంగా చెట్లు నరికి, చెత్తను ఎత్తు పోశారు. ఈ సందర్భంగా గాంధీభావన్రాజు విలేకరులతో స్మశాన వాటిక ఆవరణలో మాట్లాడారు. గతంలో సొంత నిధులు రూ. 10లక్షలు ఖర్చు చేసి ఈ గ్రామంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, కుమ్మర్లు సామాజిక వర్గాలకు అనువు గా ఉండే విధంగా స్మశాన వాటికను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఆరు సంవత్సరాల పాటు 14వ ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో అభివృద్ధి నిలిచిపోయిందని తెలిపారు. ఇప్పుడు మంత్రి నిమ్మల రామానాయుడు సిఫార్సులతో 15 లక్షల రూపాయలు మంచినీటి సౌకర్యం కోసం, 20 లక్షలు రూపాయలు రోడ్ల నిర్మాణానికి మంజూరు చేసినట్లు తెలిపారు. పూలపల్లి గ్రామాన్ని 2015లో దత్తత గ్రామం గా తీసుకోవడం జరిగిందని అప్పటినుంచి



అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. గాంధీ మెగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడానికి తన వంతు కృషి చేస్తానని గాంధీభవన్ రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పాల శ్రీనివాస్, టిడిపి నాయకులు వేగేసిన శ్రీహరి రాజు, ఉనికెల నాగేశ్వరరావు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెదపాడు ఎస్సైగా పి.శ్రీను ఉద్యోగ బాధ్యతలు స్వీకరణ



ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం పెదపాడు ఎస్సైగా పి.శ్రీను శనివారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఎస్సైగా పని చేసిన శారద సతీష్ ను అధికారులు వి ఆర్ లో ఉంచగా కొన్ని రోజులుగా దెందులూరు ఎస్సై ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు దాకా కైకలూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా ఉన్న పి శ్రీను ను పోలీసులు ఉన్నతాధికారులు పెదపాడు పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు.

## ఘనంగా కర్పూరి ఠాకూర్ జయంతి



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

భారత రత్న కర్పూరి ఠాకూర్ జయంతిని ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వాదీజ మండల అధ్యక్షుడు సత్తెనపల్లి రామయ్య ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రెడ్డి రామారావు, ప్రధాన కార్యదర్శి జలసూత్రం శేషగిరిరావు, సభ్యులు జలసూత్రం వెంకటేశ్వరావు, జలసూత్రం అశోక్, మల్లిబోయిన లీలావిశ్వేశ్వరావు, రెడ్డి భాస్కరరావు, రానిమేకల కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. నేతలు మాట్లాడుతూ సామాన్య, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కర్పూరి ఠాకూర్ చేసిన సేవలు ఆదర్శమని పేర్కొన్నారు.

# చదరంగం పోటీల విజేతలకు బహుమతులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు లోని శ్రీ దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళల చదరంగం పోటీలలో గెలుపొందిన విజేతలకు పాలకొల్లు వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ తటవర్తి సుధాకర్ రావు బహుమతులు అందచేశారు. ఈ



పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు వాకర్స్ క్లబ్ తరపున విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. శోభారాణి మాట్లాడుతూ 8 కళాశాలలకు చెందిన 70 మంది యువతలు ఈ పోటీల్లో పాల్గొనటం ఎంతో ఆనందదాయకంగా ఉన్నది అని తెలియజేశారు, వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, క్లబ్ ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను శనివారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా



సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గోడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు.. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట డిఆర్ ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా కలెక్టరేటు సూపరింటెండెంటు కె.సి.హెచ్. చల్లన్నదొర,వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## రైల్వే స్టేషన్ పట్ల విద్యార్థులకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

బి ఆర్ ఎం వి మునిసిపల్ హైస్కూల్ పాలకొల్లు విద్యార్థులు స్థానిక రైల్వేస్టేషన్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు శ్రీ జక్కంపూడి కుమార్ గారు రైల్వే స్టేషన్ గురించిన పూర్తి సమాచారం ను పిల్లలతో మమేకమై ఎంతో అద్భుతంగా ప్రతి విషయంను రెండు గంటల పైగా సమయం వెచ్చించి వివరించారు. రైలు



గేట్ గురించి, ఈ ప్రాంతం నుండి తమలపాకులు మొదలైనవి ఎగుమతులుఅవుతాయని, ఈస్టేషన్ పార్శిల్ సర్వీసులు, టికెట్ బుకింగ్ విధానం రైల్ వన్ యాప్, రైల్వేస్టేషన్ సౌకర్యాలు, క్యాంటీన్ విక్రయాల ధరల పట్టిక, సిగ్నల్ విధానం మొదలైన వాటి గురించి వివరించారు. భారతప్రభుత్వం రైల్వేస్టేషన్ ఆధునీకరణ గురించి చేస్తున్న పనులు, రైళ్ల ఆధునీకరణ మొదలైనవి వివరించారు. ఈ సందర్భంగా పాలకొల్లు లో చదువుతున్న విద్యార్థులు చాలా మంది విశాఖపట్నం వైపు ప్రాంతాలకు చెందిన వారమని సెలవుల్లో విశాఖపట్నం వెళ్ళుటకు రైలు లేకపోవడం వల్ల ఎక్కువ సమయం బస్సులో ప్రయాణం చేయవలసి వస్తుంది అందుకు నరసాపురం నుంచి విశాఖపట్నం రైలు కావాలని కోరుతూ విజ్ఞాపన పత్రం ఇవ్వగా వారు తప్పకుండా ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. అందుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. స్టేషన్ మాస్టర్, మరియు జక్కంపూడి కుమార్ గార్లను విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాటాడుతూ విద్యార్థులు క్షేత్ర పర్యటన వలన విజ్ఞానమును పెంపొందించుకుంటారని అన్నారు. ఉపాధ్యాయులు గిడుగు శ్రీనివాసరావు, సుబ్బారావు, పుష్ప గార్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్రంపాడులో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పరిశుభ్రత ముందుగా మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, అప్పుడే గ్రామం, జిల్లా,రాష్ట్రం, దేశం సంపూర్ణ పారిశుద్ధ్యం గా రూపొందుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక



సత్రంపాడులోని 22వ డివిజన్ లో ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంపై ప్రజలకు తెలియజేసారు. జీరో గ్యాప్ శానిటేషన్ కార్యక్రమం గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. వారి ప్రాంతంలో పారిశుద్ధ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి , నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది ప్రతీ రోజు శుభ్రం చేస్తున్నారా, లేదా , ప్రతీ రోజూ ఇంటింటికి వచ్చి తడి, పొడి చెత్తలను సేకరిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలన్నారు. ఇంటి పరిసరాలలో ఎటువంటి పారిశుద్ధ్య సమస్య ఉన్నా జీరో గ్యాప్ శానిటేషన్ పత్రాలలో సూచించిన ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయని, పర్యావరణానికి కీడు చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతీ ఒక్కరూ నియం త్రించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కలెక్టర్ వెంట ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భాను ప్రతాప్, తహసీల్దార్ గాయత్రి, నగరపాలక సంస్థ సిబ్బంది , ప్రభృతులు పాల్గొన్నారు.

# లక్షల విలువైన బంగారు ఆభరణం అప్పగింత

### ఇద్దరు హోంగార్డుల నిజాయితీకి ఎస్పీ అభినందన

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

విధి నిర్వహణలో అప్రమత్తతతో పాటు, వ్యక్తిగత జీవితంలో అత్యున్నత నైతిక విలువలను ప్రదర్శించి, పోలీసు శాఖ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన ఇద్దరు హోం గార్డులను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి.. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన వివరిస్తూ యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో హోం గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్. నాగేశ్వరరావు మరియు నరసాపురం డీఎస్పీ కార్యాలయంలో హోం గార్డుగా విధులు నిర్వర్తిస్తున్న కె. సూర్య సాగర్ లు ఇద్దరూ శుక్రవారం పాలకొల్లు పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో, వారి ముందు వెళ్తున్న ఒక మహిళ మెడ నుండి సుమారు రూ. 5 లక్షల విలువైన (నాలుగున్నర కాసుల) బంగారు గొలుసు ప్రమాదవశాత్తు జారిపడటాన్ని వీరిద్దరూ గమనించారు. ఏమాత్రం ప్రలోభానికి లోనుకాకుండా తక్షణమే స్పందించారు. ఆలస్యం చేయకుండా ఆ మహిళను వెంబడించి, వాహనాన్ని ఆపి, ఆభరణం జారిపోయిన విషయాన్ని తెలియజేశారు. అనంతరం ఆ బంగారు గొలుసును ఆమెకు సురక్షితంగా అప్పగించి తమ నిజాయితీని చాటుకున్నారు. చేజారిపోయిందనుకున్న ఆభరణం తిరిగి దక్కడంతో సదరు మహిళ ఆనందబాష్పాలతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో పోలీసుల పట్ల విశ్వసనీయతను మరింత పెంచేలా ప్రవర్తించిన వీరిద్దరినీ ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరి నిస్వార్థ సేవలను గుర్తించి, రాబోయే జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా



జిల్లా స్థాయి “ఉత్తమ సేవా ప్రశంసా పత్రాల” కొరకు వీరి పేర్లను నామినేట్ చేస్తున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ ఎం.వి.వి సత్యనారాయణ, నరసాపురం సబ్ డివిజన్ డిఎస్పీ జి.శ్రీ వేద, హోం గార్డ్ ఇన్చార్జ్ కె.గోపి కృష్ణ మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు,

# శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి ఉత్సవాలు ప్రారంభం

### ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలు తల్లి 69వ వార్షిక మహోత్సవాలను శనివారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి ఆలయ కమిటీ మరియు స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం అంతరాలయంలోని శ్రీ అచ్చమ్మ పేరంటాల తల్లి అమ్మవారికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారు ప్రజలందరినీ కాచి కాపాడాలని కోరుతూ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి వేద ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ “ప్రఖ్యాతి గాంచిన గాలయగూడెం శ్రీ అచ్చమ్మ తల్లి పేరంటాల ఉత్సవాల్లో ప శాంతి భద్రతల అంశంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా రాజకీయాలకు అతీతంగా ఈ ఉత్సవాలు ఎంతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నారని కొంద



రు ఉద్దేశ్య పూర్వకంగా దైవ కార్యక్రమాల్లో సైతం సమస్యలను సృష్టించాలని ప్రయత్నాలు చేస్తూ ఉంటారని అటువంటి వారిపట్ల కమిటీ వారు కూడా అప్రమత్తంగా ఉండి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని, అదేవిధంగా ఉత్సవాల వేడుకల్లో పారిశుద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని, మండల రెవెన్యూ అధికారి బి సుమతి, గాలాయాగూడెం సొసైటీ చైర్మన్ పూజారి వెంకటరత్నం నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు, మండల బిజెపి అధ్యక్షులు మొందూరు బుజ్జి గోపాల్, జగన్నాథపురం సొసైటీ ఛైర్మన్ డా.పసుమర్తి మధు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి వెంకటేశ్వర రావు, కూటమి నాయకు కమ్మ శివరామ కృష్ణ, పర్వతనేని రామకృష్ణ (సీతంపేట), పరసా వెంకటరావు, పెద్దిశెట్టి నాని, సీతారామ్ సహా పలువురు కూటమి నాయకులు, ఆలయా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
ఆదివారం 25, జనవరి 2026

## స్వచ్ఛతపై నిర్లక్ష్యం తగదు

-ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - కొత్తపేట మండలం భవానీ కాలనీలో నిర్వహించిన స్వచ్ఛతస్వచ్ఛ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆరోగ్యంతో ఎవరూ రాజీపడే పరిస్థితి లేదని, చెత్త సమస్యను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాలనీలు, గ్రామాల్లో చెత్త పేరుకుపోతే వ్యాధులు విస్తరిస్తాయని హెచ్చరించిన ఆయన, చెత్త సేకరణ, తరలింపులో అధికారులు పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్వచ్ఛత ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి ఇంటి నుంచి ప్రారంభమయ్యే నిరంతర ప్రజా ఉద్యమమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.


## శ్రీ విజేత లో జాతీయ బాలికా దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ విజేత హై స్కూల్ లో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్ ఆధ్వర్యంలో పాఠశాల బాలికలు సంతోషంగా రంగు రంగుల బేలూన్స్ పట్టుకుని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం డా ప్రమోద్ మాట్లాడుతూ ఆడపిల్లల భవిష్యత్ పై భద్రత కల్పించాలని ఉద్దేశ్యంతో భారత ప్రభుత్వం 2009 నుండి జాతీయ బాలికా దినోత్సవం జరుపుతుందని అన్నారు. బాగా చదువుకుని మీ భవిష్యత్ ను బంగారుమయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తం లో రోడ్ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ చిన్నవరాజు



ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ ఏరియాలో చీకట్లపాలెం నుండి ఉప్పలగుప్తం మెయిన్ రోడ్డు వరకు వేస్తున్న సిసి రోడ్డును గ్రామ సర్పంచ్ మరియు సర్పంచ్ల సమైక్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు శనివారం పరిశీలించారు. ఈ రోడ్ కొంతవరకు సి సి రోడ్ వేస్తుండగ మరికొంతవరకు తారు రోడ్ వేసారు. తారు రోడ్ వేసే సమయంలో రోడ్ వెడల్పు చేసే సమయంలో అనేక అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. ఆ గ్రామస్తులే రోడ్ సక్రంగా వేయడంలేదని వేసిన రోడ్ సరిగా తడపు లేదని మెయిన్ లో సిసి రోడ్ వేస్తు మిగిలినది తారు రోడ్ వేయడమేమిటని ఆరోపణ చేసారు. ఈ పరిస్తితుల లో సర్పంచ్ చిన్నవరాజు జరుగుతున్న రోడ్ పనులను పరిశీలించారు.

జనవరి 27 నుండి ఫిబ్రవరి 2 వరకు

# చించినాడ బ్రిడ్జిపై ఆర్టీసీ బస్సుల పునరుద్దరణ

### కలెక్టర్:అర్. మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-సఖినేటిపల్లి

సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన అంతర్వేది శ్రీ లక్ష్మీనర సింహస్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలు సందర్భంగా భక్తుల సౌకర్యార్థం జనవరి 27 నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు చించినాడ బ్రిడ్జిపై బస్సుల రాక పోకలు పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ రహదారులు భవనాల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్నందు ఆర్టిసి రహదారులు భవనాల శాఖ, పోలీసు ఉన్నతాధికారులతో అధికారులతో సమావేశం నిర్వహించి అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణోత్సవ భక్తుల రాక పోకల అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వచ్చే అవకాశం ఉన్నశీదున వారి సౌకర్యార్థం మరమ్మత్తులలో ఉన్న చించినాడ బ్రిడ్జిపై ఐదు రోజులపాటు తాత్కాలికంగా బస్సులు రాకపోకలకు సుమారు 16 టన్నుల బరువుతో అనుమతించాలని ఆదేశించారు. గోదావరి నదిపై భద్రత దృష్ట్యా పంట్లు పై ప్రయాణాలను నిరోధించాలన్నారు. చించినాడ వంతెన పై మార్కింగ్ ఇస్తూ ఆ మార్కింగ్ లోనే బస్సులు రాకపోకలు సాగించేలా మానిటరింగ్ వ్యవస్థను పోలీసులు ఆర్టీసీ వారి సమన్వయంతో అమలు చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రాకపోకలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఎడిషనల్ ఎస్పీ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు ఆర్టీసీ డిపో మేనేజర్లు ఎం శ్రీనివాసరావు ఎం భాస్కర రావు వైవివిఎస్ కుమార్ జేమ్స్ డిఎస్పి మురళీమో హన్, జాతీయ రహదారులు సహా ఇంజనీర్ వెంకటర మణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో "జీరో-గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - ఆత్రేయపురం బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని "జీరో-గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" థీమ్ తో ఎంపీడీఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, సమగ్ర పారిశుధ్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం, యాంత్రిక పారిశుధ్య పనులను ప్రోత్సహించడం, అసురక్షిత పారిశుధ్య విధానాలను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర ర్యాలీలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు పి.వి.ఆర్.కె. రాజు, కె. రమేష్ బాబు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, ఆత్రేయపురం పంచాయతీ కార్యదర్శి ఆర్.వి.వి.ఎస్. ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బందనపూడి సర్పంచ్ తిరుమలవేణికి అరుదైన గౌరవం

- పిటిబిఐ నుంచి న్యూఢిల్లీకి ప్రత్యేక ఆహ్వానం.
- పలువురు అభినందనలు.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండలం బందనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణకి అరుదైన గౌరవం దక్కింది. ఈ ఏడాది రిపబ్లిక్ డే పురస్కరించుకుని ఢిల్లీలో జరుగ నున్న గణతంత్ర దినోత్సవ పరేడ్లో పాల్గొనవలసిందిగా ప్రౌడ్ టు బి యాన్ ఇండియా (పీటీ బీఐ) నుంచి ఆహ్వానం అందింది. ఈ సంద ర్భంగా గొల్లపాలెంలో తిరుమల పంక్షన్ హాలులో స్థానిక విలేఖరులతో సమావేశం ఏర్పాటు చేసి విషయాన్ని తెలియజేశారు . ఈసందర్భంగా తిరుమల వేణి మాట్లాడుతూ కొన్నేళ్లుగా పేద ప్రజలకు తానూ, తన కుమారుడు జనసేన యువనేత,దేగల నాగేంద్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగేంద్ర ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్న సేవలు, పేద విద్యార్థులకు అందిస్తున్న సహాయ సహకారాలను పీటీబీఐ గుర్తించి తనకు ఈ అవకాశాన్ని కల్పించిందని పేర్కొన్నారు.. గణతంత్ర దినోత్సవ పరేడ్ని వీక్షించటంతో పాటు ప్రధాన మంత్రితో సమావేశంలోనూ, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్ర మంత్రులు జార్జి కురియన్, సురేష్ గోపిలతో అల్పాహార విందు లోనూ పాల్గొననున్నట్టు తెలిపారు. దేశవాప్తంగా సుమారు 250 మంది పాల్గొనే కార్యక్రమంలో మారుమూల గ్రామానికి చెందిన తనకు ఈ అరుదైన అవకాశం రావడం ఆనందంగా ఉందని తిరుమల వేణి పేర్కొన్నారు.విషయం తెలిసిన బందనపూడి గ్రామ ప్రజలు తోపాటు పలువురు ప్రశంసలు కురిపిస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఆడబిడ్డల రక్షణ, విద్యా వికాసమే ధ్యేయం

- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు
- బాలికా సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపు
- లింగ వివక్షను రూపుమాపి, ఆడపిల్లలను అద్భుత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచన



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

సమాజంలో బాలికల సంరక్షణ, వారి చదువు, ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. శనివారం నిడదవోలులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ బాలికా దినోత్సవ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. బాల బాలికల విషయంలో సమాజ దృక్పథంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆడపిల్లలను కాపాడుకోవడమే కాకుండా, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు, గురువులు మరియు సమాజంపై ఉందన్నారు. ఆడపిల్లలను అక్రమ రవాణా (చైల్డ్ ట్రాఫికింగ్), లైంగిక వేధింపుల నుండి కాపాడాల్సిన అవసరం ఉందని వివరించారు. వారి హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు, అధికారులు, రాజకీయ నాయకులు అందరూ భాగస్వాములే అని పేర్కొన్నారు.భ్రూణ హత్యలు అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోందని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని ఈ క్రమంలో స్కానింగ్ సెంటర్లపై ప్రభుత్వం నిరంతరం నిఘా ఉంచుతుందన్నారు. ఒకప్పుడు జనాభా నియంత్రణ గురించి మాట్లాడామని, కానీ నేడు దేశాభివృద్ధికి మానవ వనరుల అవసరం దృష్ట్యా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు లు జనాభా వృద్ధికి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఆడపిల్లల సంరక్షణ కోసం ఐసీడీఎస్, వైద్య శాఖ, ఉపాధి కల్పన సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వివక్షను పోగొట్టి, బాలికలకు సమాన అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.సరైన అవకాశాలు కల్పిస్తే మహిళలు అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తారని, నేటి విద్యార్థినులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.బాలికలను సురక్షిత వాతావరణంలో పెంచుతామని, వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తామని ఈ సందర్భంగా అందరూ ప్రతిజ్ఞ చేయాలని మంత్రి దుర్గేష్ కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు, ఐసీడీఎస్ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోలంకలలో 200 మందికి పంటి పరిక్షలు.

-పదివేల రూపాయలమందులు పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు ఆధ్వర్యంలో కోలంక సొసైటి ఆవరణలో నిర్వహించిన ఉచిత దంతవైద్య శిబిరాని అనూహ్యంగా స్పందన లభించింది .ద్రాక్షారామ భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ అధినేత డా.క్రాంతి కుమార్ చే జరిగిన దంత వైద్య పరిక్షలు మెగా దంత వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా పంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులకు ప్రజలకు దంత సంరక్షణపై అవగాన కల్పించడంతో పాటు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి సుమారు పది వేలు రూపాయలు విలువ అయిన మందులు, టూత్ పేస్టులు మౌత్ వాష్లు అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు బొండా వెంకన్న, గ్రామ టీడీపీ అధ్యక్షుడు దాట్ల బుచ్చి వెంకటపతి రాజు,రైతులు ,ప్రజలు,జనసేన నాయకులు, తెలుగుదేశం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - మండలంలోని రావులపాలెం గ్రామ పంచాయతీలో సోమవారం స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించి, అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 1 నుంచి గ్రామంలో స్వర్ణ రథం తిరుగుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి పొడి చెత్తను సేకరించి, దాని విలువకు గృహోపకరణాలు ఉదాహరణకు సబ్బులు, కొబ్బరి నూనె, షాంపూలు, బిస్కెట్లు తదితర వస్తువులు అందజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తదుపరి ఉపాధి హామీ పథకం గ్రామ సభకు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ ఎంపీడీఓలు వీరేషా, అమరనాథ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యదర్శి ప్రసాద్?తో పాటు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి ఇంటి నిర్మాణానికి జేకే సిటీ ట్రస్ట్ చైర్మన్ నిర్మాణ సామాగ్రి వితరణ.





ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు.

మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన కుటుంబానికి ఇంటి నిర్మాణ సామాగ్రిని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ పైపులు సిమెంట్ రేకులను శనివారం అందజేశారు. నిరుపేద కుటుంబం అయినా సోడే వీరయ్య కు ఆర్థికంగా ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మించుకునేందుకు వీలు పడకపోవడంతో జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ కు తనకు ఇంటి నిర్మాణానికి సహకరించాలని అభ్యర్థించడం జరిగింది. దానికి ఆయన వెంటనే స్పందించి ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు జాన్ సుందర్,అజీజ్,వినోద్. టిడిపి నాయకులు సిలం తమ్మయ్య వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పసుపులేటి సాల్మన్ రాజు, తదితరులు పాల్గొన్నారు

## పులిదుండి లూర్దుమేరీకి ఘన నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు మరియు మాజీ సర్పంచ్ పులిదుండి లూర్దుమేరీ కుటుంబాన్ని కొవ్వూరు నియోజకవర్గం వై.కా.పా సమన్వయకర్త తలారి వెంకట్రావు పరామర్శించారు. లూర్దు మేరీ తనయుడు నరేంద్ర బాబు మరియు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు ప్రక్కిలంక వైకాపా నాయకులు యాళ్ళ బాబురావు, సాయిస్ఫూర్తి సీఈవో గూడా విజయరాజు, గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీనివాస్, మేన్ని శేషు, గణేష్, రసూల్, రత్నబాబు, జగన్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మాజీమంత్రి కె ఎస్ జవహర్ 60 వ జన్మదిన వేడుకను 26వ తేదీ సోమవారం కొవ్వూరులోని ఆయన నివాస ప్రాంగణంలో అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా తెలుగు యువ త నాయకులు నామా సురేంద్ర కుమార్ తెలియజేశారు. ఈ శిబిరంలో వివిధ హాస్పిటల్ వివిధ విభాగాలకు చెందిన వైద్యులు హాజరవుతారని అవసరమైన వారికి ఉచితంగా టెస్టులు చేసి మందులు ఇవ్వడం జరుగుతుందని కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు మరియు తాళ్లపూడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సురేంద్ర కుమార్ తెలిపారు

# బ్లో అవుట్ బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ఓ.ఎన్.జి.సి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

జనవరి 5వ తేదీన ఇరుసుమండ గ్రామంలో సంభవించిన బ్లో అవుట్ బాధిత 6300 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ 10,000 చొప్పున ఓఎన్జిసి ఎక్స్ గ్రేషియా ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించి ఓఎన్జిసి ప్రకటించిన ఎక్స్ గ్రేషియా గురించి వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5వ తేదీన మామిడికుదురు మండలం ఇరుసుమండ గ్రామంలో ఓఎన్జిసి మోరి 5 బోరు బావిని డీప్ ఇండస్ట్రీస్ వారికి లీజుకు ఇవ్వగా వారు పెర్ఫరేషన్ చేస్తుండగా బోరుబావి నుండి ఉదయం 11:30 గంటలకు గ్యాస్ లీక్ కావడం అనంతరం 12:30 గంటలకు బ్లో అవుట్ మంటలు వ్యాపించి సుమారు నాలుగు గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిందని సురక్షిత ప్రాంతాలకు చేరుకొని మూడు రోజులపాటు పునరావసం పొందారని తెలిపారు. ఇరుసుమండ, గుబ్బల పాలెం, లక్కవరం, చింతలపల్లి గ్రామాలకు చెందిన బ్లో అవుట్ ప్రభావిత గ్రామాలకు చెందిన 6,300 కుటుంబాలు వద్ద ఓఎన్జిసి ప్రతినిధులు బ్యాంక్ అకౌంట్ వివరాలను సేకరించి ఫిబ్రవరి మొదటి వారంలో ఎక్ష గ్రేషియా వారి వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. జనవరి తొమ్మిదో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే చేసి బ్లో అవుట్ సంభవించిన తీరుతెన్నులను ప్రజా ప్రతినిధులను జిల్లా యంత్రాంగం ఓఎన్జిసి ప్రతినిధులను అడిగి తెలుసుకుని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను ప్రజా శ్రేయస్సు కోరి తీసుకోవాలని సూచించి ఉన్నారన్నారు. జరిగిన సంఘటన పట్ల పరిహారాలు అందించాలని ఓఎన్జిసి అధికారులకు సూచించిన మీదట ఈ యొక్క పరిహారాలను అందించడం జరుగుతుందన్నారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రసంగిస్తూ ఐదు లక్షలు వైద్య బీమా అందించాలని లక్కవరం గ్రామంలో ఉన్న 2.57 ఎకరాలు విస్తీర్ణంలో ఓఎన్జిసి బ్రాండ్ పేరిట మల్టీ స్పెషాలిటీ వంద పడకల ఆసుపత్రిని 60 గ్రామాల ప్రజలకు అనువుగా నిర్మించాలన్న అభ్యర్థనకు ఓఎన్జిసి అధికారులు



సానుకూలంగా స్పందించారన్నారు.జనవరి 5వ తేదీన జరిగిన సంఘటన పట్ల ఓఎన్జిసి బ్లో అవుట్ నియంత్రణ బృందం చాకచక్యంగా వ్యవహరించి ఐదు రోజులలో బోరుబావికి క్యాప్ బిగించడంతో ఈ 4 గ్రామాల ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారన్నారు. గ్యాస్ నిక్షేపాలు వెలికి తీస్తున్న బోరు బావులు మరియు, రీ ఓపెన్ పెర్ఫరేషన్ చేసేటప్పుడు ఆ యొక్క వివరాలను సమీపంలోని ప్రాంతాల వారికి ముందుగా తెలియ చేయడంతో పాటుగా ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ మెజర్మెంట్స్ తో అప్రమత్తం గా వ్యవహరించాలని అదేవిధంగా ప్రజాప్రతినిధులకు జిల్లా యంత్రాంగానికి కూడా ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంలో ఎక్స్ గ్రేషియా అందించడంలో కొంచెం జాప్యం జరిగిందని ఆయన అన్నారు. ఓఎన్జిసి రాజమండ్రి సెక్షన్ కార్యనిర్వాహక ఇంజనీర్ శాంతానోదాస్ మాట్లాడుతూ ఓఎన్జిసి చమురు సహజవాయువుల నిక్షేపాలను వెలికి తీసే సందర్భంలో సేఫ్టీ మెజర్మెంట్స్ పాటిస్తుందని ఇకపై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టిందన్నారు. క్రైసెస్ మేనేజ్మెంట్ బృందం ఎంతో చాకచక్యం గా ఇటువంటి సందర్భాలలో వ్యవహరించి మంటలను అదుపులోనికి తెచ్చిందన్నారు. ఇకపై పబ్లిక్ సెక్టార్ లో కార్యకలాపాలు నిర్వ హణ సందర్భంలో జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమన్వయంతో డ్రిల్లింగ్ ప్రక్రియలో ఉపద్రవాల సంభవించకుండా రక్షణ జాగ్రత్త చర్యలు కూడా పటిష్టమైన భద్రతా చర్యల నడుమ చమురు సహజ వాయు వుల వెలికితీత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మంచి కమిట్మెంట్ ప్రికాషన్స్ తో మానిటరింగ్ వ్యవస్థను చేపడతామని తెలిపారు.

# స్వచ్ఛ, పరిశుభ్ర అనంత సాధనే లక్ష్యం..

## నగరంలోని సూర్యనగర్ సర్కిల్ లో నిర్వహించిన బహిరంగ మలవిసర్జన రహిత అవగాహన కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి,

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని సూర్యనగర్ సర్కిల్ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బహిరంగ మలవిసర్జన రహిత ఓ డి ఎఫ్ అవగాహన కార్యక్రమం నిర్వహించగా, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల ఒక గొప్ప థీమ్ తో ఒక ఏడాదిలో పలు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. మనం రెగ్యులర్ గా ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించుకుంటున్నామని, కానీ ఈనెల సంక్రాంతి పండుగ వలన నాలుగవ శనివారం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈనెల స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర థీమ్ "జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర" అని తెలుపుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. శానిటేషన్ కార్మికులు సక్రమంగా గ్లోవ్స్, బూట్లు, జాకెట్ తదితర వాటిని వినియోగించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బహిరంగ మల మూత్ర విసర్జన చేయరాదని, పరిశుభ్ర అనంత, స్వచ్ఛ అనంత జిల్లాగా అందరూ సహకరించి కృషి చేయాలని కోరారు.



గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, వర్గీకరణ, డీ--స్లడ్జింగ్, పి పి ఈ కిట్ల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఐ హెచ్ హెచ్ ఎల్ లు, పబ్లిక్ టాయిలెట్లు, కమ్యూనిటీ టాయిలెట్ల నిర్వహణ మెరుగుపర్చడంతో పాటు, స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలన్నారు. అలాగే పారిశుధ్య కార్మికుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వచ్ఛత లక్ష్యాల సాధనకు శాఖల మధ్య సమన్వయంతో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం మేరకు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర దిశగా పలు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. టాయిలెట్లను సక్రమంగా వినియోగించుకుని బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే కొద్దిసేపటి క్రితం నవోదయ కాలనీలో ఒక గృహిణి తన ఇంటిలో చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి వాటిని సక్రమంగా డిస్పోస్ చేస్తున్నారని, అలాగే మిద్దె పైన ఓపెన్ ఆవరణలో రూఫ్ గార్డెన్ నిర్వహిస్తూ పలు మొక్కలు, కాయగూరలు, ఆకుకూరలు పండించుకుంటున్నారని అన్నారు. ఇదే స్ఫూర్తిగా అందరూ కొనసాగించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం వారి సారథ్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో పారిశుధ్యం మెరుగు పడేలా ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పలు థీమ్ లతో నిర్వహించుకుంటున్నామని అన్నారు. పొడి చెత్త తడి చెత్త విడివిడిగా ప్రతి ఒక్కరూ నిర్వహించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ బహిరంగ మల మూత్ర విసర్జన ఫ్రీ నగరంగా ప్రకటించామని, ఓడిఎఫ్ ప్లస్ గా మార్పు చెందడానికి చర్యలు తీసుకుంటున్నామని, నగర ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. సమావేశ అనంతరం ఎమ్మెల్యే, ఇంచార్జి జిల్లా కలెక్టర్, హాజరైన అధికారులు, ప్రజలచే స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చేయించారు. అనంతరం అక్కడే ఉన్న మరుగుదొడ్ల కాంప్లెక్స్ నిర్వహణ ఇంచార్జి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించి పారిశుధ్య నిర్వహణ పక్కాగ ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్.మూర్తి, రజక ఫెడరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, కార్పొరేటర్ బాల ఆంజనేయులు, ధర్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ నరసింహులు, నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా పిడి విశ్వజ్యోతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ శశికళ, నగర పాలక సంస్థ, మెప్మా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పన్నెండవ పిఆర్సీ కమీషన్ నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి చెల్లించాలి

## స్కూల్ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్

ప్రజాభూమి, ఎన్ పి కుంట



స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా జాయింట్ సెక్రటరీ విశ్వమోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంకర ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నందు మండల విద్యాశాఖాధికారి గోపాల్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యా రంగ అభివృద్ధికి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎపియస్టీఏ ముందుండాలని కోరారు. జిల్లా నాయకులు విశ్వమోహన్ రెడ్డి, శంకర మాట్లాడుతూ ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు టెట్ విషయంలో ఆందోళన చెందుతున్నారని టెట్ మినహాయింపు ఇచ్చి వారికి ఉపశమనం కలిగించాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి బోధనకు పరిమితం చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు ఆశించవచ్చునన్నారు. పన్నెండవ పిఆర్సీ కమీషన్ ను నియమించి ముప్పై శాతం మధ్యంతర భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఆర్ఎమ్టీలు మరియు యమ్ఆర్సీ సిబ్బందికి జీతాల పెంపుతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూర్తి చేయాలి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదిక పైన పూర్తి చేయడానికి ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల బడ్జెట్లో 50వేల కోట్లు కేటాయించాలనీ, విభజన హామీలను వెంటనే అమలు పరచాలన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని కొనసాగించాలని, అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి వరప్రసాది అయినా ఆర్డిటికీ ఎఫ్సీఆర్ఏ రెన్యువల్ చేయాలని, హంద్రీ-నీవా పనులలో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. శనివారం కడప నగరంలో బీసీ భవన్ నందు జరిగిన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ప్రాంతీయ సదస్సులో వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ ప్రాంతాలకు జరుగుతున్న అన్యాయంపై గ్రామ, గ్రామాన ప్రచారం నిర్వహించి, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కలెక్టర్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫౌండర్, ప్రెసిడెంట్ విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి తులసి రెడ్డి, సామాజిక ఉద్యమకారుడు రామచంద్రయ్య, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి డాక్టర్ శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు కేవీ రమణ, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఆకుతోటపల్లి గంటల నారాయణరెడ్డి, రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజా దర్బార్ ఎమ్మెల్యే

ప్రజాభూమి, ఎన్ పి కుంట



ప్రజల సమస్య పరిష్కారం కోసం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు అందులో భాగంగా ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరింప చేయాలని అధికారులకు తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మరిమాను అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ చూపుతున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. మర్రిమానులో రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిఉత్సవాలను రెట్టింపు స్థాయిలో జరిగేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తిమ్మ తిమ్మ మరిమానులో గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రజా దర్బార్లో ప్రజలనుంచి వచ్చిన అర్జీలను తక్షణం పరిష్కరించేందుకు చొరవ చూపాలని తాహసిల్దార్ దేహవేందర్ నాయక్ కు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి నాయకులు పాల్గొన్నారు

# ప్రజలను కూటమి ప్రభుత్వం ఎలా మోసం చేస్తుందో అర్థమయ్యేలా ప్రజలకు తెలియజేయండి..

## వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్

## ధర్మవరం 7వ వార్డులో వైసిపి అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణం 7వ వార్డు శివానగర్ లో శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ శనివారం వైసిపి నాయకులతో కార్యకర్తలు శనివారం సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు నీళ్లూరు ప్రకాష్ వార్డ్ ఇంచార్జ్ గడ్డం రంగా ఆధ్వర్యంలో అనుబంధ విభాగాలు మరియు వార్డు వైఎస్ఆర్సిపి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచనలు మేరకు ధర్మవరంలోని వార్డులో వైసీపీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలను కూటమి ప్రభుత్వం ఎలా మోసం చేస్తుందో అర్థమయ్యేలా ప్రతి ఒక్కరికి తెలియపరచాలన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకుంటూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుందన్నారు.



ప్రతి వైఎస్ఆర్సిపి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. అదే విధంగా కార్యకర్తలు కూడా ధైర్యంగా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు శివానగర్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అయోమయంలో రైల్వేరోడ్డు వాసులు...!

## -కొలతలు వ్యత్యాసంపై ఆందోళన -70 అడుగుల రహదారికే కట్టుబడి ఉన్నాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ప్రధాన రహదారిగా ఉంటున్న రైల్వే రోడ్డు విస్తరణకు ప్రారంభం నుండి ఏదో ఒక విధంగా అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. ఇటీవల అన్ని అడ్డంకులను అధిగమించి భవన సముదాయాలను తొలగించి నూతన రహదారి నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు భూమిపూజ కూడా చేశారు. అయితే తాజాగా స్థానిక రైల్వే రోడ్డు నివాసికులు గతంలో పేర్కొన్న కొలతల కంటే ప్రస్తుతం విధించిన కొలతలు వ్యత్యాసంగా ఉన్నాయని, ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని శనివారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు ఆయా వినతి పత్రాలను ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో పాటు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర ఉన్నతాధికారులకు పంపినట్లు పేర్కొన్నారు. సందర్భంగా రైల్వే రోడ్డు నివాసికులు మాట్లాడుతూ, గతంలో మున్సిపల్ అధికారులు తమ వద్దకు వచ్చి ఈ రహదారిని 70 అడుగులకు వెడల్పు చేస్తున్నట్లు చెప్పడంతో పట్టణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తామందరూ అందుకు అంగీకరించడం జరిగిందన్నారు. అయితే మున్సిపల్ అధికారులు ఎక్కడి వరకు రహదారిని వెడల్పు చేస్తున్నట్లు ఎలాంటి మార్కింగ్ ఇవ్వలేదన్నారు. అయితే ఏడాది తర్వాత అధికారులు మార్కింగ్ ఇవ్వడంతో అందుకు అనుగుణంగా తాము తమ భవంతులను కూల్చి నిర్మాణాలు చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఆరు నెలల తర్వాత అధికారులు కొలతలు వేసి హెవీ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికి సుమారు 40 సార్లు కొలతలు వేసినప్పటికీ ఒక్కసారి కూడా మురికి కాలువ నిర్మాణానికి కొలతలు వేయలేదన్నారు. దీంతో అధికారులు ఇచ్చిన కొలతల మేరకు భవన నిర్మాణాలను చేసుకున్నట్లు తెలిపారు. అయితే తాజాగా ప్రస్తుత కమిషనర్ గతంలో వేసిన కొలతలు సక్రమంగా లేవని, మరోసారి కొలతలు వేస్తుండటంతో తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. కమిషనర్లు మారినప్పుడల్లా కొత్తగా కొలతలు విధిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోయారు. తామందరూ గతంలో పేర్కొన్న విధంగా 70 అడుగుల రహదారికి కట్టుబడి ఉన్నామని, తమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రహదారి విస్తరణ చేపట్టాలని రైల్వే రోడ్డు వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# దూదేకుల/నూర్బాష్ ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం నగరంలోని కళ్యాణ్ దుర్గం రోడ్డు పరిటాల రవి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న దూదేకుల భవన్ నందు దూదేకుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పీర్ మొహమ్మద్ (బుజ్జీ), సంఘ అధికార ప్రతినిధి ఉమర్ ముక్తార్ పాల్గొనున్నారు. సంఘ నాయకులు కనుముక్కల కాశీం, నారాయణపురం మాబు సాబ్, బిఎస్ఎన్ఎల్ హుస్సేన్, మొదలగువారు మాట్లాడుతూ దూదేకుల సమాజానికి ఎనలేని సేవలు అందించి, దిశనిర్దేశం చేసి సమాజానికి ఒక ఐకాన్?గా నిలిచిన మాజీ జడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతున్న యువ కెరటం, సంఘం అధికార ప్రతినిధి డా. ఉమర్ ముక్తార్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మొహమ్మద్ (బుజ్జి) సంఘానికి ఎంతోకలంగా సేవలందిస్తూ, ఆయన పర్యవేక్షణ లో దూదేకుల ఐక్యవేదిక -- రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించబడుచున్నదన్నారు. సమావేశ ప్రధాన ఉద్దేశ్యాలు దూదేకుల వారు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ, సమస్యలపై సమగ్ర చర్చ, భవిష్యత్ కార్యాచరణకు స్పష్టమైన ప్రణాళిక రూపొందించడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో పెండింగ్?లో ఉన్న కుల సంబంధిత సమస్యల పరిష్కార దిశగా ముందడుగులు వేయడం, సమస్యల శాశ్వత పరిష్కారానికి అన్ని కుల సంఘాల నాయకులు ఐకమత్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని జిల్లాల కమిటీలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు తప్పనిసరిగా హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# 1 నుండి పెరగనున్న మార్కెట్ విలువ

## -గృహాలకు 10 శాతం, వాణిజ్య భవనాలకు 5% శాతం పెంపు

## -సమాచారం కోరిన సబ్ రిజిస్టర్ కార్యాలయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి హిందూపురం మున్సిపాలిటీ లో మార్కెట్ విలువ పెరగనుంది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు సబ్ రిజిస్టర్ కార్యాలయం అధికారులు ఈ మేరకు సమాచారాన్ని మున్సిపల్ అధికారులకు చేరవేశారు. పెరగనున్న మార్కెట్ విలువ ఫిబ్రవరి 1వ తేదీ నుండి అమలులోకి వస్తుందని స్థానిక జాయింట్ సబ్ రిజిస్టర్ భాగ్యశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ నిబంధన మేరకు మున్సిపాలిటీలో గృహాలకు 10 శాతం, వాణిజ్య భవనాలకు ఐదు శాతం విలువ పెరగనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వాణిజ్య భవనాలు, గృహాలకు సంబంధించిన డోర్ నంబర్ల సమాచారాన్ని అందజేయాలని సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు మున్సిపల్ అధికారులను కోరారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఫిబ్రవరి 1వ తేదీ నుండి నూతన మార్కెట్ విలువ అమలులోకి వచ్చేలా మార్గదర్శకాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా రిజిస్ట్రార్, పుట్టపర్తి, రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ కొత్తగా సృష్టించబడిన వాణిజ్య/పారిశ్రామిక డోర్ నంబర్లు, కొత్తగా చేర్చబడిన వార్డులు/బ్లాక్?ల వివరాలను అందజేయాలని సబ్ రిజిస్టర్ అధికారులు కోరారు. మార్కెట్ విలువ సవరణలో చేర్చడం కోసం ఆయా వివరాలను సాధ్యమైనంత త్వరగా మున్సిపల్ అధికారులు అందజేయాలని సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారులు కోరారు.

# రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

## -భర్తకు తీవ్రగాయాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వైద్య చికిత్సల కోసం కర్ణాటక నుండి హిందూపురం కు వచ్చిన దంపతుల్లో భార్య మృతి చెందగా భర్త కొట్టుమిట్టాడుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక గౌరీబిదనూరు తాలూకా దొర్లకుంట గ్రామానికి చెందిన నరసింహప్ప, తన భార్య రత్నమ్మతో కలిసి ద్విచక్ర వాహనంపై హిందూపురానికి వైద్య చికిత్స నిమిత్తం వచ్చారు. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తుండగా హిందూపురం మున్సిపల్ కార్యాలయం సమీపంలో ముందు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఈచర్ వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిందపడిన రత్నమ్మకు తీవ్ర గాయాలై ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన భర్త నరసింహప్పను స్థానికులు హుటాహుటిన హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో ఆయన మెరుగైన చికిత్సల కోసం వైద్యులు రెఫర్ చేశారు. ఈ మేరకు రత్నమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా గత కొద్ది రోజులుగా రైల్వే రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా మున్సిపల్ కార్యాలయం రహదారి రద్దీ ఎక్కువగా ఉంటోంది. ఈ ప్రాంతంలో రహదారికి ఇరువైపులా అనధికారికంగా వాహనాలు పార్క్ చేయడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలు గాలికి వదిలేయడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడుతున్నారు.

# టెట్ రద్దు కోసం ఫిబ్రవరి 5న చలో ఢిల్లీ : ఎస్ టి యు

ప్రజాభూమి, ఎన్ పి కుంట

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏఐజాక్టో ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు గజ్జల హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఇన్సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, దేశవ్యాప్తంగా జిపిఎస్ యుపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జాతీయ విద్యా విధానంలోని లోపాలను సవరించాలని, ఎన్సీఈఆర్టీ సిలబస్ కు ప్రాధాన్యత ఇచ్చి మాతృభాషలో బోధన జరగాలని, పాఠశాలల విలీన ప్రక్రియ ఆపాలని, భోదనేతర కార్యక్రమాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ నాయక్ , రాష్ట్ర కౌన్సిలర్ జవహర్, మండల అధ్యక్షులు ధనంజయ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షుడు రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు,వీర మహేశ్వర,సుధాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, పర్వత రెడ్డి, శంకర్, రాజశేఖర్, శ్రీనివాసులు, వెంకట్రాం రెడ్డి, రెడ్డప్ప, లాలూ సబ్, సుదర్శన్ గోపాల్, శివకుమార్, శ్రవంతి, సీతారత్నం, జ్యోతి, రుక్షాన,వనజ,అనిత, లక్ష్మీ దేవమ్మ, భారతి, సాయి లీల, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు



# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో పరిసరాలు శుభ్రం






ప్రజాభూమి, సిద్ధవటం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, గ్రామాలు ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ నిర్వహిస్తోంది. అందులో భాగంగా శనివారం సిద్ధవటం మండలం ఏపీఎస్పీ, పోలీస్ పటాలయం, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో, విద్యార్థులు పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వంటి వ్యర్థ పదార్థాలను తొలగించారు. ఈ సందర్భంగా విద్యా కమిటీ కో ఆప్షన్ మెంబర్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించి మన పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వంటి పదార్థాలు తొలగింపు చేపట్టేందుకు ఆయన తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని అన్నారు. దీనివలన పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు పరిసర ప్రాంతాల్లో ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు సులభంగా ఉంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు ఏర్పాటు చేశారని, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని పరిసర ప్రాంతాల్లో ఉన్న మొక్కలు పూర్తిగా తొలగింపు చేపట్టడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ఆవరణం చుట్టూ కాంపౌండ్, గోడ నిర్మాణం కొరకు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లి నిర్మాణ పనులు చేపట్టిందుకు కృషి చేస్తామని తెలిపారు. స్కూల్ హెడ్మాస్టర్ పోతులూరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నామని స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్కూల్ పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు తొలగింపు చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల మండలంలో సమస్యల పరిష్కారమే అజెండా పోరుమామిళ్ల

ప్రజాభూమి పోరుమామిళ్ల :

మండల సర్వసభ్య సమావేశం తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని క్ష్మ శక్తి భవన్‌లో నిర్వహించబడింది. వైస్ ఎంపీపీ సి.బాషా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకాగా, ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉండాలని, మిగిలిన కాలంలో ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొంటూ, పార్టీలకు, వర్గాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మండలంలో రెవెన్యూ, మండల పరిషత్, విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర శాఖల పనితీరుపై సమీక్ష జరిపి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా ఆరా తీశారు. చేపట్టవలసిన అభివృద్ధి పనులను అధికారులు నివేదికల రూపంలో సిద్ధం చేసి, ప్రాధాన్యత క్రమంలో నిధులు మంజూరు చేయించుకుని అమలు చేయాలని సూచించారు. అన్ని గ్రామాలలో పారిశుధ్యం మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పులివీడు వద్ద మినీ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయ్యాయని పేర్కొంటూ, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రైతులకు ఇన్పుట్ విత్తనాలు, స్టోరేజ్ రూములు, కోల్డ్ స్టోరేజ్ వంటి సౌకర్యాలు కల్పించి, బద్వేల్‌లోని పెద్ద రైతు బజారుకు ఏమాత్రం తీసిపోని విధంగా ఈ మినీ మార్కెట్ యార్డ్‌ను అభివృద్ధి చేసి నాలుగు మండలాల రైతులకు ఉపయోగపడేలా చూడాలని తెలిపారు. అందుకు సమాధానంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ మాట్లాడుదా త్వరలోనే సంబంధిత అధికారులను నాయకులు సంప్రదించి మినీ మార్కెట్ పూర్ణ విలలో ప్రారంభిస్తామని ఆమె తెలియజేశారు. అలాగే రంగసముద్రం పంచాయతీలోని





జగనన్న కాలనీకి వెళ్లే రహదారి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల అవసరాల కోసం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆటంకాలు కలగకుండా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను కోరారు. ఏప్రిల్ నెలతో గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ముందస్తుగా నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచులందరినీ ఘనంగా సన్మానించి శాలువాలు, జ్ఞాపికలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే సాధ్యమని, ప్రభుత్వాల సహకారం లేకుండా రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల అభివృద్ధి కష్టమని తెలిపారు. కొంతమంది అధికారులు అధికారంలో ఉన్న ప్రభుత్వానికే పరిమితమై పనిచేయడం వల్ల ప్రజాప్రతినిధులకు విలువ తగ్గుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ, మండల స్థాయి ప్రజాప్రతినిధులను గౌరవిస్తూ పార్టీలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పనిచేసే అధికారులు ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించి మంచి పేరు సంపాదించుకోవాలని హితవు పలుకుతూ, రెవెన్యూ భూములు ప్రభుత్వ అధీనంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని, అలాగే మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న ఏరియా సమస్యలు, భూ సంబంధిత సమస్యలను అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి ఆన్‌లైన్ విధానం ద్వారా వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, మండల ఎంపీటీసీలు, మండల సర్పంచులు, పలు శాఖ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు నుండి బాకారపేట కి నూతన రైలు మార్గం ఏర్పాటు చెయ్యాలి మాజీ ఆప్కాస్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

గిద్దలూరు నుండి బాకరపేట కి నూతన రైలు మార్గం నిర్మించాలని మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్, వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ రైలు మార్గం పోరుమామిళ్ల, బద్వేల్, సిద్ధవటం పరిసర ప్రాంత ప్రజలకు ఉపయోగం పడడమే కాకుండా అభివృద్ధికి దోహద పడుతుంది అన్నారు. అలాగే విజయవాడ నుండి తిరుపతి చేరుకోవాలి అంటే ఈ మార్గం ప్రత్యామ్నాయం ఉంటుంది అన్నారు.సరుకు రవాణాకి కూడా ఈ మార్గం ఎంతో ఉపయోగం అవుతుంది అన్నారు. చాలా సంవత్సరాలనుండి సర్వేకి పరిమితం అయిన ఈ ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకొని వెళ్లాలని కూటమి ప్రభుత్వంని కోరారు. ఈ ప్రాంతాలలో రైలు మార్గం ఏర్పడితే ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందన్నారు. అందుకు పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు రావాలని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

## జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కడప మై భారత్ కేంద్ర సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి, శైలజ,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా వ్యాయామ ఉపాధ్యాయులు, బాలికలకు చెస్,హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, వాలీబా ల్ నెట్ తో కూడిన తదితర క్రీడా సామాగ్రిని శనివా రం పాఠశాలలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక ఎదిగితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అని,బాలికల అభివృద్ధి, ఎదుగుదల అవ్వాలి అంటే చదువుతో పాటు క్రీడలలో రాణించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## సినీ నిర్మాత బండ్ల గణేష్‌ను కలిసిన పులివెందుల టీడీపీ నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన తిరుమల సంకల్ప పాదయాత్రకు మద్దతు పెరుగుతోంది.ఈ క్రమంలో పులివెందులకు చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వైవి మల్లికార్జున రెడ్డి , కాంబల్లి గంగాధర్ రెడ్డి శనివారం ఆయనను కలిశారు. బండ్ల గణేష్ పాదయాత్రకు సంఘీభావంగా వారు కూడా యాత్రలో పాల్గొని ఉత్సాహపరి చారు. దైవ దర్శనం కోసం చేస్తున్న ఈ సంకల్పం దిగ్విజయంగా పూర్తి కావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



## జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు- బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

సమాజంలో బాలికలు విద్యను పొందడం ద్వారా మరియు సమాజంలో సమాన భాగస్వామ్యం ద్వారా ప్రతి బాలిక హక్కులను పరిరక్షించాలనే మన సమిష్టి ప్రతిజ్ఞను ఈ రోజు పునరుద్ఘాటిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వం వికసిత్ భారత్ నిర్మాణంలో బాలికలు మరియు మహిళల పాత్రను బలోపేతం చేసే కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతూనే ఉంటుంది అని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ పేర్కొన్నారు.

## ఉచిత గుండె, కంటి ,దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని సి.ఎస్.ఐ. చర్చి గ్రౌండ్‌లో జనవరి 27వ తేదీ మంగళవారం నిర్వహించే ఉచిత గుండె, కంటి ,దంత, వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, మదర్ తెరిసా హ్యూమానిటీ అవార్డు గ్రహీత, కేపీ ఫౌండేషన్, యూ.సి.పి.ఐ.సి చైర్మన్ డాక్టర్ కోలాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా ఆయన శనివారం విలేకరులతో ఆయన కార్యా లయంలో మాట్లాడుతూ 27వ తేదీ మంగళవారం నిర్వహించే ఈ ఉచిత శిబిరం కులాలకు, మతాల కు, అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని, గుండె, కంటి, దంత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నా రు. గుండెలో నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగుట, చేతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపులు రావడం, చెమటలు పట్టడం వంటి సమస్యలకు ఉచితంగా చూడడం జరుగుతుందన్నారు. 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకుఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, టుడి ఏకో, చేయనున్నారు. అలాగే అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని యుసిపిఐసి యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డును శుభ్రంగా ఉంచాలి




ప్రజాభూమి, పులివెందుల

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డును శుభ్రంగా ఉంచాలి అని మున్సిపల్ చైర్మన్ డా వరప్రసాద్ అన్నారు. శనివారం మున్సిపల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జనవరి నెల థీమ్ జీరో–గ్యాప్ శానిటేషన్ కార్యక్రమం మునిసి పల్ కమీషనర్ సురేష్ బాబు అద్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ వరప్రసాద్, ట్రాఫిక్ సిఐ హాజీవలి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, అలాగే పట్టణం లోని ప్రతి వార్డులో ఉన్న ప్రతి వీధిని పారిశుద్ధ కార్మికులు శుభ్రపరుస్తూ ఉండాలన్నారు. పులివెం దుల పురపాలక సంఘం పరిధిలో జరిగే ఘన ద్రవ్య వ్యర్థాల నిర్వహన, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, ప్రతి సంవత్సరానికి సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ , కమ్యూనిటీ టాయిలెట్ల వినియోగం, బహిరంగ మలమూత్ర విసర్జన నిషేధం మరియు పారిశుద్ధ్య కార్మికుల సంరక్షణ, వారికి అందించవ లసిన సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిం చారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఆడపిల్ల తమ హక్కులను తెలుసుకోవాలి




ప్రజాభూమి, సిద్దవటం

ఇప్పుడున్న సమాజంలో ఆడపిల్లలు ఉన్నత విద్యను, పొందితేనే తమ హక్కులు సాధించవచ్చు అని ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటంలో శనివారం విద్యార్దిణులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆడపిల్లల హక్కుల గురించి వారిలో చైతన్యం కల్పించేందుకు ర్యాలీ నిర్వహించామని బాలికలకు 18సంవత్సరాలు పూర్తి అయ్యాక వివాహం చేయాలని చిన్న వయసులో ఆడపిల్లలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని, వారి హక్కుల కొరకై, చైతన్యం కల్పించేందుకు ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో ఏవో సోమశేఖర్, ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, డిప్యూటీ ఎంపీడీవో, రవీంద్రవర్మ అంగన్వాడి సూపర్వైజర్, వరలక్ష్మి, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం



ప్రజాభూమి,పులివెందుల

శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో మాఘమాసం సందర్భంగా ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మొదటిరోజు ఆలయ అర్చకులు



బసవరాజు, మఠం రుద్ర, యోగానంద స్వాములు ఆలయంలో గణపతి పూజ, స్వామి వారికి పంచామృత సుగంధ ద్రవ సహిత మహా రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యే కంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలతో కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకిం చారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ గ్రామోత్సవంలో ముత్తయిదువులు కలశాలు చేత పట్టి భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవంలో పాల్గొన్నారు అలాగే వీరభద్ర స్వామి వేషాధారణ, అఘోరి వేషధారణలు,కోలాటాలు పలువురిని ఆకట్టుకు న్నాయి.ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడు తూ ప్రతి ఏటా మాఘ మాసంలో శ్రీ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. నేడు ఆలయంలో మహా కుంభ నివేదన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కాయ,కర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకోవాలని ఆయన కోరారు.

### వీరభద్రుడిని దర్శించుకున్న వైయస్ మనోహర్ రెడ్డి

వీరభద్ర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవానికి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళిలు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ముందుగా ఆలయ చైర్మన్ గురు ప్రసాద్ వారిని ఆహ్వానించి దుశ్యాలవ,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు బసవరాజు స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## చివరి ఎకరా వరకు సాగునీరే అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### లింగాల కాలువను పరిశీలించిన మారెడ్డి జోగిరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల పరిధిలోని కుడి కాలువ ను క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. కాలువ గట్ల బలహీనత వల్ల ఏర్పడుతున్న లీకేజీలు , నీటి వృథా సమస్యను ఆయన అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగాకాలువ గట్లకు పడు తున్న గండ్ల వల్ల సాగునీరు వృథాగా పోతుండటాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన, వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని అధికారుల ను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక రైతులు లీకేజీల వల్ల నీటి ఒత్తిడి తగ్గి సాగునీరు అందడం లేదనే విషయాన్ని గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుష్పాలతో డ్రైవర్లకు స్వాగతం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

డ్రైవరన్నా.. నీకు సలాం.. అందుకో ఈ పుష్పాలు అంటూ డ్రైవర్లకు బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కడపజిల్లా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా డ్రైవర్ల కు కండక్టర్లకి పుష్పములు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎన్నిబాధలున్నా, సమస్యలు ఉన్నా వాటన్నింటినీ పక్కనబెట్టి తనను నమ్ముకుని ప్రయాణంచేస్తు న్న ప్రయాణికుల భద్రత కోసం కన్ను ఆర్పకుంకుండా వాహనాన్ని నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేడ్రైవ రన్నకు చేతులు జోడించిపూజించాలన్నారు.తగుసూచనలు, సలహాలు తమ సందేశం ద్వారా తెలియజేస్తూ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించా రు. ఈకార్యక్రమంలో సుమారు 20 మంది ఆర్టీసీ ఉద్యోగులు,ఆర్టీసీ కంట్రోలర్ జమాల్ బాషా,డ్రైవర్ లు, కండక్టర్ లు పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మిక సమస్యల పై 28వ తేదీ జరిగే ధర్నాను జయప్రదం చేయండి-సిఐటియు ఆందోళన

## కరపత్రం ఆవిష్కరించిన యూనియన్ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్
స్విమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని శనివారం ఉదయం యశోద నగర్‌లోని సిఐటియు కార్యాలయంలో స్విమ్స్ కార్మిక సమస్యల పై ముద్రించిన కరపత్రాలను యూనియన్ నేతలు ఆవిష్కరించడం జరిగింది. ఈ నెల 28వ తేదీ ఉదయం 8 గంటలకు స్విమ్స్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కరపత్ర ఆవిష్కరణ అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం, స్విమ్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.వేణుగోపాల్ మాట్లాడుతూ..గత ఏడాది జూన్‌లో జరిగిన కార్మికుల పోరాటం అనంతరం టీటీడీ యాజమాన్యం స్విమ్స్ యాజమాన్యం సంయుక్తంగా మూడు నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా..నేటికీ ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. గత ఏడాది ఇచ్చిన హామీలకు ఏడు నెలలు పూర్తి కావస్తున్న నేటికీ సమస్యలు పరిష్కారం కాకపోవడం దారుణమన్నారు. స్విమ్స్ అధికారులు టీటీడీ అధికారుల పై టీటీడీ అధికారులు స్విమ్స్ యాజమాన్యం పై బాధ్యత మోపుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప, వెయ్యి మందికి పైగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడం లేదని దుయ్యబట్టారు. వెయ్యి మంది కార్మికులు గత అనేక సంవత్సరాలుగా తమ సమస్యలను అధికారులకు, ప్రభుత్వాలకు, ప్రజాప్రతినిధులకు పదేపదే చెబుతున్నా ఇప్పటికీ పరిష్కారం కాని పరిస్థితి ఎందుకు కొనసాగుతోందని ప్రశ్నించారు. శానిటేషన్ పేరును తొలగించి వేతనాలు పెంచుతామని, ఉన్న కార్మికులందరినీ లక్ష్మీ శ్రీనివాస మాన్‌పవర్ కార్పొరేషన్‌లో విలీనం చేస్తామని, సమ్మె సమయంలో పెట్టిన డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తామని యాజమాన్యం అంగీకరించి కూడా వాటిని అమలు చేయకపోవడం వల్లే సమ్మె నోటీసు ఇవ్వాల్సి వచ్చిందని తెలిపారు. సమ్మెలోకి వెళ్లేందుకు 22వ తేదీ నుంచే అన్ని రకాల అధికారాలు ఉన్నప్పటికీ, ఆసుపత్రికి ప్రతిరోజూ అనేక మంది రోగులు వచ్చే పరిస్థితుల్లో కార్మికులందరూ సమ్మెలోకి వెళ్తే రోగులు ఇబ్బంది పడతారన్న దృష్ట్యా మరో వారం రోజుల పాటు సమ్మెను వాయిదా వేసి చర్చల ద్వారానే సానుకూలంగా సమస్యలు పరిష్కరించుకోవాలనే ఉద్దేశంతో కార్మికులు ఓపిక పట్టారని చెప్పారు. కార్మికుల ఈ ఓపికను యాజమాన్యం బలహీనతగా భావించడం సరైనది కాదని హెచ్చరించారు. ఈ సమస్యల పరిష్కారానికై ఈ నెల 28వ తేదీ స్విమ్స్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.బుజ్జి, ఎన్. మాధవ్, స్విమ్స్ కార్మికులు రవి, సూరి, మారి ముత్తు, మునికృష్ణ, మునేంద్ర తదితరులు పాల్గొన్నారు...

# రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శిగా వల్లేటిభాను కుమార్ రెడ్డి -చెవిరెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శిగా రామచంద్రపురం మండలం సి. రామాపురం గ్రామానికి చెందిన జడ్పిటిసి వల్లేటి ఢిల్లీ రాణి భర్త వల్లేటి భాను కుమార్ రెడ్డినీ నియమిస్తూ వైకాపా కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా శనివారం తుమ్మలగుంట లోని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్వగృహమునందు పార్టీలో ఇంతటి సముచిత స్థానాన్ని కల్పించినందుకు వల్లేటి భాను కుమార్ రెడ్డి చంద్రగిరి వైకాపా పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరిలో పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని భాను కుమార్ రెడ్డి వెల్లడించారు. ఆ తరువాత తిరుపతి రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు మునీశ్వర్ రెడ్డితో పాటు ఆర్సీ పురం, తిరుపతి రూరల్ మండలాలకు చెందిన పలువురు నేతలు రాష్ట్ర పార్టీ పదవి పొందిన వల్లేటి భాను కుమార్ రెడ్డికి పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# పేదవాడికి అండగా మన ప్రభుత్వం

## నేరుగా లబ్ధిదారుల గడపకే ముఖ్యమంత్రి సహాయ నిధి





ప్రజభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్
తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ అభివృద్ధి మరియు అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తూ..వెంకటగిరి పట్టణములోని వివిధ వార్డుల్లో పలు ప్రాంతాల్లో లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అనారోగ్య కారణాలతో ఇబ్బంది పడుతూ.. వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు మంజూరైన సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి లబ్ధిదారుల సభ్యులకు అందజేసిన శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ. మన ప్రభుత్వం ప్రతి రూపాయి నేరుగా బాధితులకు అందేలా చూస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి వైద్యం, విద్య మరియు సంక్షేమం అందేలా నిరంతరం శ్రమిస్తాం. బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. భవిష్యత్తులో కూడా ఏ ఆపద వచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చాం. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, మాజీ ఏఎంసీ ఛైర్మెన్, పట్టణ సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, జనసేన పట్టణ అధ్యక్షులు మహిళా నాయకురాలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన కార్యక్రమం

## ఆరోగ్య అధికారి, డి ఎన్ వెంకటేశ్వర్లు



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వహించే జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించ బడింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు కలిసి యుక్తవయసు బాలికలకు పోషకాహారం ఆరోగ్యం ఋతుస్రావ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు బాల్యవివాహాల నిరోధ చట్టం లింగ వివక్ష నిర్ధారణ చట్టం వంటి అంశాల పై అవగాహన కల్పించారు. ఆడ బిడ్డలను బ్రతకనివ్వాలి చదువు కోనివ్వాలి అనే నినాదంతో బాలికలకు విద్య ఆరోగ్యం ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య అధికారి డి.ఎన్ వెంకటేశులు నేర్పాకోట యానాది కాలనీలో యుక్తవయసు బాలికలు బాలురు ప్రజలకు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు మాతృ మరణాలు శిశు మరణాల పై వివరించారు. లింగ వివక్ష నిర్ధారణ చట్టం బాల్యవివాహాల నిరోధ చట్టం గురించి తెలియజేస్తూ బాలికలు శారీరకంగా మానసికంగా ఆర్థికంగా పూర్తిగా ఎదిగిన తరువాత మాత్రమే వివాహం చేసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది టీచర్లు పాల్గొన్నారు...

# దువ్వూరు సాయి మౌళి రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినధి – చిట్టమూరు
తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం మల్లాం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి దువ్వూరు భారతమ్మ కుమారుడు చిట్టమూరు మండల తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు దువ్వూరు సాయి మౌళి రెడ్డి పుట్టినరోజు వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు దువ్వూరు సాయి మౌలి రెడ్డిని శాలువతో పూలమాలతో సత్కారం చేశారు.అనంతరం జన్మదినాన్ని పురస్కరించుకుని 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్యాడ్లు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మరియు మాజీ జడ్పిటిసి సభ్యులు దువ్వూరు భారతమ్మ, తెదేపా, దువ్వూరు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అసంపూర్తిగా ఉన్న తుడా మాస్టర్ ప్లాన్ రోడ్డును నిర్మించండి - సిపిఎం ఆందోళన

## - స్థానికుల ఆధ్వర్యంలో తుడా చైర్మన్ కు వినతి పత్రం



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్
తిరుపతి నగరంలోని ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కాలేజీ మాస్టర్ ప్లాన్ రోడ్డు కేశవాయన గుంట వివేకానంద విగ్రహం నుండి అసంపూర్తిగా ఉన్న రోడ్డును బెంగళూరు బైపాస్ రోడ్డు వరకు నిర్మాణం కొరకు శనివారం తిరుపతి రూరల్ లోని నాలుగు పంచాయతీలకు చెందిన మహిళలు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఆధ్వర్యంలో తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు చైర్మన్ తో మాట్లాడుతూ.. తిరుపతి నగరం స్మార్ట్ సిటీ గా అభివృద్ధి చెందుతుంది. వందల కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పార్కులు, స్టేడియంలు, ఆర్ట్ థియేటర్, అనేక అభివృద్ధి కార్యక్రమాలను స్మార్ట్ సిటీ కార్పొరేషన్ పరిధిలో చేపడుతున్నారు. తిరుపతి నగర శివారులో ఉన్నటువంటి అనేక పంచాయతీలు కనీస రోడ్లు, కాలువలు, తాగునీరు లేక ప్రజలు అల్లాడుతున్నారు. వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. తిరుపతి నగర శివారు పంచాయతీల పరిధిలో ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రజలకు సౌకర్యంగా ఉండాలని గతంలో తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ తుడా, మాస్టర్ ప్లాన్ రోడ్లను ప్రకటిస్తూ ఈ మేరకు 60 అడుగుల వెడల్పుతో రోడ్లు సర్వే చేసి, ఇరువైపులా సిమెంట్ దిమ్మెను ఏర్పాటు చేసి ఎటువంటి ఆక్రమణలకు అవకాశం లేకుండా రోడ్లు వస్తున్నట్లు హడావిడి చేశారు. దీంతో వేలాది మంది తుడా మాస్టర్ ప్లాన్ రోడ్డు ఉందని ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్న వారికి చుక్కెదురైంది. భూములు కోల్పోతున్న ప్లాట్లు కలిగిన వారికి తుడా పరిహారం చెల్లించకపోవడంతో వారు రోడ్డుకు అడ్డంగా గోడలు కడుతూ..శాశ్వత నిర్మాణాలు చేపడుతున్న తుడా అధికారులు కానీ పంచాయతీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. తిరుపతి నగరంలోని ఎస్.జి.ఎస్ కాలేజీ రోడ్డు, కేశవాయన గుంట వివేకానంద ఆర్చి నుండి బెంగళూరు బైపాస్ రోడ్ ను కలుపుతూ గతంలో 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు తుడా ప్రతిపాదించింది. ఇరు వైపుల 60 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్ అని సిమెంట్ దిమ్మెలు నిర్మించి రోడ్డు చూపారు. దీంతో తిరుపతి రూరల్ పరిధిలోని అవిలాల, సాయి నగర్, శ్రీనివాసపురం, ఓటేరు పంచాయతీల పరిధిలో వేలాది మంది ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. తుడా పరిహారం చెల్లింపులో జాప్యం కారణంగా క్రమేపీ మాస్టర్ ప్లాన్ రోడ్డుకు అడ్డంగా గోడలు కట్టడం, కొత్త భవనాలు కడుతున్న వారు 60 అడుగుల రోడ్డు వెడల్పు లోకి ఆక్రమిస్తూ నిర్మాణాలు చేపడుతున్న తుడా అధికారులు గాని ఆయా పంచాయతీ అధికారులు గాని పట్టించుకోవడం లేదు. దీంతో వేలాది మంది బాధితులు సరైన రోడ్డు లేక అవస్థ అల్లాడుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి వివేకానంద ఆర్చి నుండి బెంగళూరు బైపాస్ రోడ్డు కలుపుతూ ఏర్పాటు కానున్న మాస్టర్ ప్లాన్ రోడ్ ను కనీసం 40 అడుగుల వెడల్పుతో నిర్మించాలని నాలుగు పంచాయతీలుకు చెందిన ప్రజలు కోరుతున్నారు...

# చింతలచేను చిన్నారి కిడ్నాప్ కేసు ఛేదన

## -సురక్షితంగా చిన్నారి స్వాధీనం - ఆరుగురు నిందితుల అరెస్ట్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి
తిరుపతి నగరం చింతలచేను ప్రాంతంలో సంచలనం సృష్టించిన చిన్నారి కిడ్నాప్ కేసును తిరుపతి జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ ఘటనలో కిడ్నాప్ అయిన ఒక సంవత్సరం మూడు నెలల వయస్సు గల చిన్నారి జయశ్రీని సురక్షితంగా స్వాధీనం చేసుకొని ఈ నేరానికి పాల్పడిన ఆరుగురు నిందితులను తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా విడదంబట్టు ప్రాంతంలో అరెస్టు చేశారు. ఈ నెల 21వ తేదీన చింతలచేను ప్రాంతంలో ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారి జయశ్రీ అపహరణకు గురైంది. ఈ ఘటన పై చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కేసును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న జిల్లా పోలీస్ అధికారులు, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విచారణను ముమ్మరం చేశారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లు, సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మారియమ్మ, కందన్.మురుగన్ భార్యా భర్తలతో పాటు మరికొందరు ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్లు గుర్తించారు. నిందితుల కదలికలను నిరంతరం ట్రాక్ చేస్తూ ప్రత్యేక బృందాలు తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా విడదంబట్టు పట్టణానికి చేరుకొని ఈ కేసులో సంబంధం ఉన్న మొత్తం ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు చిన్నారిని రైలులో కాట్పాడి నుంచి ఈరోడ్ వరకు తీసుకెళ్లి భిక్షాటన చేయించినట్లు అనంతరం చిన్నారిని విక్రయించినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. చిన్నారి జయశ్రీని సురక్షితంగా స్వాధీనం చేసుకున్న పోలీసులు, కిడ్నాపర్లతో పాటు చిన్నారిని కొనుగోలు చేసిన కుటుంబాన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి రూ.25,271 నగదు మరియు టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అరెస్టు అయిన నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అదనపు ఎస్పీ మీడియా సమావేశంలో వెల్లడించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, చిన్న పిల్లలను ఒంటరిగా వదలరాదని, అపరిచితులను నమ్మి అప్పగించవద్దని తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది...

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే పులివర్తి నాని..!

- మిట్టపాలెం పంచాయతీలో స్వర్ణ ఆంధ్రా--స్వచ్ఛఆంధ్రా కార్యక్రమం..
- శ్రీవారి మెట్టు అమ్మవారి ఆలయం వద్ద స్వచ్ఛ రథం ప్రారంభించిన ఎమ్మెల్యే..





ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని కోరారు. చంద్రగిరి మండలం మిట్టపాలెం పంచాయతీలో స్వర్ణ ఆంధ్రా.... స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం"స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు."స్వర్ణ ఆంధ్రా....స్వచ్ఛ ఆంధ్రా" కార్యక్రమం అన్ని వర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. చంద్రగిరి మండలం పరిధిలోని మిట్టపాలెం పంచాయతీ శ్రీనివాసమంగాపురంలో ప్రజలు అధికారులతో కలిసి మానవహారం చేసి వారి వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోస్థానిక నాయకులు రమేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఏవి రమణమూర్తి, సురేష్ రెడ్డి,గౌస్ బాషా,కొండూరు ప్రవీణ్ రాయల్, సక్కూరి ధనంజయ రెడ్డి,రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,ఉగ్రాణం గురునాథం రెడ్డి,డిష్ గోపి,కే.శంకర్,కే.కారుణ్యమూర్తి, రాజా రాయల్, బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వెంకట ముని,మండల బిజెపి అధ్యక్షుడు కాకినానుముని రాజా,సునీల్, ఈవో పి ఆర్ డి వెంకటరత్నం,ఏవో శేఖర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ,తోపాటు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# బలవంతపు భూసేకరణ ఆపాలి

## రైతు నాయకుడు అప్పలరాజు పై పెట్టిన పీడీ చట్టం ఎత్తివేయాలి.. సిపిఎం



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం
రైతుల నుండి ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేస్తున్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అప్పలరాజు పై ప్రభుత్వం పిడి ఆక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాగరాజు ఆరోపించారు. శనివారం నాడు మండల కేంద్రమైన కేవీబి పురంలో అప్పలరాజు పై పెట్టిన పీడి చట్టాన్ని ఎత్తివేయాలని కోరుతూ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రైతుల నుండి ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చేస్తుంటే రైతులకు మద్దతుగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని పోరాటం చేసిన రైతు నాయకుడు అప్పలరాజు పై ప్రభుత్వం దుర్మార్గంగా పిడి చట్టం పెట్టి అరెస్టు చేయడం దారుణమన్నారు. తక్షణమే ప్రభుత్వం అప్పలరాజు పై పెట్టిన పీడీ చట్టాన్ని ఎత్తివేసి భే షరతుగా రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మయ్య బత్తమ్మ శీను కన్నమ్మచెంచయ్య నాగయ్య మేనమ్మ గౌరి బుజ్జి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు



ఆదివారం 25 జనవరి 2025

# శ్రీవేమ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

- క్రమశిక్షణ, ఉత్తమ విద్య, సామాజిక సేవ, సంస్కృతి, సంప్రదాయాలకు వేదికగా.. • టిఎంఆర్ విద్యాసంస్థలు
- శ్రీవేమ డిగ్రీ కళాశాలలో 20వ రక్తదాన శిబిరం • రక్తదానం ప్రాణ దానంతో సమానం
- సేవే లక్ష్యంగా రక్తదాన శిబిరాలు నిర్వహణ • టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి.మనోహర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట




ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలన్న సంకల్పంతో గత 20 ఏళ్లుగా టిఎంఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాయుడుపేట పట్టణంలోని శ్రీ వేమ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎంఆర్ విద్యా సంస్థల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. తొలుత రక్తదాన శిబిరం ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ రక్తదాన దినోత్సవాల్లో




భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అందజేసిన ఉత్తమ సేవా ప్రశంసా పత్రం, మెమెంటోలను రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ఎం.మధుసూదన్ రావు టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డికి మధుసూదన్ రావు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ఎం.మధుసూదన్ రావు మాట్లాడుతూ..దీర్ఘకాలంగా 20 ఏళ్ల నుండి ప్రతి ఏటా టిఎంఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించి ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి సేవాభావం చాటుకుంటున్న టిఎంఆర్ కళాశాల అధినేత తంబిరెడ్డి.మనోహర్ రెడ్డి సేవలను కొనియాడారు. క్రమశిక్షణ, సామాజిక సేవా భావం, విలువలతో కూడిన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వేలాది మంది విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా టిఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్ రెడ్డి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంశించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ విద్యను అందించడంతోపాటు విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలతో పాటు సేవా భావం ఏర్పడేలా తమ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగు పరిచేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలు విజయవంతం అయ్యేందుకు సహకరిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులకు, కళాశాల అధ్యాపక సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు ఎ.కృష్ణవేణి, కె.శ్రీలక్ష్మి, శ్రీవేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రంజిత్ రెడ్డి, మేనేజర్ జితేంద్ర రెడ్డి, ఎన్.ఎస్.ఎస్.పి.ఓ లు నరేంద్ర, సురేంద్ర, సన్నీ తదితరులు పాల్గొన్నారు...

# ప్రజల ప్రాణాలతో చెలగాటం

- కోట, వాకాడు, చిట్టమూరు మండలంలో పందుల స్వైరవిహారం • పట్టణ గ్రామాలు ప్లాస్టిక్ మయం
- అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం • స్వచ్ఛాంధ్ర' కేవలం ఫోటోలకే పరిమితమా..?

ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలోని కోట, వాకాడు, చిట్టమూరు మండల కేంద్రంతో పాటు చుట్టు పక్కల గ్రామాల్లో ప్రజలు భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. ఒక వైపు పందుల స్వైరవిహారం, మరో వైపు పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలతో అటు పర్యావరణం, ఇటు ప్రజారోగ్యం ప్రమాదంలో పడ్డాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పొంచి ఉన్న రోగాల ముప్పు**

జనావాసాల మధ్య పందులు గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. పందుల వల్ల మెదడువాపు, ఇతర అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**కాగితాలకే పరిమితమైన ప్లాస్టిక్ నిషేధం**

గతంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర'లో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్?ను నిషేధించినట్లు ప్రకటించారు. కానీ, కోట, వాకాడు, చిట్టమూరు, మండలంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే దర్శనమిస్తున్నాయి. కనీసం ఈ ప్లాస్టిక్ చెత్తను తొలగించే నాథుడే కరువయ్యారు.

**ఫోటోల కోసం.. ఉనికి కోసమే కార్యక్రమాలా?:----**

అధికారులు నిర్వహించే ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమాలు కేవలం వార్తల్లో నిలవడానికి, పై అధికారులకు ఫోటోలు పంపడానికే పరిమితమవుతున్నాయని పర్యావరణ ప్రేమికులు విమర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని,



ఇదంతా కేవలం 'తూతూ మంత్రం' గా సాగుతోందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామాల్లోనూ అదే పరిస్థితి:----**

కేవలం మండల కేంద్రంలోనే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ప్లాస్టిక్ చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోయింది. డ్రైనేజీ కాల్వల్లో ప్లాస్టిక్ ఇరుక్కుపోయి నీరు నిలిచిపోవడంతో దోమలు పెరిగి రోగాలు వ్యాపిస్తున్నాయి.

**ప్రజల డిమాండ్:------**

"కేవలం మండల కేంద్రంలోనే కాదు, పల్లెల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పందుల నివారణకు చర్యలు తీసుకోవాలని, అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మకాలు, వాడకంపై కఠినంగా వ్యవహరించాలని వాకాడు మండల ప్రజలు కోరుతున్నారు."

# రహదారి భద్రత అవగాహన సదస్సు

### జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ - రాస్ డైరెక్టర్ నాగరాజు

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:



రహదారి భద్రత అవగాహన సదస్సులో ఆటో మహిళా డ్రైవర్లు, రాస్ మహిళా సభ్యులకు ప్రత్యేకంగా రహదారి భద్రతా సూత్రాలు, ప్రమాద నివారణ చర్యలు వివరించారు. మోటర్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ పవర్ పాయింట్ ద్వారా రహదారి భద్రతా నియమాలు, ప్రమాద నివారణ టిప్స్?ను వివరించారు. జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ, రాస్ సంస్థ మహిళా ఆటో డ్రైవర్లకు స్త్రీ శక్తి పథకం ద్వారా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం వల్ల ఉపాధి,



భద్రత రెండూ సాధ్యమవుతాయని అన్నారు. ఈ సదస్సులు మహిళా డ్రైవర్లను చైతన్య పరిచే అంశాలని తెలియజేశారు. ప్రాంతీయ సంయుక్త రవాణా కమిషనర్ శ్రీమతి కృష్ణవేణి తెలిపినట్లు, తిరుపతిలో మహిళా డ్రైవర్ల సంఖ్య పెరగడం మహిళా ప్రయాణికుల భద్రతకు ప్రధానమైన అంశమని సురక్షిత డ్రైవింగ్ చేయటానికి మహిళా డ్రైవర్లు బాధ్యతాయుతంగా ఉంటారని తెలియజేశారు. రహదారి భద్రతా వైద్యురాలు పూజవాణి సిపిఆర్ ప్రొసీజర్‌ను ప్రదర్శించి, ప్రమాదాల సమయంలో ప్రాథమిక చికిత్సగురించి వివరించారు. ప్రమాదాల్లో మొదటి నాలుగు నిమిషాల్లో సిపిఆర్ చేస్తే హృదయ స్పందన తక్షణమే మెరుగైవుతుందని తెలియజేశారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రున్ని తక్షణమే ఆసుపత్రికి తరలించే విషయంలో రహవీర్ చట్టం అన్ని విధాలుగా సహాయం చేసే వ్యక్తికి తోడ్పాటు గా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళ ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ స్థానిక ఆటో స్టాండ్లలో సముచిత పార్కింగ్ లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రవాణా శాఖ పార్కింగ్ సమస్యలకు పోలీస్ శాఖ వారితో సమన్వయపరచుకొని త్వరిత పరిష్కారం కల్పిస్తామని రవాణా శాఖ అధికారులు తెలియజేశారు. సహాయ మోటర్ వాహనాల తనిఖీ అధికారి స్వర్ణలత,ప్రముఖ యోగ మాస్టర్ రాంజీ పాల్గొన్నారు. రాస్ డైరెక్టర్ శ్రీ నాగరాజు మాట్లాడుతూ ఈ సదస్సు రహదారి భద్రత భద్రతను పెంచడానికి మరియు మహిళా డ్రైవర్లకు మరిన్ని శిక్షణ కార్యక్రమాలు భవిష్యత్తులో నాంది పలికాయని, అందరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతాయని తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలోనే గ్రామీణ పాఠశాలలకు మహర్దశ

- నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం
- సత్య వేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాలలో సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే ఆదిమూలం కు ఘన స్వాగతం పలికిన ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

మండల కేంద్రమైన నారాయణవనంలోని బాలికల ఉన్నత పాఠశాల, కళాశాల ఆవరణలో శనివారం జడ్పీ నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఉమ్మడి జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణ వనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎమ్మెల్యే ఆదిమూలం కు పుష్పాంజలతో ఘన స్వాగతం పలికారు. బాలికల ఉన్నత పాఠశాలలలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం రాకతో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ నియోజన




వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తానని, పాఠశాలల అభివృద్దే తమ ఆశయం అని అన్నారు. తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి చక్క చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం మార్కులతో ఉత్తీర్ణత సాధించి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. మొదటి రెండవ మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలకు

నారా నవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు బాగా చదువుకుని మంచి

మంచి బహుమతులు అందజేస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అంతకుముందు ఎమ్మెల్యే ఆదిమూలం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ లకు పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలలు దుస్సాలువవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ బాలికల దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మరియు డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ ఎంఆర్ పల్లి తిరుపతి జిల్లా బాలికల జెడ్పీ హై స్కూల్ ఎంఆర్ పల్లి పాఠశాలలో బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డిఎంసీ కృష్ణ మంజరి పిల్లల పోషకాహారం గురించి, పిల్లల మానసిక ఆరోగ్యం గురించి వారి ఎదుగుదల గురించి ప్రస్తావించడం జరిగింది పిల్లలకి అమలు చేయబడిన ప్రధానమైన నాలుగు హక్కులు జీవించే హక్కు, రక్షణ హక్కు, అభివృద్ధి హక్కు ,పాల్గొనే హక్కు గురించి వివరించడం జరిగింది. పిల్లల రక్షణ కొరకు జిల్లాస్థాయిలో బాలల రక్షణ విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, పిల్లలకి ఎటువంటి సమస్యలు ఉన్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. పిల్లలందరూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ రోజుల్లో పిల్లలకు చదువుకోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని , టెక్నాలజీని దుర్వినియోగం కాకుండా మంచి విషయాల కోసం వాడాలని పిల్లలకు హితబోధ చేసారు. పి ఓ ఐ సి కల్పన మాట్లాడుతూ పిల్లల సంరక్షణ చట్టాల గురించి, పిల్లలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కుల గురించి, ముఖ్యంగా ఫోక్సో ఆక్ట్ , బాల్య వివాహాల గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు ఎటువంటి సమస్యలు ఉన్నా రక్షణ కొరకు 1098 డిసిపియు వ్యవస్థ పని చేయడం జరుగుతుందని, బాల కార్మికులు, బాల్య వివాహాల గురించి సమాచారం తెలియపరచాలని, పిల్లలందరూ సురక్షితమైన వాతావరణంలో ఎదుగుతూ చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలని దేశాభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయ శ్రీ పీహెచ్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లాస్థాయి అధికారులు ఈరోజు తమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు హర్షాన్ని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శక్తి టీం ఏఎస్ఐ జి రోహిణి, డిఎంసి, సిడిపివోలు, డిసిపియు సిబ్బంది కల్పనా పి ఓ ఐ సి ఐసిడిఎస్ సిబ్బంది సూపర్వైజర్లు , ఓఎస్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొనడం జరిగింది.

# చెరుకు రైతుల బకాయిలు చెల్లించండి

### ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి సిపిఎం




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నింద్ర వద్ద ఉన్న నేతం షుగర్ ఫ్యాక్టరీ రైతులకు 36 కోట్ల రూపాయలు పైగా చెల్లించాల్సిన బకాయిలను గత ఆరు సంవత్సరాలుగా చెల్లించలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ తెలిపారు గత అసెంబ్లీ ఎన్నికల ముందు పుత్తూరులో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రైతులకు బకాయిలు చెల్లిస్తామని హామీలు ఇచ్చారని నేడు రెండు సంవత్సరాలు అవుతున్నా కూడా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు ఎన్నికల వరకే ఏ రాజకీయ పార్టీకైనా రైతులు గుర్తొస్తారని ఎన్నికలు అయిన తర్వాత రైతులు గుర్తురారని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో మయూర షుగర్ ఫ్యాక్టరీ కూడా రైతులకు 35 కోట్ల రూపాయల వరకు చెల్లించాల్సి ఉన్న ప్రభుత్వాలు చూసి చూడనట్టు వ్యవహరించడం దారుణమన్నారు పరిశ్రమ యజమానులపై చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు రైతులు బకాయిలు చెల్లించే విధంగా ప్రభుత్వం ఇప్పుడైనా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి గారు హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

# శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో ఆగిన రథసప్తమి - నిరాశ చెందుతున్న భక్తులు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురంలోని టిటిడి అనుబంధ ఆలయమైన సుప్రసిద్ధ శ్రీ వేదవల్లి సమేత శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో ప్రతి ఏటా రథసప్తమి వేడుకలు కన్నుల పండువగా జరుగుతూ వస్తోంది. రెండేళ్లుగా శ్రీ వేదనారాయణ స్వామి ఆలయంలో జీర్ణోద్ధరణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆలయంలో టీటీడీ అధికారులు బాలాలయం ఏర్పాటుచేసి పూజలు చేస్తున్నారు. భక్తులు స్వామి వారిని బాలాలయంలో దర్శించుకుంటున్నారు. జీర్ణోధరణ పనులు కారణంగా ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే సూర్య పూజ తెప్పోత్సవాలు వార్షిక బ్రహ్మోత్సవాలు, మత్స్యజయంతి, రథసప్తమి వంటి పవిత్ర ఉత్సవాలు జరగడం లేదు. ఆదివారం టిటిడి ఆలయాలలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాగలాపురంలో మాత్రం రథసప్తమి వేడుకలు జరగడం లేదని అధికారుల ద్వారా తెలిసింది. రథసప్తమి సందర్భంగా శ్రీ మత్యావతార మూర్తి వేదనారాయణ స్వామి వారు సూర్యోదయం ముందు సూర్యప్రభ వాహన సేవతో ప్రారంభమై స్వామి వారు సప్త వాహనాలపై తిరువీధి ఉత్సవంలో భక్తులకు కనువిందు చేసేవారు. రాత్రి చంద్రప్రభ వాహనంతో రథసప్తమి వేడుకలు వైభవంగా ముగిసేవి. ఈ ఏడాది రథసప్తమి వేడుకలు లేకపోవడం భక్తులను నిరాశకు గురి చేస్తోంది. టీటీడీ అధికారులు జీర్ణోదరణ పనులు త్వరగా పూర్తిచేసి ఆలయంలో పర్వదినాలలో జరిగే ఉత్సవాలను జరిపించాలని భక్తులు కోరుతున్నారు.

# బాలికల భవిష్యత్తే దేశ భవిష్యత్తు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం




తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో గోవర్ధపురం జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవం పై అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శిల్ప మాట్లాడుతూ.. బాలికల హక్కులు, విద్యా ఆరోగ్యం, నైతిక విలువలు భద్రతపై అవగాహన కల్పించారు, ఆడ పిల్లను చులకన చూడకూడదని వారి భవిష్యత్తులకు బంగారు బాట వేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. 2008 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ రుక్మిణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, టీచర్లు పాల్గొన్నారు...

## ఫోరం ఫర్.ఆర్.టి.ఐ నేతలు వివిధ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులుతో ముమ్మర సమావేశాలు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



ఎఫ్.ఆర్.టి.ఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి.చంద్రమోహన్, జాతీయ అధ్యక్షులు మట్టా.ప్రసాద్ సూచనల మేరకు జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల. అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో శనివారం తిరుపతి ఉమ్మడి జిల్లా బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ రీజినల్ ఇన్స్పెక్షనల్ ఆఫీసర్ కం డిఐఈఓ, జి.రాజశేఖర్ రెడ్డితోను తిరుపతి డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.జాన్సీ లక్ష్మీని తిరుపతి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఆఫీస్ లో కలిసి సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్, లోకాయుక్త చట్టములతో కూడిన ఎఫ్.ఆర్.టి.ఐ నూతన సంవత్సర క్యాలెండర్ అందించి ప్రజలు అందరికీ పారదర్శకంగా ఎక్కడా అవినీతి లేకుండా సేవలు అందేలా చూడాలని తమ గవర్నమెంట్ ఆఫీసు సిబ్బంది ద్వారా పబ్లిక్ కు మంచి సేవలు అందించాలని ఎఫ్.ఆర్.టి.ఐ నేతల బృందం కోరటం జరిగింది. దానికి వారు స్పందిస్తూ ఆర్.టి.ఐ యాక్ట్, మొదలగు చట్టాలను విస్తృతంగా అందరికీ స్వచ్ఛందంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మీటింగ్స్, సోషల్ మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా అవేర్నెస్ కల్పిస్తున్న, ఎఫ్.ఆర్.టి.ఐ రిజిస్టర్డ్ సంస్థ కార్యవర్గాన్ని కూడా అభినందిస్తూ.. భారతరాజ్యాంగశీలోని సహ.చట్టం నియమానుసారం తమ డిపార్ట్మెంట్ ఆఫీసుల వెలుపల, డిస్ప్లేబోర్డు ల ద్వారా సహ.చట్టం ఫస్ట్ అప్పేలేట్ అధికారుల ఫోన్ నంబర్స్ కూడా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతూ సామాన్య ప్రజలకు అందరికీ కూడా సమ న్యాయం అందిస్తూ ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి.సి.ఎస్ రాయల్, తిరుపతి జిల్లా జనరల్ సెక్రటరీ బి.వెంకట్, తిరుపతి పట్టణ కమిటీ అధ్యక్షులు జి.వేణు గోపాల్ పాల్గొన్నారు...

## శ్రీసిటీలో విదేశీ వాణిజ్యం పై సదస్సు

### ఎగుమతి ఫైనాన్స్, గ్లోబల్ మార్కెట్ ధోరణుల పై చర్చ

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ, వరదయ్యపాలెం




ఆధర్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఏసిసిఐ, శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో విదేశీ వాణిజ్యం పై అవగాహన సదస్సు శ్రీసిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల సీనియర్ ఉద్యోగులు, బ్యాంకింగ్ నిపుణులు, వాణిజ్య సలహాదారులు పాల్గొని ఎగుమతి ఫైనాన్స్, నియంత్రణల అనుసరణ, గ్లోబల్ మార్కెట్ ధోరణుల పై విస్తృతంగా చర్చించారు. ఏసిసిఐ ఉపాధ్యక్షుడు వి.వి.సంపత్ కుమార్ సదస్సు ఉద్దేశ్యాలను వివరించడంతో పాటు అతిథులను పరిచయం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తన ప్రసంగంలో ఎగుమతి ఆధారిత పారిశ్రామిక వృద్ధికి శ్రీసిటీ కీలక కేంద్రంగా మారుతోందని చెప్పారు. శ్రీసిటీ కేవలం ఒక పారిశ్రామిక ప్రాంతం మాత్రమే కాదని గ్లోబల్ మార్కెట్లకు ప్రవేశ ద్వారం అంటూ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ పోటీకి ధీటుగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సెమినార్‌లో పలువురు ప్రముఖ బ్యాంకింగ్ నిపుణులు ప్రసంగించారు. ముత్తూట్ ఫిన్‌కార్ప్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ వేముల సప్లై చైన్ ఫైనాన్స్‌పై మాట్లాడగా..బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం హర్‌ప్రీత్ సింగ్ ఎగుమతి ఫైనాన్స్ అంశాలను వివరించారు. అదే బ్యాంక్ ఈ – సీసీబీ విభాగం ఏజీఎం ఆనంద్ ప్రకాష్ ఎగుమతి దిగుమతులకు సంబంధించిన బ్యాంకింగ్ లావాదేవీల పై అవగాహన కల్పించారు. ఈ ఎక్స్ ఐ.ఎం గ్రూప్ డైరెక్టర్ ఆర్.ఆర్. పద్మనాభన్ ఆర్‌బీఐ నియంత్రణల ఆచరణ గురించి వివరించారు. చార్టర్డ్ అకౌంటెంట్ డా.గోపాల కృష్ణ రాజు విదేశీ వాణిజ్య విధానం, పన్నుల వ్యవస్థ పై స్పష్టతనిచ్చారు. ప్రశ్నోత్తరాలు, జ్ఞాపికల ప్రదానం అనంతరం ఏసిసిఐ కార్యదర్శి పి.నందగోపాల్ వందన సమర్పణతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది...



## ఘనంగా సాసా కార్యక్రమం నిర్వహణ

### -ఎంపీడీవో వెంకటరత్నమ్మ

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎం.సుధాకర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం. సుధాకర్ నాయుడు మాట్లాడుతూ..విద్యారంగం అభివృద్ధి ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. సాసా కార్యక్రమం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడి, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## మహిళ సాధికారత మరియు లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమం..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: జాతీయ బాలికా దినోత్సవం"ను పురస్కరించుకొని చంద్రగిరి మండలంలోని శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల నందు నిర్వహించిన ,"మహిళా సాధికారత మరియు లింగ వివక్షత "అవగాహన కార్యక్రమం చంద్రగిరి మండల విద్యాశాఖాధికారిని ఎస్. లలిత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళ విద్య ,అవగాహన, అక్షరాస్యత ,శిక్షణ ద్వారా వారి స్థితిని పెంచడం వంటి అనేకమార్గాల్లో మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ముఖ్యంగా మహిళకు విద్య అత్యంత శక్తివంతమైన సాధనం అని ,వారిలో చైతన్యం ,హక్కుల గురించి అవగాహన పెంచుతుందని తద్వారా ఉపాధి అవకాశాలు పెరిగి ,ఆర్థికంగా సమృద్ధి సాధించేలా చేస్తుందని తెలిపారు. మహిళల హక్కులను పరిరక్షించుటకు భారత ప్రభుత్వం అనేక చట్టాలను, పథకాలను (భేటీ బచావో– భేటీ పడావో, మిషన్ శక్తి) అమలు చేస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ–2భాస్కర్ బాబు,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై దృష్టి పెట్టాలి -జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

### కార్యక్రమం లో నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య - తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:




గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలకు మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర థీమ్ అనే అవగాహన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి మునికృష్ణతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి ముందు పారిశుధ్య పనులు చేపట్టే వారికి కార్మికులకు రక్షణ కవచాలు (పి.పి.ఈ. కిట్లు) జిల్లా కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్ మౌర్య తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి తో కలసి అందజేసారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద స్వర్ణ ఆంధ్ర కాంపెయిన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కాంపెయిన్ లో భాగంగా ప్రతి నెల సరికొత్త థీమ్ తో వివిధ స్వచ్ఛత కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుతుందని, ఈనెల జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. సెప్టిక్ ట్యాంకులు క్లీన్ చేయడం,పబ్లిక్ టాయిలెట్లు రిపేర్లు చేయడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛ రథాన్ని సర్కులర్ ఎకానమీ భాగంగా డ్రై అండ్ సాలిడ్ వేస్ట్ ను స్వచ్ఛ రథం ద్వారా తిరిగి ఉపయోగించుకునేలా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని పెద్ద ఎత్తున అన్ని నియోజకవర్గాలు, పంచాయతీలు సచివాలయాలలో స్వచ్ఛంద, స్వర్ణాంధ్ర కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కూడా నగరి నియోజకవర్గంలో నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి జిల్లాకు సంబంధించి పుత్తూరు, వడమాలపేట మండలాల్లో కూడా ఈ స్వచ్ఛత కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పారిశుధ్యం పై దృష్టి సారించాలని తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ మెరుగైన పారిశుధ్యం కొరకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. జీరో గ్యాప్ శానిటేషన్ లో భాగంగా నాణ్యమైన పారిశుధ్యం చేపట్టేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నగరంలో అందరికీ అందుబాటులో మరుగుదొడ్లు ఉండేలా, ప్రతి స్కూల్ నందు వేర్వేరుగా మరుగుదొడ్లు ఉండేలా చర్యలు చేపట్టామని తెలిపారు. నగరంలో సెప్టిక్ ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చూడాలని తెలిపారు. పారిశుధ్య పనులు చేపట్టే వారికి కార్మికులకు రక్షణ కవచాలు (పి.పి.ఈ. కిట్లు) అందజేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి ఇంటి వద్ద నుండి చెత్త వేరు చేసి తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. నగరంలో డ్రైనేజి కాలువల్లో చెత్త తొలగించేందుకు రెండు వాహనాలు కొనుగోలు చేసి, ప్రారంభించామని తెలిపారు. నగరంలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ లో గుడ్డ బ్యాగులు అందించే వెండింగ్ మిషన్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే మార్కెట్ లో బహిరంగ మూత్ర విసర్జన జరగకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం స్వచ్ఛంద రతాలను ప్రారంభించిన అనంతరం పాత మున్సిపల్ కార్యాలయం నుంచి ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొని బహిరంగ మూత్ర విసర్జన అరికట్టడం, ప్లాస్టిక్ నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ ఆచారి, దూది కుమారి, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, పెద్ద సంఖ్య లో ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం - సిపిఎం

### భద్రత లేని రామ్ రామ్ చట్టం మాకు వద్దని ఎదురు తిరిగి పోరాడుదాం -సత్యవేడు సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్

ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు:



సత్యవేడు మండలంలోని మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు ఎత్తివేయడమే కాదు రాముడి పేరుతో పని అక్కు చట్టాన్ని రామ్ రామ్ చెప్పింది అని సత్యవేడు సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్ మండిపడ్డారు. శనివారం సత్యవేడు మండలంలోని కొత్త వారి కుప్పం, అమావాస్య రెడ్డి కండ్రిగ, కాలమా నాయుడుపేట గ్రామాలలో ఉపాధి హామీ కరపత్రాలను కూలీలకు పంచి వాటి వలన కులాలు జరిగే నష్టలను వివరించడం జరిగినది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాముడు పేరు పెట్టమని కోరి ఉంటే పాత పతకాన్ని కొనసాగించి కొత్తగా పట్టణ ఉపాధి పథకాన్ని ప్రారంభించి రామ్ పేరు పెట్టవచ్చున్నారు. పేదలకు మేలు చేయాలన్న ఉద్దేశం కన్నా పథకాన్ని ఎత్తివేయాలని దురదృష్టం ఎక్కడ అనిపిస్తుందన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన మాత్ర సమస్త ఆర్ఎస్ఎస్ మతతత్వ జండాను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. అందుకే పేరు మార్చింది తద్వారా కార్పొరేట్లకు నమ్మకంగా చేసేది కార్పొరేట్ కంపెనీలకు ప్రయోజనం కోసమే గతంలో వ్యవసాయ చట్టాన్ని తెచ్చి చేయి కాల్చుకుని కొనిందన్నారు. ఇప్పుడు లేబర్ కోర్స్ తెచ్చింది ఉపాధి చట్టం సవరణ చేసిందిన్నారు. బిజెపి ప్రభుత్వం మొదటి నుండి ఉపాధి హామీ చట్టానికి అవసరమైన నిధులు కేటాయించకుండా తూట్లు పోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. 2022లో కేటాయించిన విధంగా 2024లో కేటాయించుకోవడం దాని తర్వాత 70 వేల కోట్లు తగ్గించి 2025కి 86 వేల కోట్లు తగ్గించిందన్నారు. దీని వలన పనులు చేసే నెలలు గడిచి డబ్బులు రాక ఉపాధి కూలీలు పనులు చేసే మెట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు మీద అపోహాలు సృష్టించడమే కేంద్రంలో ఉన్న బిజెపి తన వ్యూహాన్ని అమలు చేసుకుంటూ వస్తోందన్నారు. ఏది కానీ ప్రజలకు చట్టం ఉండకూడదని ఉద్దేశంతోనే ఆర్ఎస్ఎస్ బిజెపి బడా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ మత కలహాలను సృష్టిస్తూ తన పని తాను చేసుకుంటూ పోతున్నది అందుకనే సిపిఎం జనవరి 20 నుండి ఫిబ్రవరి 25 వరకు దశల వారి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మహిళా భవనాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్







ఏఐసీసీ, పీసీసీ సూచనల మేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ నిమిత్తం తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురువం బాబు అధ్యక్షతన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మహిళా భవనాన్ని సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ అధ్యక్షులు వడ్డీ సోమశేఖర్, కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ నిమిత్తం శ్రీకాళహస్తి పట్టణము నందుగల కాంగ్రెస్ పార్టీ మహిళా భవనంను సోమశేఖర్ సందర్శించి భవనం పై పీసీసీ కి మరియు ఏఐసీసీ కి నివేదిక సమర్పించి అత్యంత త్వరలో భవన నిర్మాణమును చేపట్టే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆనాటి నుంచి కాంగ్రెస్ పార్టీకి దేశవ్యాప్తంగా విలువైన ఆస్తులు ఉన్నాయని వాటి పరిరక్షణ నిమిత్తం కాంగ్రెస్ పార్టీ నడుం బిగించిందని రాబోవు రోజుల్లో వాటినీ అన్యక్రాంతం కాకుండా కాపాడుకుంటామని వారు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి మాట్లాడుతూ..పి.ఆర్ మాధవరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్నప్పుడు ఇందిరా ప్రియదర్శిని భవనము కొరకు కృషిచేసి పార్టీ కార్యకలాపాలకు వాడుకులోకి తీసుకువచ్చి సుమారుగా 46 సంవత్సరాలు కావస్తుందని నేడు ఆ భవనం శిథిలావస్థకు చేరుకుందని ఆ ప్రదేశంలో భవిష్యత్తులో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించి వాడుకులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, కృష్ణా, గిరీష్, దిలీప్, నాగరాజు, అరుణ్, మహేష్, బద్రి, మాస్ తదితరులు పాల్గొన్నారు...

## క్లస్టర్ వనరుల కేంద్ర సమావేశం

### -ఎంఈఓ ముని.సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ వనరుల కేంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో క్లస్టర్ వనరుల కేంద్ర పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండవ మండల విద్యాధికారి, ఆవల. ముని సుబ్రహ్మణ్యం. మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తీసుకొని బోధనా విధానాల్లో నూతన పద్ధతుల అమలు పాఠ్య ప్రణాళికల తయారీ తరగతి గదుల నిర్వహణ విద్యార్థుల అభ్యాస స్థాయిల పెంపు వంటి అంశాల పై సమగ్రంగా చర్చించడం జరిగింది. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ విద్యా కార్యక్రమాలు పథకాల అమలు విధానం వాటి ద్వారా విద్యార్థులకు కలిగే ప్రయోజనాల పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల హాజరు పెంపు పాఠశాలల అభివృద్ధి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాల బాలికల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు విలువల బోధన అవసరమని సమావేశంలో పేర్కొన్నారు. ఈ క్లస్టర్ వనరుల కేంద్ర సమావేశం ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేస్తూ విద్యా ప్రమాణాల పెంపుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ వనరుల కేంద్ర అధికారులు ఉపాధ్యాయులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు...



## జిల్లా వైఎస్సార్సీపీ కల్చరల్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన టి.శివకుమార్ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కల్చరల్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తాడేపల్లి వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ నేపథ్యంలో శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తమకు ఇంత పెద్ద పదవి రావడానికి కారకులైన బియ్యపు మధుసూదన్ రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..తమ పై ఎంతో నమ్మకంతో జిల్లా స్థాయి పదవి రావడానికి కారకులైన మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి. రామచంద్రారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన్.కరుణాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల.గురుమూర్తి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి.వెంకట మిథున్ రెడ్డి, రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి.సుబ్రమణ్యములకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను కలిసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీ శ్వరాలయం పాలకమండలి మాజీ సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, సాధన మున్నా రాయల్, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డైరెక్టర్ మహదేవ్, రాము పాల్గొన్నారు...

## బాలికలకు అన్ని రంగాలలో సమాన అవకాశాన్ని కల్పించాలి - ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ





ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి.రమణ మాట్లాడుతూ.. పురాతన కాలం మొదలు ప్రస్తుత ఏ.వన్ యుగం వరకు పురుషాధిపత్య సమాజంలో బాలికలు వివక్షకు గురి అవుతున్నారు. కుటుంబ స్థాయిలో ఆహారం, ఆహార్యం, ఆరోగ్య విషయాల నుంచి బాలికను వివక్షగా చూస్తున్నారు. అబ్బాయికి ప్రయివేటు విద్య, అమ్మాయికి ప్రభుత్వ విద్య అనేది అన్నీ ప్రాంతాలలో మనకు కనిపించే మరొక రకమైన వివక్ష. జాబ్ చేసే మహిళల ఏటిఎం కార్డులు సైతం ఇంకా పురుషుల జేబులోనే ఉంటున్నాయి. మహిళా సర్పంచులు కూడా నామమాత్రపు పదవులు అలంకరించడాన్ని మనం చూడొచ్చు. ఈ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మీ అందరికీ విన్నవించుకోవడం ఏమనగా అమ్మాయిలను చదవనిద్దాం. ఎదగనిద్దాం. లింగ వివక్షను రూపుమాపడానికి మనమందరం కలిసి ప్రతిజ్ఞబూనుదాం అని పిలుపునిచ్చారు. మహిళా సంరక్షణ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ..లింగ వివక్షత, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల చట్టము, పోక్సో చట్టం అంతర్జాతీయ స్థాయిలో సమాన స్థాయిలో బాలికలు అభివృద్ధి జీవన ప్రమాణాలు చదువుతో పాటు ఆటలు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని తెలిపారు ఫోక్సో చట్టం పై బాలికలకు అవగాహన కలిగించారు బాలికలు బాల్య వివాహాలు చేసుకోకుండా విద్య అభ్యసించి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ మరియమ్మ మాట్లాడుతూ..స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిల్లల అభివృద్ధికి మహిళ అభివృద్ధికి పౌష్టికాహారం అంగన్వాడీల్లో పిల్లలకు చేపడుచున్న కార్యక్రమాలు గురించి వివరించారు. తదనంతరం సి.ఆర్.వై క్షేత్రస్థాయి కాంపెయిన్ లో భాగంగా రూపొందించిన ఆక్టివిటీస్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ టీ డబ్ల్యూ ఆర్.ఎస్ ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు ఉపాధ్యాయులు, ప్రగతి సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, రామచంద్ర, కోటయ్య, లత. తదితరులు పాల్గొన్నారు...

## మునీశ్వరిని హత్య కేసులు నిందితుడు విశ్వనాధ్ @ ప్రశాంత్ అరెస్ట్ - సి ఐ సురేష్ కుమార్

- రెండు కేసులలో నిందితుడు నుండి 51 గ్రాముల బంగారు, నగదు స్వాధీనం.
- మహిళ హత్య కేసును చేదించిన ఆర్సీపురం పోలీసులు.
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందికి రివార్డులు





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలోని పివిపురం పంచాయతీ బలిజపల్లి గ్రామానికి చెందిన ఒంటరి మహిళ యు. మునీశ్వరిని(47) హత్య చేసి, బంగారు ఆభరణాలు చోరీ చేసిన నిందితుడు పి విశ్వనాథం ఏ ప్రశాంత్ ను రామచంద్రాపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేసినట్లు చంద్రగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. శనివారం ఆర్ సి పురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 8వ తారీఖున బి విశ్వనాథం ఏ ప్రశాంత్ బలిజపల్లిలో ఒంటరిగా నివసిస్తున్న మునీశ్వరిని హత్య చేసి, ఆమె మెడలో ఉన్న 24 గ్రాములు బంగారు బొందు చైన్, మంగళ సూత్రం, బంగారు గుండ్లు, రూ. 700 నగదును తీసుకొని వెళ్ళాడు. 11 వ తారీఖున మునీశ్వరి నివాసముంటున్న ఇంటి నుండి దుర్వాసన రావడంతో గ్రామస్తులు తలుపు తెరిచి చూడగా మునీశ్వరి (47) అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్న విషయాన్ని పోలీసులకు సమాచారమిచ్చారు. ఆర్ సి పురం ఎస్సై భక్తవత్సలం మునీశ్వరి కుమారుడు కుప్పయ్య ఫిర్యాదు కేసు నమోదు చేసి, మృతదేహానికి శవ పరీక్ష చేయించారు. శవపరీక్ష నివేదిక మేరకు మునీశ్వరి అనుమానాస్పద మృతిని జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు , డి.ఎస్.పి బి ప్రసాద్ సూచనలతో సీఐ సురేష్ కుమార్, ఎస్సై భక్తవత్సలం ఆధ్వర్యంలోని దర్యాప్తు బృందం హత్య కేసును చేదించారు. బి విశ్వనాథం ఏ ప్రశాంత్ కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా జిల్లా, సిద్ధమఠం నివాసి, చిన్నతనంలోనే చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం పాత గుంట సమీపంలోని కె వి ఎం అగ్రహారంకు వచ్చి నివాసం ఉంటున్నాడు. శుక్రవారం సాయంత్రం తిరుపతి - పచ్చికాపలం చిట్టత్తూరు క్రాస్ రోడ్డు వద్ద ఆర్ సి పురం పోలీసులు ఈశ్వరయ్య, సి రాజశేఖర్, హేమ్లాల్, వెంకటేష్ అరెస్టు చేసినట్లు తెలిపారు. మునీశ్వరి మెడలోని 27 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 700 నగదు, అలాగే జూన్ 2025 వెంకట్రామాపురం గ్రామ సమీపంలోని పొలాల వద్ద ఒంటరిగా ఉన్న ఓ మహిళ మెడలో బంగారు చైను లాక్కుని వెళ్లిన కేసుకు సంబంధించి 24 గ్రాముల బంగారు చైన్ ను( సుమారురూ. 5 లక్షల విలువైన) స్వాధీనం చేసుకున్నామని సిఐ సురేష్ కుమార్ తెలిపారు. మునీశ్వరి హత్య కేసు, మహిళ మెడలోని చైన్ స్నాచింగ్ కేసులలో ఉత్తమ ప్రతిభ క నపరిచిన పోలీస్ సిబ్బందికి రివార్డుల కోసం పోలీసు ఉన్నత అధికారులకు సిఫార్సు చేసినట్లు సీఐ సురేష్ కుమార్ తెలిపారు. నిందితుడు బి విశ్వనాథం ఏ ప్రశాంత్ పై నాలుగు కేసులు నమోదయి ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఎస్సై భక్తవత్సలం, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య హెడ్ కానిస్టేబుల్స్ సి రాజశేఖర్, వెంకటేష్, ధనంజయులు, రఘునాథలు పాల్గొన్నారు.

## జి.రామ్ పథకం వద్దు మహాత్మా గాంధీ పథకం ముద్దు



- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ బత్తయ్య.నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు గ్రామం, ఉత్తరపు కండి గా..ఎగువ సంబయపాలెం, దిగువ సంబయపాలెం, చితక వారి కండిగా తదితర గ్రామాలలోఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్.బత్తైయ్య నాయుడు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించారు. తదుపరి అక్కడ ఉన్న ప్రజలతో మమేకమై మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ పథకాన్ని మార్చిన సందర్భాన్ని పురస్కరించుకొని వాటి వివరాలు అక్కడ ప్రజలకు తెలియజేస్తూ.దాని ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థికంగా బలపడే అవకాశాలు తగ్గిపోతాయని ప్రభుత్వ కార్పొరేట్ సంస్థలకు 14,50,000 కోట్ల రూపాయలు కార్పోరేట్ సంస్థలకు ధారా దత్తం చేశారని ఈ గ్రామీణ పథకాన్ని నీరుగాచె దిశగా పార్లమెంటులో జి - రామ్ బిల్లును ప్రవేశ పెట్టి రాష్ట్రపతి ఆమోదం పొందారుని, మోదీ గారి ప్రభుత్వం ప్రతి పక్షాల మీద ఈడి కేసులును, ఇన్కమ్ టాక్సు, సిబిఐ దాడులను ముఖ్యంగా కాంగ్రెస్ నాయకుల మీద ప్రయోగిస్తూ..వాళ్ల స్వల్ప ప్రయోజనాల కోసం ప్రతిపక్షాల మీద దాడులు చేస్తూ ప్రతి ఎన్నికలలో లక్షల కోట్లు విచ్చరించి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించి గెలుస్తున్నారని. ఇది ప్రజలు తెలుసుకునే రోజు వస్తుందని అప్పుడు మోదీ గారి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం తెలియజేస్తారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్.బత్తైయ్య నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు నాయకుడు; జనార్దన్ రెడ్డి, వెంకట ముని, శివయ్య, గోపి, నాగూర్ అయ్యా వానమ్మ పోలమ్మ తదితరులు పాల్గొన్నారు...

## నగరి షో అట్టర్ ప్లాప్ ..



- ఎందుకు సమావేశం పెట్టారో ప్రజలకే అర్ధం కాని పరిస్థితి
- స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కాదు అరాచకపు ఆంధ్ర, అవినీతి ఆంధ్ర, అబద్దాల ఆంధ్ర
- అందరికీ ఎగనామం పెట్టి సూపర్ సిక్స్... సూపర్‌హిట్ అంటున్నారు
- క్రెడిట్ చోరీ చేసే కాపీకేట్ చంద్రబాబు
- రేవంత్‌కు భయపతి సాగునీటి ప్రాజెక్టు పనులుతాకట్టు పెట్టిన ఘనుడు చంద్రబాబునినిస్థానిక ఎమ్మెల్యే ఆయన తండ్రి నగరిని నాశనం చేశారు -మాజీ మంత్రి ఆర్కే రోజా

ప్రజాభూమిప్రతినిధి - నగరి

నగరిలో ముఖ్యమంత్రి ఏదో షోచేస్తామని వస్తే ఆ షో అట్టర్ ప్లాప్ అయిందని మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం తన నివాస కార్యాలయం వద్ద విలేకరులతో ఆమె మాట్లాడారు. నగరికి ముఖమంత్రి వస్తున్నారంటే స్థానికంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తాడేమో, చిత్తూరుకు గానీ, రాయలసీమకుగానీ ఏదైనా వరాలు ప్రకటిస్తాడేమో అని ఎదురుచూసిన జనం నివ్వెరపోయారన్నారు. మీటింగ్ వచ్చిన వారు చంద్రబాబు చెప్పే అబద్దాలకు చెవుల్లో రక్తం వచ్చి పారిపోయా రన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర అంటూ ఆయన చేపట్టిన కార్యక్రమం అరాచకపు ఆంధ్ర, అవినీతి ఆంధ్ర, అబద్దాల ఆంధ్రగా మారిందన్నారు.నాలుగు సార్లు ముఖయమంత్రి ఆయినా ఒక్కటైనా ఒక్కటి చెప్పుకోదగ్గ పనులు ఆయన చేయలేదన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యేగానీ, అతని తండ్రిగానీ నగరికి చేసింది శూన్యమన్నారు. ఆస్పత్రిలో అభివృద్ధి పనులు చేసింది జగనన్న ప్రభుత్వం అని తెలిసి ఆస్పత్రి పర్యటననే ముఖ్యమంత్రి రద్దు చేసుకున్నారన్నారు. నగరిలో డయాలసిస్ సెంటర్, పార్కు, షాదీమ హాల్, కళ్యాణ మండపాలు, క్రిమేషన్ సెంటర్ అంటూ అన్నీ జగనన్న ప్రభుత్వంలో కట్టినవే అన్నారు. గర్వంగా చూపించడానికి నగరి నియోజకవర్గంలో చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏదీ లేదన్నారు. ఈటీపీ ప్లాంట్‌ను పనిచేయనీ యకుండా భూగర్భ జలాలు కలుషితం చేసినవారిలో ప్రధాన పాత్ర ప్రస్తుత ఎమ్మెల్యే తండ్రి ముద్దుకృష్ణమదే అన్నారు.

### హామీలు గల్లంతు

మీటింగ్‌కు వచ్చిన ప్రతిసారి ఇక్కడున్న పవర్‌లూమ్ కార్మికులకు వరాలు కురిపిస్తారని అయితే ఏదీ నెరవేరింది లేదన్నారు. ఇది తెలియని అమాయ కులైన స్థానిక నేత కార్మికులు పాలాభిషేకాలు చేసేసి, ఎమ్మెల్యేను అభినందనలతో ముంచేశార న్నారు. చెరుకురైతుల హామీ నెరవేర్చలేదన్నారు, జిల్లా మార్పు తెస్తానన్నారు అదీ చేయలేదన్నారు. 40వేల మంది మామిడి రైతులకు ఉన్న బకాయిల గురించి మాట్లాడలేదన్నారు.

### రీసర్వేపై నాడు విషప్రచారం.. నేడు గొప్పలు

భూముల రీసర్వేని భూతద్దంలో చూపి విషప్రచారం చేసిన చంద్రబాబు నేడు అదే సర్వేను గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. జగనన్న చేసిన రీసర్వే వల్లే ప్రస్తుత ప్రభుత్వానికి 400 కోట్లు రాయితీ వచ్చిందన్నారు. జగనన్న పథకాలనే మళ్లీ అమలుచేస్తున్న కాపీకేట్ చంద్రబాబు అన్నారు. జగనన్న రీ సర్వేలో తప్పు చేసివుంటే దాన్ని ఎందుకు కొనసాగిస్తున్నారన్నారు. బుక్‌పై ఫోటోలను తప్పుబట్టే చంద్రబాబు గతంలో మరుగుదొడ్ల మీద, అప్పడాల మీద, సైకిళ్లమీద, మిషన్లమీద కూడా ఫోటో వేసుకోలేదా అని ప్రశ్నించారు. దావోస్ వేదిక మీద ఆర్థికవేత్త గీతా గోవిందనాద్ జగనన్నను ప్రశంసించారని దటీస్ జగనన్న అన్నారు. గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రి అయినపుడు తానేమీ చెయ్యలేదని ఆయనే ఒప్పుకుంటున్నారన్నారు. సాగునీటి ప్రాజెక్టులను జగనన్న పట్టించుకోలేదని చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. అధికారంలోకి వచ్చి ఇప్పటికే 3 లక్షల కోట్లు అప్పుతెచ్చి ఏంచేసారని ఆలోచిస్తే కళ్లు తిరిగే నిజాలు బయటపడుతోందన్నారు. చంద్రబాబు ఒక్కరికే ప్రత్యేక విమానం ఖర్చు రూ.55 కోట్లు అవుతోందన్నారు. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబుకు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని మాజీ మంత్రి అన్నారు. 6 కోట్ల మంది జనాభా ఉంటే 23 కోట్ల మందికి ఉద్యోగం ఇచ్చామని ప్రకటించడం ఒక్క చంద్రబాబుకే చెల్లుతుందన్నారు. ఇలా చేస్తున్న ముఖ్యమంత్రిని నగరికి పిలిపించి సమావేశం పెట్టిన స్థానిక ప్రజాప్రతినిధులను, నాయకులను ఎందుకు సమావేశం పెట్టారో జనం చొక్కాపట్టుకొని అడాలన్నారు.

## జిల్లా వైఎస్సార్సీపీ కల్చరల్ వింగ్ ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన టి.శివకుమార్ ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కల్చరల్ వింగ్ ప్రధాన కార్యదర్శి గా నియమిన్తూ తాడేపల్లి వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ నేపథ్యంలో శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. తమకు ఇంత పెద్ద పదవి రావడానికి కారకులైన బియ్యపు మధుసూదన్ రెడ్డిని సత్కరించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ..తమ పై ఎంతో నమ్మకంతో జిల్లా స్థాయి పదవి రావడానికి కారకులైన మాజీ ఎమ్మెల్యే బియ్యపు.మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి.రామచంద్రారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భూమన్.కరుణాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల.గురుమూర్తి, రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి.వెంకట మిథున్ రెడ్డి, రష్ ఆసుపత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి.సుబ్రమణ్యములకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తమ వంతు కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల ను కలిసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీ శ్వరాలయం పాలకమండలి మాజీ సభ్యులు బుల్లెట్ జయశ్యామ్ రాయల్, సాధన మున్నా రాయల్, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డైరెక్టర్ మహదేవ్, రాము పాల్గొన్నారు...

## వైయస్సార్సీపీ తిరుపతి జిల్లా మున్సిపల్ వింగ్ ఉపాధ్యక్షుడిగా షేక్.ఫజల్ నియామకం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్



వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అనుబంధ కమిటీల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది. ఈ క్రమంలో తిరుపతి జిల్లా మున్సిపల్ వింగ్ ఉపాధ్యక్షుడిగా శ్రీకాళహస్తికి చెందిన షేక్.ఫజల్‌ను నియమించినట్లు పార్టీ వర్గాలు అధికారికంగా ప్రకటించాయి. ఈ సందర్భంగా షేక్.ఫజల్ మాట్లాడుతూ..బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆశీస్సులతో జిల్లా క్యాడర్లో నాకు అవకాశం లభించిందని తన పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డికు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ.. లభించిన పదవిని బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తూ, పార్టీకి మంచి పేరు తీసుకురావడానికి అంకితభావంతో పని చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ వేదికగా చురుకైన పాత్ర పోషిస్తానని చెప్పారు. తిరుపతి ఎం.పి గురుమూర్తికి ఎమ్మెల్సీ సిపాయి.సుబ్రహ్మణ్యంకి, శ్రీకాళహస్తి ఆలయ మాజీ పాలక మండలి అధ్యక్షులు అంజూరు శ్రీనివాసులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతను గౌరవంగా తీసుకొని మున్సిపల్ వింగ్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని షేక్.ఫజల్ తెలిపారు...

## అంగన్వాడి హెల్పర్స్‌కు టార్గెట్ ఫుడ్ ఫోర్టిఫికేషన్‌పై అవగాహన..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: నియోజకవర్గం చంద్రగిరి పరిధిలోని పాకాల మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని పాకాల-1 సెక్టర్,పాకాల-2 సెక్టర్ మరియు దామలచెరువు సెక్టార్లకు చెందిన అంగన్వాడి హెల్పర్స్‌కు శనివారం బలవర్ధకమైన ఆహారం పై ఒక రోజు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టాటా ట్రస్ట్ సహకారంతో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ జి.కృష్ణవేణి, కిరణ్మయి సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి పాకాల మండల ఎంపీడీఓ వాసుదేవరావు ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొర్టిఫైడ్ రైస్,ఫొర్టిఫైడ్ ఆయిల్,అయోడైజ్డ్ సాల్ట్,ఫొర్టిఫైడ్ మిల్క్ వాడకంపై విస్తృత అవగాహన కల్పించారు.అలాగే ప్లస్ ఎఫ్ లోగో,డబుల్ ఫోర్టిఫైడ్ సాల్ట్(డబుల్45-ఐరన్డఅయోడైజ్డ్ ఉప్పు)ఐరన్,ఫోలిక్ యాసిడ్, విటమిన్ దీ12, విటమిన్ా,ఐ ల ప్రాముఖ్యతను వివరించారు. ఐరన్-రక్తహీనత నివారణకు, విటమిన్ -కంటి ఆరోగ్యానికి, విటమిన్ ఐ-ఎముకల దృఢత్వానికి,అయోడైన్-శరీర పెరుగుదల మరియు అభివృద్ధికి,విటమిన్ దీ12-నాడీ వ్యవస్థ అభివృద్ధికి ఎంత ముఖ్యమో స్పష్టంగా వివరించారు.అనంతరం టాటా ట్రస్ట్ ప్రోగ్రాం అసోసియేట్ జే.రామకృష్ణ,అంగన్వాడి హెల్పర్స్?కు టార్గెట్ ఫుడ్ ఫోర్టిఫికేషన్ ఫర్ సేఫ్టీ నెట్ ప్రోగ్రామ్స్ పై పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 50 మంది అంగన్వాడి హెల్పర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ శోభ...

- విద్యుత్ కాంతుల్లో మెరిసిన కలెక్టరేట్!
- తిరుపతి కలెక్టరేట్, క్యాంప్ కార్యాలయానికి ప్రత్యేక లైటింగ్ అలంకరణ
- జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జాతీయ పండుగకు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి - కలెక్టరేట్ :






రేపు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని జిల్లా కలెక్టరేట్ భవనం అలాగే కలెక్టర్ క్యాంప్ కార్యాలయం విద్యుత్ కాంతులతో అందంగా మెరిసాయి. జాతీయ పండుగ శోభను ప్రతిబింబించేలా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్ అలంకరణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. రాత్రివేళ కలెక్టరేట్ ప్రాంగణం మొత్తం వెలుగులతో కలెక్టర్ కార్యాలయం వద్ద సందర్శకులు, ప్రజలు ఆ వెలుగుల అందాన్ని ఆస్వాదిస్తూ ఫోటోలు, వీడియోలు తీసుకుంటూ ఆనందంగా గడిపారు. దేశ గౌరవాన్ని చాటే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందుగానే ఈ విధంగా కలెక్టరేట్‌ను అందంగా ముస్తాబు చేయడం ద్వారా జాతీయ పండుగ ప్రాధాన్యతను చాటారని పలువురు ప్రశంసించారు.

ప్రజాభూమి

జనరల్

ఆదివారం, జనవరి 25, 2026



# ధర్మవరంలో ఘనంగా 'స్వప్న సురక్ష' మహిళా ఆరోగ్య కార్యక్రమం

**మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వ ప్రాధాన్యం**

**మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో మహిళా ఆరోగ్య సేవలు: హరీష్ బాబు**

ప్రజా భూమి, ధర్మవరం

మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వప్న సురక్ష – మహిళల ఆరోగ్యానికి సురక్ష కవచం కార్యక్రమం శనివారం ధర్మవరం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో, పిఆర్టి సర్కిల్‌లోని శక్తి భవన్‌లో, తేర్ బజార్‌లోని కొత్త సత్రం వద్ద ఒకేసారి నిర్వహించబడగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, అనంతరం ఆయన మహిళలతో మమేకమై వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని, కార్యక్రమంలో వైద్యులు అందిస్తున్న సేవల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వం లోనే ఈ స్వప్న సురక్ష






కార్యక్రమం అమలు అవుతోందని తెలిపారు. మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాయని, ప్రతి మహిళకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పలు సందర్భాల్లో స్పష్టం చేసిన విషయాన్ని హరీష్ బాబు గుర్తు చేశారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని, నివారణే ఉత్తమ వైద్యం అనే ఆలోచనతో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అందించిన సేవలు మహిళలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు, బి.ఎం.ఐ పరీక్షలు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక వైద్య సలహాలు, మహిళలకు అవసరమైన పోషకాహారంపై అవగాహన, మహిళల వ్యాధులపై నిపుణ వైద్యుల సూచనలు, అవసరమైన వారికి రిఫరల్ సేవలు, అలాగే మహిళలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణయ్య, పి.డి. నాగరాజు, టిపిఆర్ఓ విజయ భాస్కర్, వైద్య సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.




## పశు వైద్య ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాభూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి

జనవరి 19 వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తోన్న పశు ఆరోగ్యాశిబిరాలలో భాగంగా లక్కిరెడ్డిపల్లి దిన్నెపాడు వడ్డేపల్లి మరియు లక్కిరెడ్డిపల్లి అప్పకొండయ్య గారిపల్లి గ్రామాలలో పశుఆరోగ్యాశిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాయచోటి పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డా మాలకొండయ్య , సహాయ సంచాలకులు డా బెనర్జి, డా. మహేష్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. పశువులకు మరియు గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందులు, గర్భకోశ పరీక్షలు నిర్వహించి చికిత్సలు నిర్వహించారు, రైతులకు లింగనిర్ధరిత వీర్యం,పశుభీమా మొదలగు అంశాలపై అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రజా భూమి బ్యూరో లక్కిరెడ్డిపల్లి




లక్కిరెడ్డిపల్లి గ్రామ సచివాలయం నందు మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమా న్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అసెంబ్లీ షఫీ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీటిని ఇంటి నివాస ప్రాంతాల్లో నిల్వ లేకుండా చూసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలనిపొడి చెత్త తడి చెత్త వేరుచేసి గ్రామ పంచాయతీ పారిశుధ్య వాహనానికి అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య డిప్యూటీ ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కాంటాక్ట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు తరలి రండి

**బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి, బ్రదర్స్**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం నుండి ప్రారంభం అయిన శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు పులివెందుల నియోజకవర్గ ప్రజలు తరలి వచ్చి శ్రీవారి అనుగ్రహం దీవెనలు పొందాలని బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి, బ్రదర్స్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఉత్తర దక్షిణ ద్వారం దాత, అన్నదాత బి వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆలయ కమిటీ , దాతల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జనవ రి 25వ తేదీ నుండి ఫిబ్రవరి 4వ తేదీ బుధవారం వరకు అత్యంతశోభాయమానంగా ధ్వజారో హణ, గరుడసేవ, బ్రహ్మరథం, తెరు తిరునాల, కన్నుల కనువిందుగా శ్రీవారి కళ్యాణం,అన్నదానం పద్మావ తి వెంకటరమణ స్వామి ప్రత్యేక అలంకారాలు తదితర పూజ కైంకర్యాలు వేద పండితులచే శాస్త్రుత్తంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పులివెందుల నియోజకవర్గ భక్తులందరూ ఆహ్వానితులేనని , దేవదేవుడి ఆశీస్సులతో ఇదే మా ఆహ్వానంగా స్వీకరించి, శ్రీవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను విజయవం తం చేయాలని బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బి వి సుబ్బారెడ్డి బ్రదర్స్ పిలుపునిచ్చారు.

## మున్సిపల్ అద్దె గదులకు బహిరంగ వేలం

ప్రజాభూమి,పులివెందుల

పురపాలక సంఘమునకు చెందిన వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లో ఖాళీగా ఉన్న రూములకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు తెలిపారు. ఈనెల 28వ తేదీ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని, 3 సంవత్సరముల కాలమునకు నెల అద్దె చెల్లించు పద్ధతి పై అద్దెకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తి గల వారు 28వ తేదీ ఉదయం 10: 30 లోపు 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఖాళీ గా వున్న షాప్ రూముల వివరములు తెలుసుకొనుట కొరకు కార్యాలయం లో 10.00 గం. ల నుండి సా. 5.00 గం. ల వరకు సంబంధిత రెవెన్యూశాఖ నందు రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, ఏ 1 లను సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కు రైతులు సహకరించాలి

**రైతులతో మాట్లాడుతున్న మండల సర్వేయర్ సోమశేఖర్**

ప్రజాభూమి, సిద్దవటం

రీసర్వే వల్ల రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని మండల సర్వేయర్ సోమశేఖర్ తెలిపారు. మండలంలోని మూలపల్లి గ్రామంలో శనివారం జరిగిన గ్రామ సర్వేయర్లు నిర్వహించిన రీసర్వేను మండల సర్వేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలపల్లి గ్రామంలో 916.39 ఎకరాల్లో రీసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ దాదాపుగా 50 శాతం రీసర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 15వ తేది లోగా 100 శాతం రీసర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రీసర్వే నిర్వహించడం వల్ల అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రీసర్వే చేస్తున్న భూముల యజమానులకు నోటీసులు ఇవ్వడం జరుగుతుందని రైతులు స్పందించి రీసర్వేకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గౌస్ పీర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.



## ధర్మవరం ఐసీడీఎస్, వార్డు సచివాలయాల అకస్మిక తనిఖీ చేసిన బిజెపి నేత హరీష్ బాబు



**ప్రజలకు ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందాల్సిందే – హరీష్ బాబు**

ప్రజా భూమి, ధర్మవరం

రాష్ట్ర వైద్య & ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంట కాలనీలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం మరియు వార్డు సచివాలయాన్ని శనివారం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సేవలు సమయానికి, పారదర్శకంగా, నాణ్యతతో అందుతున్నాయా లేదా అనే అంశాలపై సమగ్రంగా పరిశీలన నిర్వహించారు. ముఖ్యంగా ఐసీడీఎస్ కేంద్రంలో గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం నాణ్యత, సరఫరా విధానం, హాజరు రికార్డులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం సహించబోమని, సేవల్లో నాణ్యత లోపించకుండా చూడాలని సంబంధిత అధికారులకు హరీష్ బాబు స్పష్టమైన సూచనలు చేశారు. అనంతరం వార్డు సచివాలయంలో ప్రజల నుంచి వచ్చిన వినతులు, దరఖాస్తుల పరిష్కార విధానం, ప్రభుత్వ పథకాల అమలు తీరును సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా చేరాలన్నదే లక్ష్యమని, ఈ విషయంలో అధికారులు పూర్తి బాధ్యతతో పని చేయాలని సూచించారు. ప్రజలు సచివాలయాలపై పూర్తి నమ్మకం ఉంచేలా పారదర్శక పాలన, వేగవంతమైన సేవలు, బాధ్యతాయుతమైన పని విధానం ఉండాలని హరీష్ బాబు తెలిపారు. సేవల విషయంలో ఎక్కడైనా లోపాలు కనిపిస్తే తక్షణమే సరిదిద్దాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవల పట్ల ప్రజల్లో నమ్మకం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు అవుతున్నాయని హరీష్ బాబు పేర్కొన్నారు.



## గణముగా జాతీయ బాలికల దినోత్సవం

**మాస్ మీడియా అధికారిణి డి భారతి**

ప్రజాభూమి,కడప సిటీ :




జాతీయ బాలికల దినోత్సవం సందర్భముగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా మాస్ మీడియా అధికారి ణి డి.భారతి ఆధ్వర్యంలో డె మో బృందము కడపలోని ఏ. పీ.రెసిడెన్షియల్ ఉన్నత పాఠ శాల చిన్న చౌక్ నందు బాలిక లకు అవగాహన కార్యక్రమము నిర్వహించినారు.ఈ సందర్భ ములో భాగంగా డి.భారతి మా ట్లాడుతూ సమాజంలో బాలిక ల ప్రాముఖ్యత,మహిళా సాధి కారికథ గురించి వివరించారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ప్ర భుత్వము బాలికల కోసం ప్ర వేశపెట్టిన పథకాల గురించి, స్త్రీ పురుషుల సమానత్వం గురిం చి తెలియజేసారు.పి.సి,పి.ఎన్డి టి.చట్టం,పోక్స చట్టం,బాల్య వి వాహాల గురించి,వాటి వలన క లుగు అనర్థాల గురించి,వ్యక్తిగ త పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమములో ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మాధవిలత, డిప్యూటీ డెమో ఆర్.ప్ర సన్న లత,డిప్యూటీ హెల్త్ ఎడ్యు కేషన్ ఆఫీసర్ జయప్రకాష్,లీ గల్ సలహాదారు పాలేశ్వరరావు,ఉన్నత పాఠశాల ఉపాధ్యా యుణిలు పాల్గొన్నారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

**సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



ప్రజాభూమి బ్యూరో రాయచోటి

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి కు తరలి వెళ్లడంతో నిరసిస్తూ, రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కోరుతూ శనివారం రాయచోటి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, డిసిసి అధికార ప్రతినిధి ఆడిటర్ మనసు అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్ లు పదివేల సంతకాల సేకరణ అనే భారీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి నియోజకవర్గం మరో 20 సంవత్సరాలు అభివృద్ధికి దూరమై అంధకారంలో రాష్ట్ర ప్రభుత్వం నెట్టేసిందన్న కారణంతో ప్రజల నుంచి సంతకాలను సేకరించి, వాటిని జిల్లా కలెక్టర్, గవర్నర్‌లకుసమర్పించేందుకు సిద్ధమవుతున్నామని వారు అన్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా, ప్రజల మనోభావాలుదెబ్బతింటాయన్న ఆలోచన లేకుండా కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గాలోని అన్నిగ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టనున్నామని వారన్నారు. కాంగ్రెస్ పార్టీశ్రేణులు తోపాటు కార్మికులు, శ్రామికులు, ప్రజల అభిప్రాయాలనుసేకరించి సంతకాల రూపంలో ను రాయచోటి నియోజవర్గ ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తూ జిల్లా కలెక్టర్, గవర్నర్‌కు సమర్పించి రాయచోటిని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజల విన్నపాలు సమర్పించి న్యాయం చేయాలనిఅభ్యర్థిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిసిసి మైనారిటీ సెక్రెటరీ యహియాభాష, సోషల్ మీడియా చైర్మన్ నరేష్, చిన్నమండ మండల అధ్యక్షుడు షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు రాజు, ఆఫీస్ జుల్లా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముసాయిదా బడ్జెట్ రూపకల్పన పై సమీక్ష

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ శనివారం తన ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సంబంధిత అధికారులతో కలిసి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ముసాయిదా బడ్జెట్ రూపకల్పనపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఈ అంశాలను పరిశీలించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం సవరణలు, వ్యయ పరిణామాలను సమీక్షించారు. రానున్న ఆర్థిక సంవత్సరం 2026-27 కోసం అంచనాలు, వ్యయ ప్రణాళికలు రూపొందించడం. ముసాయిదా బడ్జెట్ రూపకల్పనలో ఎలాంటి అలస్యం లేకుండా, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా, పద్ధతిగా పరిశీలించి రూపకల్పన చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అకౌంట్స్ అధికారి, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాణి, లోకేశ్వర రెడ్డి, మదన్ కుమార్, ఎఈలు జనార్దన్, శంకర్, రాజేంద్ర, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో ఘనంగా పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి

ప్రజాభూమి, ముదిగుబ్బ





మాజీ మంత్రి, ప్రజానాయకుడు దివంగత పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి కార్యక్రమాన్ని ముదిగుబ్బ పట్టణంలో శనివారం మండల క్లస్టర్ ఇంచార్జి తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్‌లో ఏర్పా టు చేసిన పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమా లలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు.అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై ఎన్టీఆర్, జై పరిటాల రవీంద్ర అంటూ నినాదాలు చేస్తూ వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పరిటాల రవీంద్ర పట్ల తమ గౌరవాభిమానాలను చాటుకున్నారు.ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ,"పరిటాల రవీంద్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ధైర్యవంతుడైన నాయకుడు. తన రాజకీయ జీవితం అంతా ప్రజాసేవకే అంకితం చేసి, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. యువతకు అవకాశాలు కల్పించడంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి" అని తెలిపారు. భయంలేని పోరాటశీలిగా, నిస్వార్థ ప్రజాప్రతినిధిగా పరిటాల రవీంద్ర ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు.అలాగే ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో



పరిటాల రవీంద్ర కీలక పాత్ర పోషించారని, పార్టీ బలోపేతం కోసం, ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం మండలంలోని 25 పంచా యతీల పరిధిలోని గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు తుమ్మల మనోహర్ వెంట వెంకటాపురం వెళ్లి పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించారు. అక్కడ ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, గ్రామ స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పరిటాల రవీంద్రకు శ్రద్ధాంజలి అర్పించారు.

## ధర్మవరం రైల్వే స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పాఠశాల విద్యార్థుల కొరకు 160 బెంచీలు చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా అందజేత**

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల ఎస్ పి సి ఎస్ ప్రభుత్వ బాలుర పాఠశాల (రైల్వే స్కూల్) నందు ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ 36వ వార్డు ఇన్చార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొంటున్నరు. కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ సందర్భంగా రైల్వే బాయ్స్ హై స్కూల్ 1991,92 పూర్వ విద్యార్థుల కలిసి విద్యార్థుల కొరకు 160 బెంచీలను జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రిన్సిపాల్ కు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమానికి రైల్వే స్కూల్ పూర్వ విద్యార్థులు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## బాలికా విద్యను ప్రోత్సహించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

బాలికల విద్యను ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని న్యాయవాదులు మురళి, జగదీష్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, బాలికల విద్య పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా బాలిక చట్టాలపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగ ఆదేశాల మేరకు 14 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరూ నిర్బంధ విద్యను అభ్యసించాల్సి ఉంటుందన్నారు. అలాగే 18 ఏళ్లలోపు అమ్మాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యానేరమన్నారు. అమ్మాయిలు పట్ల ఎవరైనా ఈవ్ టీజింగ్ కు పాల్పడినా, లైంగిక వేధింపులకు గురి చేసినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు ఉంటాయని చెప్పారు. బాలికలకు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రధానంగా సెల్ ఫోన్లను విద్యా అవసరాల కోసం మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిరెడ్డి, నూర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# టిడ్కో గృహ లబ్ధిదారుల నెత్తిన అప్పు భారం మోపిన జగన్

- రూ.కోటితో అబ్దుల్ కలాం పార్క్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి రామానాయుడు.
- పలు అభివృద్ధి పనులు పరిశీలన.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పేదలు, మహిళల సొంత ఇంటి కల నెరవేర్చేలా టిడ్కో గృహాలను 100శాతం గత టిడిపి ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి ప్రభుత్వంలో ఆ గృహాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లబ్ధిదారుల నెత్తిన అప్పుల భారమును జగన్ మోపాదని రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణంలో శనివారం ఆయన కూటమి నాయకులతో కలిసి రూ కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయా పనులు వద్ద సంబంధిత అధికారులకు, ఏజెన్సీలకు పలు సూచనలు చేశారు. అబ్దుల్ కలాం పార్క్ వద్ద రూకోటితో ప్రహరీ గోడ, ఇతర అభివృద్ధి పనులకు మంత్రి



రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ విధ్వంస పాలన నుంచి నేడు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని అందుకు పాలకొల్లులో కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులే నిదర్శనం అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పూర్తయిన గృహాలకు వైసీపీ రంగులు వేసుకొని బ్యాంకులో తాకట్టు పెట్టుకుంది అన్నారు.వైసీపీ ఐదేళ్లల్లో కనీసం రూపాయలు ఖర్చు గానీ, సిమెంట్ బస్తా పని గానీ నోచుకోలేదన్నారు.కనీసం బ్యాంకు నుంచి లబ్ధిదారుల పేరుతో తీసుకున్న రుణం సొమ్మును మిగిలిన ఇళ్ళు పూర్తయ్యేందుకు కూడా ఖర్చు చేయని వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులను మోసగించిందన్నారు.నేడు కూటమి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ళు పూర్తి చేసి అందరికీ ఇచ్చేలా కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టిందని, అందులో భాగంగా పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన అజెండాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పనిచేసే కూటమి ప్రభుత్వాన్ని మరో 20 ఏళ్లు ఉండేలా ఆశీర్వదించండని మంత్రి ప్రజలను కోరారు. ముందుగా పాలకొల్లులో రూ కోట్లతో శరవేగంగా జరుగుతున్న క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, టిడ్కో గృహాలు, టిడ్కో గృహాల కాలనీ వద్ద నరసాపురం ప్రధాన కాలవపై వంతెన నిర్మాణం, పాలకొల్లు వంద పడకల ప్రభుత్వాసుపత్రి నూతన భవనం, డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు వంటి అభివృద్ధి పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, కూటమి నాయకులు పెచ్చేట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చిన్నబాబు, తులా రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, వల్లభు శ్రీనివాస్, పొట్నూరు శ్రీనివాస్, బిరుదుకోట శేఖర్, మల్లంపల్లి పకీర్ బాబు, విన్నకోట గోపి, మండేల రాంప్రసాద్, ముప్పిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు గొల్లపాలెం విద్యార్థిని అలేఖ్య.



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

గొల్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని వింత అలేఖ్య జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయింది . ఈమేరకు శనివారం పాఠశాల హెచ్ ఎం ఎస్ ఎస్ బి సుశీల మణి తెలిపారు.. నవంబర్ 15 నుండి 17 వరకు కడప జిల్లా రైల్వే కోడూరు లో జరిగిన ఎస్ జి ఎఫ్ యు19 బేస్ బాల్ స్టేట్ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జనవరి 31 ఫిబ్రవరి 3 వరకు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీల లో ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తుందని పాఠశాల పీడీ జి సునీల్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికై న సుష్మని శిక్షణ ఇచ్చిన పీడీ లు సునీల్, ఇమ్మాయేల్ రాజ్ ని గ్రామ సర్పంచ్ పి. ప్రసన్న మౌనిక, ఉపసర్పంచ్ తాడి భువనేశ్వరి వాసు రెడ్డి, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ముద్రే శివ శంకర్, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, నీటి సంఘ అధ్యక్షులు రామారెడ్డి, చుండ్రు వీర్రాజు చౌదరి, అంగర శ్రీను, తోట కృష్ణ, నున్న కాశీ విశ్వనాథ్, దీవెన మెడికల్స్ వెంకన్న బాబు,పలివెల రాజు, మాత నాగరాజు,సంజీవ్...ఉపాధ్యాయులు గంగరాజు, సురేష్, ధనలక్ష్మి, సాజిదా భాను, నీలిమ తదితరులు అభినందించారు.

## స్వచ్ఛ రథం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నిరుపయోగంగా ఉన్న పాత రేషన్ వాహనాన్ని స్వచ్ఛ రథంగా మార్చి నూజివీడు మండలం సీతారామపురం గ్రామంలో మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభించారు. అనంతరం సారధి మాట్లాడుతూ ఈ వాహనం మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ ప్లాస్టిక్, గాజు సీసాలు, కాగితాలు, ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వేస్ట్‌ను సేకరిస్తుంది. వాటి విలువకు తగినట్లు కిరాణా, ఫ్యాన్సీ వస్తువులు, పప్పులు, ఆయిల్, సబ్బులు, షాంపూలు తదితర గృహ అవసర సరుకులు ఇస్తారు. దీంతో గ్రామాలు శుభ్రంగా ఉండేలా ప్రజలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వాహనం ద్వారా ఒక డ్రైవర్‌కు నెలకు రూ.22,500 జీతంతో ఉపాధి కల్పించడంతో పాటు, వేస్ట్ అమ్మకాల్లో వచ్చే ఆదాయం కూడా అదనంగా లభిస్తుంది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, మండల అభివృద్ధి అధికారి, పార్టీ నాయకులు, గ్రామ సర్పంచ్ సత్యవాణి కిషోర్ నాని నాని తదితరులు పాల్గొన్నారు.

## హర్షిత స్కూలు రాణికి కోర్టులో చుక్కెదురు

### ముందస్తు బెయిలు తిరస్కరించిన కోర్టు

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట

రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన తడికలపూడి హర్షిత స్కూలు నందిగం రాణికి శుక్రవారం కోర్టులో చుక్కెదురు అయింది. హర్షిత స్కూలులో డిపాజిట్ల పేరిట అనేక మందిని మోసగించిన కేసులో ఏ 1, నందిగం రాణి, ఏ 2 నందిగం ధర్మరాజు లతోపాటు ఏ 4 గవిర్ని రమేష్, ఏ 5 గవిర్ని కృష్ణారావులకు ఏలూరు కోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించింది. తడికలపూడి పోలీస్టేషన్లో నమోదైన క్రైమ్ నం.181 /2023కు సంబంధించి నిందితులు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన ఏలూరు ఫ్యామిలీ కోర్ట్--కమ్--అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం, ఏ 1తో పాటు ఏ 2, ఏ 4 మరియు ఏ 5లకు ముందస్తు బెయిల్ మంజూరు చేయలేమని స్పష్టంగా పేర్కొంటూ వారి పిటిషన్?ను కొట్టివేసింది. కేసులో మోసం, నమ్మక ద్రోహం, బెదిరింపుల వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయని, దర్యాప్తు ఇంకా కొనసాగుతున్న దశలో ఉండటంతో పాటు, ప్రధాన నిందితులపై గతంలో కూడా పలు క్రిమినల్ కేసులు ఉన్నాయని అభియోగ పక్షం పేర్కొన్న నేపథ్యంలో ప్రధాన నిందితులకు బెయిల్ ఇవ్వడం సరికాదని



న్యాయస్థానం అభిప్రాయపడింది. హర్షితా స్కూలలో డిపాజిట్ల పేరుతో అనేక మంది బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కేసుల్లో కూడా వారు నిందితులుగా ఉన్నారు. ఈ ఉత్తర్వులతో నందిగం రాణి, ధర్మరాజు దంపతులపై చట్టపరమైన చర్యలు కొనసాగేందుకు కోర్టు కఠిన వైఖరి స్పష్టమైంది.

## రెండు బైకులు ఢీ.... ఒక వ్యక్తికి తీవ్రగాయం

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ఎదురుగా వస్తున్న బైకును మరొక బైకు అతి వేగంగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తి తలకి తీవ్ర గాయాలై ఆసుపత్రి పాలయ్యాడు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం కృష్ణాజిల్లా బాపులపాడు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన మహమ్మద్ షరీఫ్ 60 సం" హనుమాన్ జంక్షన్ గుడివాడ రోడ్ లో గల చెక్కకోత మిషన్ లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఉదయం పని నిమిత్తం గ్రామం నుంచి బయలుదేరి కోత మిషన్ లోకి చేరుకునే క్రమంలో వెళుతుండగా, పెదపాడు మండలం వసంతవాడ గ్రామానికి చెందిన ముకే దీపక్ పవన్ ( బన్నీ) 20 సం" ఎంటి 15 బైక్ తో వసంతవాడ నుంచి హనుమాన్



జంక్షన్ వైపు వెళుతూ ఎదురుగా ఉన్న వ్యక్తిని బలంగా ఢీకొట్టాడు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన ప్రకారం ద్విచక్ర వాహనంపై 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఉండగా ఎదురుగుండా ఉన్న వ్యక్తిని ఢీకొనడం జరిగిందని అంటున్నారు. మహమ్మద్ షరీఫ్ కు తలకు తీవ్ర గాయాలయి సంఘటన స్థలంలో తీవ్ర రక్తస్రావం అయ్యింది. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనంలో క్షతగాత్రులను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ కామినేని హాస్పిటల్ కు తరలించారు. షరీఫ్ పరిస్థితి విషమంగానే ఉందని స్థానికులు అంటున్నారు. బైకు బై వెళుతూ ఎదుట వ్యక్తిని గమనించకుండా అతివేగంగా ఢీకొన్న వ్యక్తి కూడా గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదానికి కారణమైన బైకు హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ లో ఉందని స్థానికుల సమాచారం. ప్రమాదానికి కారణమైన వ్యక్తి గతంలో జరిగిన కేసులో పెదపాడు పోలీస్ స్టేషన్ లో ముద్దాయిగా పలువురు అంటున్నారు.

## అంతర్వేది ఉత్సవాలకు చించినాడ వంతెనపై బస్సుల పునరుద్ధరణ

### -జిల్లా కలెక్టర్ ఆదేశం

ప్రజాభూమి ప్రతి నిధి-పాలకొల్లు

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చించినాడ వంతెనపై ఈనెల 27 నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు తాత్కాలికంగా బస్సుల రాకపోకలను పునరుద్ధరించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.వంతెన మరమ్మత్తుల దృష్ట్యా కేవలం 16 టన్నుల బరువు లోపు ఉన్న బస్సులను మాత్రమే అనుమతిస్తారు.భద్రతా కారణాల దృష్ట్యా గోదావరి నదిపై పంట్ల ద్వారా ప్రయాణాలను పూర్తిగా నిరోధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వంతెనపై నిర్దేశించిన మార్కింగ్‌లోనే బస్సులు వెళ్లేలా పోలీస్ ఆర్టీసీ అధికారులు నిరంతరం మానిటరింగ్ చేయాలి.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రవాణా శాఖ, పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రసాద్, రవాణా అధికారి శ్రీనివాసరావు,వివిధ డిపోల మేనేజర్లు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం పరిశీలించిన ఎం ఆర్ ఓ, ఎస్సై

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని సుప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి వారి మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమ ఏర్పాట్లను ఆగిరిపల్లి మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్, ఎస్సై శుభశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అన్నదాన నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ భక్తులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, వచ్చిన వాహనాలకు సముచిత పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఎస్సై శుభశేఖర్ భక్తులకు భద్రతా సూచనలు చేస్తూ తమ విలువైన వస్తువులు, ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోవాలని, గుంపులలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## గరుడ వాహనంపై శోభనాచల నృసింహుడి దివ్య దర్శనం

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

మాఘమాస రథసప్తమి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శనివారం ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి గరుడ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. వేకువ ఝామున సుప్రభాత సేవ, అభిషేక స్నానం, విశేష అలంకరణతో నిత్య పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం 10 గంటలకు హైదరాబాదు వాస్తవ్యులు ఆకుల బసవ ప్రసాద రావు దంపతుల ఆధ్వర్యంలో శాంతి కళ్యాణం ఘనంగా జరిగింది. అనంతరం మధ్యాహ్నం ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నారాయణీయం పారాయణం



మూడు రోజులపాటు వంద దశకాలుగా భక్తి భావంతో నిర్వహించారు. సాయంత్రం శోభన సూర్య ప్రదీప్ కుమార్తె మాదాల ధాత్రి చౌదరి, మాదల రామకృష్ణ ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు, గుడిపూడి అనంతకృష్ణ శాంతి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనంతో పులకించిపోయారు. పూజా కార్యక్రమాలన్నీ ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో జరిగాయి. ఈ సందర్భంగా సిహెచ్ సాయి మాట్లాడుతూ, ఆదివారం ఉదయం ఐదు గంటలకు తేరు గరుడ సేవ గరుడ వాహన ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

డీపీఆర్టీయూ ఆగిరిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే అధ్యయన పుస్తకాన్ని మండల విద్యాశాఖాధికారి ఎస్. హేబేలు ఆవిష్కరించారు. ఈ పుస్తకం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, ముఖ్యంగా సీ, డీ స్థాయి విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలకు ఉపాధ్యాయుల ప్రతులుగా ఈ పుస్తకాన్ని అందజేస్తున్న డీపీఆర్టీయూ నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్టీయూ మండల గౌరవాధ్యక్షులు బీవీఎస్ లక్ష్మి, అధ్యక్షుడు జి. నాగరాజు, ప్రధాన కార్యదర్శి కే. వంశీ వశిష్ట, మహిళా కార్యదర్శి ఎం. సుహాసిని, ఆర్థిక కార్యదర్శి ఎం. వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవ సంబరాలు 2026

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరులోని శ్రీ సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు జిల్లా బాలల సంరక్షణ యూనిట్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు చైల్డ్ రైట్స్ అడోకాసి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ డా.ఎం. జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ ముందుగా కార్యక్రమంలో పాల్గొన్న బాలికలందరికి జాతీయ బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ బాలికలు ఎదగడానికి కావాల్సినటువంటి సోపానాలు విద్యాభివృద్ధిలో బాలికలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో మొదటి స్థానంలో ఉండాలన్నారు. నేటి సమాజంలో బాలికలకు విద్య,ఉద్యోగ అవకాశాలలో ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నారని, . లింగ వివక్ష లేని సమాజాన్ని రూపొందించాలని అందుకొరకు మనందరం కలిసి పని చేయాలని ప్రభుత్వం కూడా బాలబాలికలందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ అనేక పథకాలను అమలు



చేస్తుందన్నారు. అడిషనల్ ఎస్పీ ఎన్ సూర్య చంద్ర రావు మాట్లాడుతూ ఆనాటి కాలంలో మహిళలు ఎక్కువ శాతం కుటుంబ నేపథ్యాన్ని అభివృద్ధి పరుచుకుంటూ వచ్చేవారని, అది రాను రాను మహిళలను అణచివేతకు గురయ్యేవారన్నారు. మరల ప్రస్తుత రోజుల్లో బాలికలు ,మహిళలు అనేక రంగాలలో అభివృద్ధి చెందుతూ వారి జీవనశైలి విధానాన్ని మెరుగుపరుచుకుంటున్నారని, బాలలందరూ ఉన్నత విద్యను అభ్యసించి అనేక రంగాలలో విజయాలు సాధించాలని బాలలకు సూచించారు.

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పి.శారద మాట్లాడుతూ బాలికలకు బాలిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తూ బాలికలందరూ నేటి సమాజంలో విద్యపై ఆసక్తిని పెంచుకుని అన్ని రంగాలలో ఉన్నత స్థాయినీ అధిరోహించేలా అన్ని విషయాలలో నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా విద్యాశాఖ అధికారి ఎమ్ . వెంకట లక్ష్మమ్మ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ వి నాగరాణి జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్య చక్ర వేణి, నోడల్ ఆఫీసర్ ఈ .తులసి క్రాఫ్ స్టేట్ కోఆర్డినేటర్ సిహెచ్ ప్రభాకర్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రవిబాబు ఆర్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. కర్రసాము టీమ్ సౌజన్య, కరాటే దామిని సుధ టీమ్ , వివిధ రంగాల్లో ప్రతిభ కనపరచిన స్పోర్ట్స్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో ఉండి చదువుతూ అభివృద్ధి పథంలో ముందుకు వెళున్న విద్యార్థులు కి ప్రశంస పత్రములు అందించారు. పోలీస్ స్కూల్ బాలికలు , డి సి పి యు సిబ్బంది బాలస్వామి, మాధవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

బాలల సంరక్షణకు సంబంధిత శాఖల అందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సూచించారు. స్థానిక కలెక్టరేట్లో శనివారం జరిగిన జిల్లా స్థాయి బాలల సంక్షేమం సంరక్షణ కమిటీ సమావేశంలో బాలల సంరక్షణపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఆదరణ, సంరక్షణ అవసరమైన బాలలు, చట్టంతో విభేదించబడిన బాలలు, జువెనైల్ జస్టిస్ కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ యాక్ట్ పరిధిలోకి వచ్చే బాలల సంరక్షణకు సంబంధిత అధికారులు సమన్వయము తో పనిచేసి బాలల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కు సంబంధించిన అన్ని అంశాల పైన పనిచేసే సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. మిషన్ వాత్సల్య పథకం అమల్లో భాగంగా కమిటీ సభ్యులందరూ మిషన్ వాత్సల్య విధివిధానాల గురించి



తెలుసుకుని ఉండాలని ముఖ్యంగా బాలల సంరక్షణ కేంద్రాలలో నివసిస్తున్న బాలలందరి యొక్క యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సంబంధిత సచివాలయం వారీగా మహిళా సంరక్షణ కార్యదర్శి లును సదరు చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ తో మ్యాప్ చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా బాల్యవివాహాలను నిలుపుదల చేయటానికి జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అమలుపరుస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను మరింత విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు.

దత్తతకి బదులుగా ఫాస్టర్ కేర్ తీసుకోవటానికి అర్హులైన అభిరుచి కలిగిన వ్యక్తులు/ అధికారులు ముందుకు రావడానికి వీలుగా వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోక్సో చట్ట పరిధిలోకి వచ్చిన బాలలకు సత్వర ఆర్థిక సహాయంగా అందిస్తున్న 25 వేల రూపాయల సహాయాన్ని తక్షణమే అందించాలన్నారు. భిక్షాటన చేయు బాలలు, బాల కార్మికులకు గుర్తించిన వెంటనే సంబంధిత శాఖల సమన్వయంతో వారికి పునరావాసం ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారతాధికారి శ్రీమతి శారద, నోడల్ ఆఫీసర్ శ్రీమతి ఈ తులసి, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్రవేణి,డిఇఓ శ్రీమతి వెంకట లక్ష్మమ్మ ,జెడ్పీ సీఈవో శ్రీహరి , డి ఎమ్ హెచ్ ఓ డాక్టర్ అమృత, డి సి ఎల్ శ్రీనివాస్ ,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ పుచ్చల వెంకటేశ్వరరావు సభ్యులు రాజేశ్వరరావు, హైమావతి డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్ జ్యోతి , స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జితేంద్ర, డి ఎస్ డి ఓ అజీజ్, డీసీపీయూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మి ఇజ్రాయిల్ ఎమ్మెల్యే ఆనందరావుపై చేసిన ఆరోపణలు అర్థరహితం

## కూటమి నేతల ధ్వజం

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ చేసిన నిరాధారమైన ఆరోపణలను కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే ఇజ్రాయిల్ ఇటువంటి అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని వారు మండిపడ్డారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పై చేసిన నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, జనసేన పార్టీ కౌన్సిలర్ ఏడిద శ్రీను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు పొలమూరి ధర్మ పాల్ తదితరులు. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేయడం హాస్యాస్పదం. ప్రజలు అన్ని గమనిస్తు న్నారని, సరైన



సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.వ్యక్తిగత దూషణలు మాని, నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలి కానీ, ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం వల్ల ఇజ్రాయిల్ తన స్థాయిని తగ్గించుకుంటున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజల్లో ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఈ విమర్శలు చేస్తున్నారు.అయితాబత్తుల ఆనందరావు నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఆయనపై చేసే ఇటువంటి ఆరోపణలను అమలా పురం నియోజకవర్గ ప్రజలు ఎవరూ నమ్మరు. ఇకనైనా ఎమ్మెల్సీ తన వైఖరి మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు అన్నారు.

## ఆలమూరు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ డిఎస్ స్వామికి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి

అభినందించిన రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్సై నరేష్.





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న డిఎస్ స్వామికి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుళ్లకు పదోన్నతులు కల్పిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేయగా, ఆ ఉత్తర్వుల మేరకు డిఎస్ స్వామికి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి కల్పించారు. స్వామి గత కొద్ది కాలంగా రావులపాలెం రూరల్ సర్కిల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ సమర్థవంతమైన సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే. సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి. నరేష్‌తో పాటు పలువురు పోలీసు సిబ్బంది అభినందించారు. పదోన్నతి పొందడం పట్ల డిఎస్ స్వామి ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత బాధ్యతతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## భారత దేశానికీ ఆడపిల్లలు గర్వకారణం నిలుస్తున్నారు..

-డిప్యూటీ డిఎంహెచ్ ఎన్. ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఆపరేషన్ సింధుర్ ఆడపిల్లలు చూపిన సాహసం మరువలేనిదని కాకినాడ జిల్లా డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఎన్ ప్రశాంతి అన్నారు. శనివారం జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా ఏలేశ్వరం మండలం లోని లింగంపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జరిగిన బాలికల దినోత్సవం కార్యక్రమం లో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ప్రశాంతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆపరేషన్ సింధుర్ లో ఆడపిల్లలు చేసిన సాహసం దేశానికి గర్వకారణం గా నిలుస్తున్నారని ఆమె వ్యాఖ్యనించారు. రేపటి భవిష్యత్తు అంతా వారి చేతుల్లోనే ఉందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు చే ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం ,చదివిద్దాం, ఎదగనిద్దాం అనే నినాదాలను చేయించారు.జె. అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు బి. శ్రీకాంత్ మాట్లాడుతూ బాలికలు విద్యార్థి దశ నుండే దృఢంగా ఉండడం తద్వారా జీవితంలో ఎదురయ్యే సంఘటనను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండొచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ పి మాణిక్య కుమారి, హెల్త్ సూపర్వైజర్ కె దైవ కృప, హెల్త్ అసిస్టెంట్ పి నాని బాబు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా ఉల్లాసం- మోడరన్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం




రామచంద్రపురం పట్టణంలో ఎస్ఎంటి జిఎండి మోడరన్ హైస్కూల్ లో శనివారం వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రధానంగా పర్యావరణ పరిరక్షణ,కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు అదరహో అనిపించాయి. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా మోడరన్ విద్యా సంస్థలలో తమ పిల్లలను చదివిస్తున్న పేరెంట్స్ ని మోడరన్ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ లయన్ జి.వి.రావు , మంగాదేవి దంపతులు ఘనంగా సత్కరించారు. అకాడమిక్ పరీక్షలు, ఆటల పోటీలు, సైన్స్ ప్రాజెక్ట్ లలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులకు మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్లు,అకాడమిక్ డైరెక్టర్లు కె. సాయిరాం చౌదరి, ఎ. రమాదేవి,హైస్కూల్ హెచ్. ఎం. ఎం చిట్టి బాబు ఇంటర్ ప్రిన్సిపాల్ సి. హెచ్.రాజేష్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డి. చంద్రమౌళి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ ఆర్ ఉమాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను చాటుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించినట్లు పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గది నాలుగు గోడలకు పరిమితం చేయకుండా వారికి మానసిక స్వాంతన చేకూర్చడానికి, ఉల్లాసం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ కోఆర్డినేటర్ వై రాజు,హైస్కూల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## లొల్ల లాకుల వద్ద టూరిజం అభివృద్ధికి అన్ని విధాల కృషి

శనివారం లొల్ల లాకులను పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - లొల్ల లాకుల వద్ద టూరిజం అభివృద్ధికి ఉన్న ప్రతీ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం ఆయన లొల్ల లాకుల వద్ద పర్యటించారు. లొల్ల లాకుల వద్ద ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫుడ్ ఫెస్టివల్ అనంతరం పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ఆత్రేయపురం ఉత్సవం సందర్భంగా లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ టూరిస్టులను ఆకర్షించిందన్నారు. మామూలు రోజుల్లో సైతం ఇక్కడకు పర్యాటకులు కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకరంగా ఉన్న ఇక్కడి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించేందుకు తగిన చర్యలు తీసుకునేలా టూరిజం అభివృద్ధికి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై దృష్టి సారించామన్నారు.

## ప్రభుత్వ స్థలాన్ని శుభ్రం చేయిస్తున్న ఇంచార్జి కమిషనర్ సూర్య ప్రకాష్

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర పంచాయతీ కి చెందిన దిబ్బల పాలెం వీధిలోని సాయి నగర్ లో ఉన్న పూర్వపు బహిరంగ మరుగుదొడ్డి ఇప్పుడు తుప్పలతో డొంకలతో నిండిపోయింది.దీనిపై స్థానికులు నగర పంచాయతీ అధికారులకు పిర్యాదు చేశారు. ఈ పరిస్థితి లో ఉన్న మరుగు దొడ్డి వల్ల పురుగులు ఇళ్లల్లోకి చేరి స్థానికులు ఇబ్బందులకు గురి చేస్తు వారు ఆ పిర్యాదు లో పేర్కొన్నారు. దీనితో నగర పంచాయతీ



కమిషనర్ సూర్య ప్రకాష్ జె సి బి ని రప్పించి ఆ తుప్పలను, డొంకలను, అందులో ఉన్న వేస్ట్ మట్టిని తొలగించి, ట్రాక్టర్ల ద్వారా వాటిని బయటికి తరలించే కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది . తమ సమస్య పరిష్కరించినందుకు స్థానికులు కమిషనర్ కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ కమిషనర్ సూర్య ప్రకాష్ తో పాటు, సానిటరీ ఇన్స్పెక్టర్ శేఖర్ పాటు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాద్యత

ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

గెద్దనపల్లి గ్రామంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా" కార్యక్రమంలో శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహిస్తూ పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. ప్రజలు



ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. కార్యక్రమం లో ఏఎం సి చైర్మన్ ఓగూరి భాగ్య శ్రీ, స్థానిక సర్పంచ్ దంతులూరి సీతా రామ కృష్ణం రాజు, నాగిడి నాగేశ్వరరావు,చెల్లి సురేష్ నడింపల్లి సుబ్బరాజు ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓ నున్న శంకర నారాయణ, జి ఎస్ డబ్లు ఎస్ అధికారి సూర్యనారాయణ రాజు, పంచాయతీ కార్యదర్శి ఎం టి వి వర్మ, కముజు లక్ష్మి రమణా రావు, విత్తనాల బుజ్జి, ఆకాశం శ్రీనివాస్, వెంట్రు సుధీర్, గోడి అప్పారావు, వి వెంకట రమణ, పంచాయతీ సిబ్బంది కోరుమిల్లి రాంబాబు, కూటమి నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## వై వి సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపీ చింతా అనురాధ



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

వైసీపీ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన సందర్భంగా, శనివారం హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ.

## ఏలేశ్వరం డిగ్రీ కళాశాలలో విపత్తు నిర్వహణపై శిక్షణ శిబిరం

- ప్రకృతి లేదా మానవ కారణాల వల్ల సంభవించే విపత్తుల నుంచి ప్రజలను రక్షించే ప్రక్రియ..
- ప్రిన్సిపల్ డా.డి సునీత

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విపత్తు నిర్వహణపై (డిజాస్టర్ మేనేజ్మెంట్ ) పై విద్యార్థులకు ఒక్క రోజు శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత శనివారం ప్రారంభించారు. అనంతరం ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విపత్తు నిర్వహణ అనేది ప్రకృతి లేదా మానవ కారణాల వల్ల సంభవించే విపత్తుల నుంచి ప్రజల ప్రాణాలు, ఆస్తిని రక్షించేందుకు చేపట్టే చర్యల సమాహారంఅన్నారు. వరదలు, తుఫానులు,




భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తులు అకస్మాత్తుగా సంభవించి తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయన్నారు . అటువంటి పరిస్థితుల్లో ముందస్తు సిద్ధత, ప్రజలలో అవగాహన ఎంతో కీలకమని తెలిపారు. విపత్తు సంభవించినప్పుడు తక్షణ రక్షణ చర్యలు చేపట్టడం, సహాయక చర్యలను వేగవంతంగా అమలు చేయడం ద్వారా నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆమె వివరించారు . అందుకే ప్రతి పౌరుడు విపత్తు నిర్వహణపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం కాబట్టి విద్యార్థులందరు శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్ లో భాగంగా ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆద్వర్యంలో ఈ శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ శిక్షణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, కాకినాడ వారిచే ఏర్పాటు చయడం జరిగిందని .ఈ శిక్షణ కార్యక్రమానికి, డా . ప్రయాగ మూర్తి ప్రగడ, కె . సురేశ్ డా. మదీనా కన్వెనెర్స్ గాను , చిన్ని సత్యనారాయణ రాష్ట్ర విపత్తు నిర్వహణ శిక్షకులుగా కాకినాడ రెడ్ క్రాస్ సొసైటి వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి . రామా రావు డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు,వీరభద్ర రావు డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మి కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి పీహెచ్‌సీలో బాలికల దినోత్సవం



ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి ప్రాథమిక వైద్యశాల ఆవరణలో వైద్యాధికారి డాక్టర్ జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆడపిల్లలను శిశువు దశ నుంచే కిశోర వయస్సు వరకు సమానంగా గౌరవించి సంరక్షించాలన్నారు. వారి ఆరోగ్యం, పోషణ, విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాలికల రక్షణకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిరోధక చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, కిశోర బాలికల సంక్షేమ కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు.అనంతరం ఆసుపత్రి సిబ్బంది, ఆశా కార్యకర్తలు కలిసి "స్వస్థ నారి - స్వశక్తి కుటుంబం" నినాదంతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముందు ఆసుపత్రి ఆవరణను శుభ్రపరచి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ఇచ్చారు.

## గోవింద నామ స్మరణతో వాడపల్లి వెంకన్న క్షేత్రం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో శనివారం భక్తులు పోటెత్తారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నిరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభంగా నిర్వహించి అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూలల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసి పోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు దగ్గరుండి ఏర్పాట్లును పర్యవేక్షించారు. పిల్లకు బిస్కెట్ ప్యాకెట్లు, పాలు, క్యూలైన్లో భక్తులకు త్రాగడానికి నీరు ఏర్పాటు చేసారు. భక్తులకు స్వామి వారి దర్శనం అనంతరం ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు.

స్వామి వారి దర్శ నానికి వివిధ శాఖల అధికారులు, ప్రముఖ రాజకీయ నాయకులు, జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి కుటుంబ సభ్యులు, కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు కుటుంబ సమేతంగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నా వారిలో ఉన్నారు. ఆర్టీసీ



అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపించారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా క్యూలైన్ల వద్ద పర్యవేక్షించారు.

## పులి కదలిక పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో గత మూడు రోజుల నుండి పులి కదలికలు ఉన్నాయని జీలుగుమిల్లి మండల పరిధిలోని బెడదనూరు పరిసర ప్రాంతాలలో చంచరిస్తున్నట్లు చెప్పారు.ఏలూరు జిల్లా బుట్టాయగూడెం పరిధిలో పులి సంచరిస్తున్నదని ఫారెస్ట్ అధికారుల సమాచారం. ఇప్పటికే పశువులపై దాడులు జరిగిన సంఘటనలు బయటపడినవి. పులి ప్రస్తుతం ములగలంపల్లి--టెడదనూరు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు గుర్తించబడింది. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు పులిని దారి మళ్లించే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ప్రజలు ఈ క్రింది సూచనలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించడమైనది: